తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

రాజమహేంద్రవరం fb.com/vaartha Digital

Published from Rajahmundry, Vijayawada, Hyderabad, Visakhapatnam, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

9-2-2026 సోమవారం సంపుటి: 32 సంచిక: 09 పేజీలు: 8+4 వెల: 6.50



ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు

సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు

ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ


ఇక మలేసియాలోను భారత్ యుపిఐ సేవలు

ఎఎఫ్ఆర్ శాటిలైట్‌తో అంతరిక్షంలో నిఘా

5లో



# మార్చిలోపు నక్సలిజం పూర్తిగా అంతం

## చత్తీస్‌గఢ్ సమీక్షలో అమిత్‌షా

**రాయ్‌పూర్, ఫిబ్రవరి 8:** దేశంలో వచ్చే మార్చి 31లోపు నక్సలిజాన్ని పూర్తిగా అంతం చేస్తామని కేంద్ర హోం మంత్రి అమిత్ షా అన్నారు. మావోయిస్టుల ఏరివేత అంశంపై ఛత్తీస్‌ఘడ్ రాజధాని రాయ్‌పూర్‌లో ఆదివారం నిర్వహించిన ఉన్నతస్థాయి సమీక్షా సమావేశంలో అమిత్‌షా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మార్చి 31లోపు నక్సలిజాన్ని పూర్తిగా తుడిచి వేస్తామన్నారు. వామపక్ష తీవ్రవాదానికి వ్యతిరేకంగా కేంద్ర ప్రభుత్వం చేపట్టిన చర్యలు సత్ఫలితాలిస్తున్నాయని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ ప్రాంతంలో మావోయిస్టుల నిధులను అడ్డుకోవడం, లొంగుబాటు చర్యలు, భద్రతా దళాల ఆపరేషన్స్,మౌలిక వసతులకల్పన వంటి అంశాలు మావోయిస్టుల ప్రభావాన్ని గణనీయంగా తగ్గించాయన్నారు. ఛత్తీస్‌ఘడ్ ప్రభుత్వ అధికారులు, భద్రతా దళాలతో ఈ సమావేశం జరిగిందని అమిత్ షా వెల్లడించారు. కొన్నేళ్లుగా నక్సల్స్ కార్యకలాపాలు బలహీనంగా మారాయన్నారు. ఈ సమావేశానికి ఛత్తీస్‌ఘడ్ సీఎం విష్ణు దేవ్ సాయి, డీసీఎం విజయ్‌శర్మ, కేంద్ర హోం శాఖ ఉన్నతాధికారులు హాజరయ్యారు. ఛత్తీస్‌ఘడ్‌లోని బస్తర్‌ప్రాంతంలో మావోలు ఎక్కువగా ఉంటారు. ఈ ప్రాంతం మహారాష్ట్ర, ఏపీ, తెలంగాణ, ఒడిశాలతో సరిహద్దు పంచుకుంటుంది.ఛత్తీస్‌ఘడ్ పోలీసులు వెల్లడించిన డాటా ప్రకారం ఈప్రాంతంలో 2024 నుంచి 500మందికిపైగా నక్సలైట్లు ఎన్‌కౌంటర్లలో ప్రాణాలు కోల్పోయారు.వీరిలో మావో అగ్రనేత నంబాల కేశవరావు కూడా ఉన్నారు.


# అతిపెద్ద ఉద్యాన హబ్‌గా 'సీమ'

రాయలసీమలో సాగునీటి ప్రాజెక్టుల ఘనత టిడిపిదే


నదుల అనుసంధానంతో సీమను సస్యశ్యామలం చేస్తాం

భవిష్యత్‌లో విద్యుత్‌చార్జీలు పెరగవు

ఎమ్మిగనూరు టెక్స్‌టైల్ పార్కుకు కేంద్రం ఆమోదం: సిఎం చంద్రబాబు



**విజయవాడ ఫిబ్రవరి 8 ప్రభాతవార్త ప్రతినిధి:** రాయలసమీలో సాగునీటి ప్రాజెక్టులను ఏర్పాటు చేసిన ఘనత టీడీపీదేనని ఏపీ సీఎం చంద్రబాబు స్పష్టం చేసారు.సీమలో అత్యధిక విస్తీర్ణంలో ఉద్యాన పంటలను అభివృద్ధి చేసారు.రాయలసీమ ఇప్పుడు గుర్తింపదగిన అతి పెద్ద హార్టికల్చర్ హాబ్ ఉందన్నారు."ఎక్స్" వేదిక రాయలసీమ అభివృద్ధి తీసుకున్న చర్యలు,కార్యచరణను వివరించారు.హంద్రినీవా, గాలేరు-నగరి -తెలుగుగంగ సహా అనేక ప్రాజెక్టులు రావడానికి తెలుగుదేశం పార్టీ చూపిన చొరవే కారణం, తెలుగుగంగతో సీమ సస్యశ్యామలం చేయడంతో పాటు చెన్నై దాహార్తి తీరుస్తోంది. నదుల అనుసంధానం చేసి సీమను సస్యశ్యామలం చేస్తాము. అనంతపురం జిల్లాలో నీటి సంరక్షణకు మేము తీసుకున్న చర్యలతో ప్రధాని మోదీ మన్ కీ బాత్‌లో ప్రత్యేకంగా ప్రస్తావించారు. సీమను హార్టికల్చర్ హాబ్‌గా తయారు చేస్తున్నాం. దేశంలో ఎక్కువ పండ్లు పండేది రాయలసీమలోనే. రాష్ట్రంలో 400లక్షల మెట్రిక్ టన్నుల పండ్లు ఉత్పత్తి అయితే అందులో 220 లక్షల మెట్రిక్ టన్నులు సీమ నుంచే వస్తున్నాయి. రాబోయే రోజుల్లో 500 లక్షల మెట్రిక్ టన్నుల పండ్లు ఉత్పత్తయ్యేలా చర్యలు తీసుకుంటాం. గత ప్రభుత్వంలో 8 సార్లు చార్జీలు పెంచారు. రూ.32 వేల కోట్ల మేర విద్యుత్ భారాన్ని మోపారు. రూ.1.20 లక్షల కోట్ల అప్పు చేశారు. కూటమి ప్రభుత్వం భవిష్యత్‌లో కరెంటు చార్జీలు పెంచబోదని హామీ ఇస్తున్నాఉ. నేనూ రాయలసీమలోనే పుట్టాను. ఎన్టీఆర్ కూడా సీమముద్దు బిడ్డే. మూడేళ్లలో కడప స్టీల్ ప్లాంట్ పనులు పూర్తి చేసే బాధ్యత నాది. కొప్పర్తి, ఓర్వకల్లు ఇండస్ట్రియల్ పార్కులు పెడుతున్నాం. సీమలో స్పేస్, ఏరోస్పేస్, డిఫెన్స్, ఎలక్ట్రానిక్, ఆటో మొబైల్, ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమలు వస్తున్నాయని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. 2014-19 మధ్య సాగునీటి రంగానికి రూ.68 వేల కోట్లు ఖర్చు చేశాం. గత పాలకులు పోలవరం ప్రాజెక్టు పాలిట శనిలా దాపురించారు. అసమర్థత, నిర్లక్ష్యంతో రూ.440 కోట్ల విలువైన డయాఫ్రాం వాల్ దెబ్బతింది. దీని కోసం అదనంగా రూ.1000 కోట్లు ఖర్చయింది. సమయం కూడా వృథా అయ్యింది. 2027 లో పుష్కరాల కంటే ముందే పోలవరం పూర్తి చేసి జాతికి అంకితం ఇస్తాం. పట్టి సీమ ద్వారా కృష్ణాడెల్టాకు గోదావరి నీరిచ్చి, శ్రీశైలం నీటిని సీమకు మళ్లించాం. పదేళ్లుగా సీమలో కరువు లేకపోవటానికి మా దురదృష్టమే కారుణం నీరుంది కాబట్టే కియాలాంటి పరిశ్రమలు వచ్చాయి. మచ్చుమర్రి, పోతిరెడ్డి పాడు ప్రాజెక్టులు ఉంచుకుని రాయలసీమ లిఫ్ట్ పేరుతో నాటకాలు ఆడారు. కర్నూలు జిల్లాకు నీరిచ్చే బాధ్యత కూటమి ప్రభుత్వం తీసుకుంటుంది. రాజోలిబండ, గురు రాఘవేంద్ర డ్యామ్ నుంచి వచ్చే నీరు కర్నూలు జిల్లా ఉపయోగించుకుంటే నీటిసమస్య చాలా వరకూ తీరుతుంది. ఎమ్మిగనూరులో టెక్స్‌టైల్ పార్క్‌ఏర్పాటుకు కేంద్రం ఆమోదం తెలిపింది. ఇది వస్తే 2 వేల మంది చేనేతలకు ఉపాధి >>2



# మలేసియాతో సమగ్ర వ్యూహాత్మక భాగస్వామ్యం

ఉభయదేశాల బంధానికి తమిళమే వారధి

అన్వర్, మోడీ మధ్య ద్వైపాక్షిక చర్చలు

కుదిరిన పలు కీలక ఒప్పందాలు

మలయా వర్సిటీలో తిరువళ్లువర్ కేంద్రం ఏర్పాటుకు నిర్ణయం

**కౌలాలంపూర్/ న్యూఢిల్లీ, ఫిబ్రవరి 8:** ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అధికారిక పర్యటన సందర్భంగా భారత్- మలేషియా మధ్య పలు కీలక ఒప్పందాలు జరిగాయి. ఇది రెండు దేశాల మధ్య సమగ్ర వ్యూహాత్మక భాగస్వామ్యంలో కొత్త ఊపును సూచిస్తున్నదని పరిశీలకులు అభిప్రాయపడుతున్నారు. వ్యూహాత్మక, ఆర్థిక, సాంస్కృతిక, సామాజిక రంగాలలో ద్వైపాక్షిక సంబంధాలను మరింత పటిష్టం చేయనున్నాయి.అలాగే డిజిటల్ సహకారం, భద్రత నుండి వృత్తి శిక్షణ, ఆరోగ్యం వరకు అనేక రంగాలలోనూ పరస్పర సహకారంపై అంగీకారం కుదిరింది. మలేషియా పర్యటనలో భాగంగా ఆదివారం ఆ దేశ ప్రధాని అన్వర్ ఇబ్రహీంతో ప్రధాని భేటీ అయ్యారు. ఈ సందర్భంగా రక్షణ, >>2

# స్వర్ణాంధ్ర విజన్ లక్ష్యాలపై నేడు సిఎం సమీక్ష

**విజయవాడ, ఫిబ్రవరి8,ప్రభాతవార్తప్రతినిధి:** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధ్యక్షతన సోమవారం మంత్రులు, కార్యదర్శుల సమావేశం జరుగనుంది. సచివాలయంలో ఉదయం 10.30 గంటల నుంచి సాయంత్రం 6.30 గంటల వరకూ ఈ సమీక్ష నిర్వహించనున్నారు. మంత్రులు, వివిధ శాఖల కార్యదర్శులు ఈ సమావేశానికి హాజరుకానున్నారు. అలాగే జిల్లా కలెక్టర్లు, ఎస్పీలు వర్చువల్ గా ఈ సమావేశంలో పాల్గొననున్నారు. జీఎస్డీపీ వృద్ధి రేటు, స్వర్ణాంధ్ర 2047 విజన్ లక్ష్యాల్లో భాగంగా పది సూత్రాల అమలు, ఆదాయార్జన శాఖలు, కేంద్ర ప్రాయోజిత పథకాలకు సంబంధించిన యాక్షన్ ప్లాన్ పై ముఖ్యమంత్రి సమీక్షించనున్నారు. వీటితో పాటు రాష్ట్రంలోకి వచ్చిన వివిధ పెట్టుబడులు, ప్రస్తుతం >>2

## పర్యాటక ప్రయాణంలో

# అద్భుతాల ఆవిష్కరణ



ఇన్‌ఫ్లుయెన్సర్ల ద్వారా గ్రామీణ పర్యాటకానికి కొత్త ఊపిరి

వలంటీర్ యాత్ర సంస్థతో వ్యూహాత్మక భాగస్వామ్యం

జాతీయ స్థాయిలో భారీ గుర్తింపు

సరికొత్త ప్రచార నమూనాకు శ్రీకారం: మంత్రి కందుల దుర్గేష్

**విజయవాడ, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ పర్యాటక రంగాన్ని కేవలం కొన్ని ప్రసిద్ధ ప్రదేశాలకే పరిమితం చేయకుండా, రాష్ట్రంలోని ప్రతి గ్రామీణ ప్రాంతాన్ని ఒకవిశిష్ట పర్యాటక కేంద్రంగా మార్చడమే తమ ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి వర్యులు కందుల దుర్గేష్ స్పష్టం చేశారు.పర్యాటక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అజయ్ జైన్, ఎండి ఆమ్రపాలి కాటల పర్యవేక్షణలో వాలంటీర్ యాత్ర సంస్థతో కలిసి చేపట్టిన వినూత్న డిజిటల్ క్యాంపెయిన్ అనూహ్య ఫలితాలను సాధించిందని ఆయన హర్షం వ్యక్తం చేశారు.వివరాల్లోకి వెళ్తే ఆంధ్రప్రదేశ్ పర్యాటక శాఖ రాష్ట్రంలోని అపురూపమైన పర్యాటక ప్రాంతాలను, గ్రామీణ సంస్కృతిని జాతీయ స్థాయిలో ప్రమోట్ చేసేందుకు వాలంటీర్ యాత్రసంస్థతో కలిసి చేపట్టిన వినూత్న ప్రచార కార్యక్రమం అద్భుత ఫలితాలను సాధించింది. కేవలం వాణిజ్య ప్రకటనలకే పరిమితం కాకుండా, సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్ల ద్వారా క్షేత్రస్థాయి అనుభవాలను ప్రజల్లోకి తీసుకెళ్లడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యం.

**రెండు దశల్లో సత్ఫలితాలనిచ్చిన పర్యాటక ప్రయాణం:** రెండు దశల్లో సాగిన పర్యాటక ప్రయాణం సత్ఫలితాలనిచ్చింది. ఢిల్లీ, రాజస్థాన్, అసోం, మహారాష్ట్ర, తెలంగాణ, ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్ కు 11 మంది ప్రముఖ సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్లు మొదటి దశలో 2025 డిసెంబర్ 13 నుండి 20 వరకు వారం రోజుల పాటు విశాఖపట్నం -అరకువ్యాలీ -లంబసింగి ప్రాంతాల్లో పర్యటించారు. వీరి ద్వారా సుమారు 80100 అత్యుత్తమ >>2

# నీట్-26 నోటిఫికేషన్ విడుదల

## మే 3న పరీక్ష

**విజయవాడ,ఫిబ్రవరి 8,ప్రభాతవార్తప్రతినిధి:** నీట్ యూజీ 2026 నోటిఫికేషన్ విడుదలైంది. దేశంలోనే అత్యంత ప్రతిష్టాత్మకమైన ఈ పరీక్షకు సంబంధించి రిజిస్ట్రేషన్లు ఆదివారం నుంచి ప్రారంభం కానున్నాయి. ఈ పరీక్ష ద్వారా ఎంబీబీఎస్, బీడీఎస్, ఆయుష్ కోర్సులు, బీవీఎస్సి, ఏహెచ్, బీహెచ్ఎంఎస్‌తోపాటు బీఎస్సీ నర్సింగ్ (ఎమ్మెన్నెస్) వంటి కోర్సుల్లో సీట్లను భర్తీ చేస్తారు. నేటి నుంచి నీట్ రిజిస్ట్రేషన్లను నేషనల్‌టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్‌టీఏ) తమ సైట్‌లో ప్రారంభించింది. నెల రోజులపాటు దరఖాస్తు చేసుకోవచ్చు. అంటే వచ్చే మార్చి 8, రాత్రి 9గంటలవరకు రిజిస్ట్రేషన్ >>2

## పెనుకొండ సమీపంలో

# ఘోర ప్రమాదం



ప్రమాదానికి గురైన ఆర్టీసీ బస్సు, ఢీకొన్న లారీ

తప్పిన ప్రాణాపాయం 9 మందికి తీవ్ర గాయాలు

**పెనుకొండ ఫిబ్రవరి 8ప్రభాతవార్త:** పెనుకొండ సమీపంలోని గుట్టురు వద్ద జాతీయ రహదారిలో ఆదివారం ఉదయం 825కి హిందూపురం వైపు నుండి ధర్మవరం వెళుతున్న ఏపీఎస్ఆర్టీసీ బస్సు ఏపీ 02 టిఈ 3817 నంబర్ గల బస్సును అనంతపురం వైపు నుండి బెంగళూరు వైపు వేగంగా వెళుతున్న కే ఏ01 ఏ ఆర్ 5388 >>2



## రూ.23,793 కోట్ల ఖర్చుతో

# సాగునీటి ప్రాజెక్టులు

రూ.18వేల కోట్ల బిల్లులు పెండింగ్‌లో ఉంచిన గత ప్రభుత్వం

వెలిగొండపై ఇప్పటిదాకా రూ.571కోట్ల వ్యయం

**విజయవాడ.ఫిబ్రవరి 8,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో సాగునీటి ప్రాజెక్టులకు ఎన్డీఏ ప్రభుత్వతొలి 18 నెలల్లోనే సాగునీటి రంగంపై ఏకంగా రూ.23,793 కోట్లు ఖర్చు చేశారు ఏపీ జలవనరుల శాఖ ఈ విషయాన్ని వెల్లడించింది.పెండింగ్ ప్రాజెక్టులపై దృష్టిపెట్టి ప్రాధాన్య క్రమంలో తక్కువ ఖర్చుతో ఎక్కువ ప్రయోజనాలు ఇచ్చే ప్రాజెక్టులను మొదట పూర్తి చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. దీంతో నిధుల కేటాయింపు, ఖర్చు, పర్యవేక్షణ, అవసరమైన సమస్యలను పరిష్కరించి నిర్దిష్ట గడువులోగా సంబంధిత పనులు పూర్తి చేసేవిధంగా ముందుకువెళ్తున్నారు.గత వైఎస్సార్సీపీ ప్రభుత్వం ఒక్క జలవనరుల శాఖలోనే ఏకంగా రూ.18 వేల కోట్ల బిల్లులు పెండింగులో పెట్టి వెళ్లింది. ఓ వైపు ఈ బిల్లులు చెల్లిస్తూనే మరోవైపు అనేక సాగునీటి ప్రాజెక్టులను గాడిలో పెడుతూ పనుల్లో వేగం సైతం పెంచారు. 201419 మధ్య రాష్ట్రంలో సాగునీటి ప్రాజెక్టులకు స్వర్ణయుగంగా పేర్కొంటారు. ఎందుకుంటే ఆ ఐదు సంవత్సరాల్లోనే రూ.11 వేల కోట్ల వరకు నీరు ప్రగతి పనులకు, మరో రూ.50 వేల కోట్లకుపైగా జలవనరులశాఖకు ప్రభుత్వం ఖర్చుచేసింది. ప్రస్తుతం మళ్లీ ఆదిశగా పనులు >>2

# తులాభారంలోనూ కాకిలెక్కలే!

చేతులు మారిన వందకోట్లు!

పదినెలలుగా అందరిలోను మౌనమే..

బోర్డు సభ్యుడే ఫిర్యాదు చేసినా పట్టించుకోని పెద్దలు



**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** ఏడుకొండల వేంకటేశ్వరస్వామికి భక్తులు మొక్కుల్లో ముడుపుగా చెల్లించుకునే తులాభారం లెక్కల్లో కూడా తేడాలొచ్చాయని ఆరోపణలు ఇంతవరకూ అతీగతీ తేలలేదు. భారీ మొత్తంలో వంద కోట్ల రూపాయలు స్కామ్ జరిగిందని స్వయంగా టిటిడి బోర్డు సభ్యుడు జి. భానుప్రకాశ్‌రెడ్డినే టిటిడి విజిలెన్స్‌కు, విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగంకు ఫిర్యాదు చేయడం పెద్ద సంచలనం కలిగించింది. గత పది నెలలుగా ఈ స్కామ్‌పై ఏం తేల్చారనేది ఇప్పటి వరకూ వెలుగుచూడలేదు. పైగా ఈ స్కామ్‌పై స్వయంగా భక్తులు కూడా ఎంతో ఆతృతగా వేచిచూశారు. ఆపదమొక్కులవాడు తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి చెంత భారీ స్కామ్ జరిగినా లెక్కలు తేలలేదంటే వెనుక రహస్యం ఏమిటనే అనుమానాలు భక్తులను వీడటంలేదు. దేశవిదేశాల్లోని హిందూ భక్తులు తమ బలమైన కోరికలు తీరిన వెంటనే తులాభారం మొక్కులు చెల్లించుకుంటామని మొక్కుతుంటారు. రోజువారీగా సామాన్యభక్తుల నుండి చిన్నపిల్లలు, ప్రముఖులు కూడా తిరుమల వెంకన్న దర్శనంలో భాగంగా తులాభారం మొక్కుల కానుకలు సమర్పించుకుంటారు. తులాభారం త్రాసులో ఓ వైపు భక్తుడు, మరోవైపు నాణేలు, చక్కెర, బెల్లం, కలకండ,డ్రైఫ్రూట్స్,బియ్యం ఇలా ఏదైనా వారి బరువుకు తగ్గట్లు మొక్కుబడులుగా సమర్పిస్తారు. అంతే బరువుకు సరిపడే నగదును టిటిడికి అందిస్తారు. ఇక్కడ రెండు, >>2

# వయా విజయవాడ..రెండు ప్రత్యేక రైళ్లు



కాకినాడటౌన్-మైసూరు, బెంగళూరు-నర్సాపురం సర్వీసులు వచ్చే నెల నుంచి మొదలు

**విజయవాడ.ఫిబ్రవరి 8,ప్రభాతవార్తప్రతినిధి:** విజయవాడ మీదుగా నిత్యం ప్రయాణించే వారికి రైల్వే శాఖ అధికారులు మంచికబురు తెలిపారు. పలు అవసరాల రిత్యా చాలామంది తరుచూ ప్రయాణాలు చెస్తుంటారు. ఈ క్రమంలో ప్రయాణికులు వివిధ ప్రాంతాలకు వెళ్తారు. విజయవాడ మీదుగా వెళ్లే వారి సౌకర్యార్థం ప్రత్యేక రైళ్లు నడుపుతున్నట్లు విజయవాడ రైల్వే అధికారులు తెలిపారు. ఈమేరకు ఒక ప్రకటనలో వెల్లడిం >>2


క్షతగాత్రులను పరామర్శిస్తున్న మంత్రి సవిత

## పెనుకొండ సమీపంలో ఘోర ప్రమాదం

>> నంబర్ గల లారీ ఢీకొనడంతో ఘోర రోడ్డు ప్రమాదం సంభవించింది. ఈ ప్రమాదంలో 9 మంది తీవ్రంగా గాయపడ్డారు. గాయపడ్డ వీరందరినీ కియా పోలీసులు హుటాహుటిన పెనుకొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. వీరిలో ముగ్గురి పరిస్థితి ఆందోళనకరంగా ఉండడంతో మెరుగైన వైద్యం చికిత్స కోసం హిందూపురం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఈ రోడ్డు ప్రమాదంపై కియా పోలీస్ స్టేషన్ ఎస్ఐ రాజేష్ అందించిన సమాచారం మేరకు బస్సు బోడకుడు (డ్రైవర్) ఎస్. వెంకటరమణ నాయక్ అత్యధిక, నిర్లక్ష్యంగా డ్రైవ్ చేయడం వల్ల ప్రమాదం సంభవించిందని, బస్సు గుట్టూరు క్రాస్‌కు చేరగానే ఎన్ హెచ్ 44 రహదారిపైకి ప్రవేశించింది. అదే సమయంలో, అనంతపురం నుంచి బెంగళూరు వెళ్తున్న లారీ నంబర్: కే ఏ01 ఏ ఆర్ 5388 ఎడమవైపు చివరలో ఢీకొనడంతో బస్సు ముందు ఎడమ భాగం డ్యామేజ్ అయ్యింది. ఈ డ్యామేజ్ వల్ల బస్సులోపల ఉన్న ప్రయాణికులు, బస్సు డ్రైవర్ వెంకటరమణ నాయక్, కండక్టర్ చాంద్ బాషా గాయపడ్డారు. ఈ ప్రమాదంలో గాయపడిన 9 మందిని పెనుగొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించడం జరిగిందని. వీరిలో ముగ్గురిని మెరుగైన చికిత్స కోసం హిందూపూర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించడం జరిగిందని తెలిపారు. రోడ్డుకు అడ్డంగా ఉన్న బస్సును క్రేన్ సహాయంతో పక్కకు జరిపి, ట్రాఫిక్ అంతరాయం కాకుండా చేసేమని ఎస్ఐ తెలిపారు. గాయపడ్డ వారిలో వెంకటరమణ నాయక్ బస్సు డ్రైవర్ (27) దూదేకుల చాంద్ బాషా, బస్ కండక్టర్ (31)బి.కల్పన(46) భాస్కర్ (32) చెన్నకేశవులు (32) జి సుజాత (35) ఎం. లక్ష్మమ్మ (55) చిన్న అంజనప్ప (64) వెంకమ్మ (85)లు ఉన్నట్లు పోలీసులు తెలిపారు. ప్రమాద విషయం తెలిసిన వెంటనే బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత హుటా హుటిన ప్రభుత్వ వైద్యశాలకు చేరుకొని క్షతగాత్రులను పరామర్శించి మెరుగైన చికిత్స అందించాలని ప్రభుత్వ వైద్యులను మంత్రి సవిత ఆదేశించారు. ప్రమాదం జరిగిన వెంటనే గాయపడ్డ ప్రయాణికులను పెనుకొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించిన కియా పోలీసులను మంత్రి సవిత అభినందించారు.

## ప్రియ మిత్రుడు ట్రంప్‌తో సంభాషించా

### 18శాతం సుంకాలు తక్షణమే అమలులోకి

### సోషల్ మీడియాలో ప్రధాని మోడీ పోస్ట్

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 8:** ప్రియమిత్రుడు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్‌ట్రంప్‌తో జరిగిన ఫోన్ సంభాషణ అద్భుతమని, మేడిన్ ఇండియా ఉత్పత్తులు ఇకపై అమెరికాలో 18శాతం సుంకాలు మాత్రమే అమల వుతాయని ట్రంప్ స్పష్టంచేసారని ప్రధాని నరేంద్రమోడీ వెల్లడించారు. ఆదివారం తాను అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌తో ఫోన్‌లో మాట్లాడానని మా ఇద్దరిమధ్య చర్చలు అద్భుతంగా సాగాయన్నారు. 18శాతానికి సుంకాల తగ్గింపుపై అధ్యక్షుడు ట్రంప్‌నకు భారత్ 140 కోట్లమంది ప్రజల తరుపున ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ప్రపంచంలోని రెండు పెద్ద ఆర్థిక వ్యవస్థలు,అతిపెద్ద ప్రజాస్వామ్య వ్యవస్థలున్న దేశాలు కలిసి పనిచేస్తే రెండుదేశాలప్రజలకే కాకుండా ప్రపంచదేశాలకు ఎంతో మేలు ప్రయోజనం కలుగుతుందని పరస్పర సహకారం ంచుకునేందుకు మరెన్నో అవకాశాలు ఉంటాయని ప్రధాని పేర్కొన్నారు. ప్రపంచ శాంతికి అధ్యక్షుడు ట్రంప్ నాయకత్వం ఎంతో కీలకమని, ప్రపంచ శాంతి, సుస్థిరత, సామరస్యం కోసం ట్రంప్‌చేస్తున్న కృషి శ్లాఘనీయమని అన్నారు. ఇద్దరిమధ్య ఉన్న స్నేహం ఇలాగే కొనసాగుతుందని, రెండుదేశాలమధ్య ఉన్న భాగస్వామ్య ఒప్పందం మరిన్ని ఉన్నతశిఖరాలకు చేరుకునేవిధంగా సమిష్టిశ్రమిద్దామని కోరుకుంటున్నట్లు ప్రధాని ఆకాంక్ష వ్యక్తంచేసారు.

## తల్లితండ్రుల సంరక్షణ కోసం 45 రోజుల సెలవును చట్టబద్ధంచేయాలి

### రాజ్యసభ జీరో అవర్‌లో యుపి ఎంపి సుమిత్రా వాల్మీకి డిమాండ్

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 8:** వృద్ధాప్యంలో ఉన్న తల్లిదండ్రుల సంరక్షణ కోసం ప్రభుత్వ, ప్రైవేటు రంగాల్లో పని చేస్తున్న ఉద్యోగులు అందరికీ ఏడాదిలో కనీసం 45 రోజుల పాటు తప్పనిసరి సెలవు మంజూరు చేయాలని ఉత్తర ప్రదేశ్ ఎంపీ సుమిత్రా వాల్మీకి రాజ్యసభలో గళమెత్తారు. జీరో అవర్‌లో ఆమె ఈ అంశాన్ని ప్రస్తావించి దేశవ్యాప్తంగా చర్చకు తెరలేపారు. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన వీడియో నెట్టింట తెగ వైరల్ అవుతోంది. ఇబ్బందుల్లో యువత వేగంగా జరుగుతున్న పట్టణీకరణ, ఉపాధి అవకాశాల కోసం యువత తమ సొంత గ్రామాలను, తల్లిదండ్రులను వదిలి సుదూర ప్రాంతాలకు వెళ్లాల్సి వస్తోందని సుమిత్రా వాల్మీకి ఆవేదన వ్యక్తం చేశారు. దీనివల్ల వృద్ధాప్యంలో ఉన్న తల్లిదండ్రులు పూర్తిగా ఒంటరి వారు అవుతున్నారని ఆమె గుర్తు చేశారు. ముఖ్యంగా వారికి అనారోగ్య సమస్యలు వచ్చినప్పుడు ఆసుపత్రులకు తీసుకెళ్లడానికి, పక్కనే ఉండి సేవ చేయడానికి కొడుకు లేదా కూతురు ఉండటం అత్యంత అవసరమని, కానీ ఆఫీసుల్లో సెలవులు దొరక్క యువత తీవ్ర మానసిక ఒత్తిడికి గురవుతున్నారని ఆమె వివరించారు. 2026 నాటికి భారతదేశం అత్యధిక యువశక్తి కలిగిన దేశంగా ఉన్నప్పటికీ.. వృద్ధుల సంఖ్య కూడా అంతే వేగంగా పెరుగుతోందని ఎంపీ గణాంకాలను వెల్లడించారు. ప్రస్తుతం దేశంలో 14.9 కోట్ల మంది సీనియర్ సిటిజన్లు ఉండగా 2036 నాటికి ఈ సంఖ్య 23 కోట్లకు చేరుతుందని పేర్కొన్నారు. అంటే భవిష్యత్తులో ప్రతి ముగ్గురు భారతీయుల్లో ఒకరు వృద్ధులే ఉంటారని ఈ తీవ్రతను దృష్టిలో ఉంచుకుని ఇప్పటి నుంచే పేరంటల్ కేర్ లీవ్ వంటి విధానాలను చట్టబద్ధం చేయాలని ఆమె ప్రభుత్వాన్ని కోరారు. కేవలం మహిళల అభ్యున్నతి లేదా యువత సాధికారతపైనే కాకుండా వృద్ధుల సంరక్షణపై కూడా ప్రభుత్వం విధాన నిర్ణయాలు తీసుకోవాల్సిన సమయం వచ్చిందని ఎంపీ సుమిత్రా వాల్మీకి స్పష్టం చేశారు. 60 ఏళ్లు దాటిన తల్లిదండ్రులు ఉన్న ప్రతి ఉద్యోగికి వారిని చూసుకోవడానికి ఆఫీసు నుంచి ఎలాంటి ఆటంకాలు లేకుండా 45 రోజుల సెలవు దొరికితేనే వృద్ధుల జీవన ప్రమాణాలు మెరుగు పడతాయని ఆమె అభిప్రాయపడ్డారు. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన వీడియో నెట్టింట వైరల్ అవుతుండగా ఒక్కొక్కరూ ఒక్కో విధంగా స్పందిస్తున్నారు. ఈ విధానాన్ని తీసుకొస్తే బాగుంటుందని కొన్ని రోజులైనా పిల్లలు తల్లిదండ్రులతో కలిసి, వారి బాగోగులు చూసుకుంటూ సేవ చేసుకునే భాగ్యం దక్కుతుందంటూ కామెంట్లు చేస్తున్నారు.

## సంక్షేమంలో అడ్డదార్లకు చెక్: ఫేస్ రికగ్నిషన్ తప్పనిసరి

**హైదరాబాద్, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న వివిధ సంక్షేమ, అభివృద్ధి పథకాలు, కార్యక్రమాల్లో అడ్డదారులకు చెక్ పట్టాలని నిర్ణయించింది. పెన్షనర్లు, ఇతర సంక్షేమ పథకాల లబ్ధిదారులకు ముఖ గుర్తింపు (ఫేస్ రికగ్నైజేషన్) ను తప్పనిసరి చేయాలని యోచిస్తోంది. ప్రధానంగా సంక్షేమ పథకాల అమల్లో బినామీలు, అనర్హులైన గుర్తించి అర్హులైన లబ్ధిదారులకు విధిగా అమలు చేయడం కోసమే ఈ ఫేస్ రికగ్నైజేషన్ విధానాన్ని తీసుకురానున్నట్లు అధికారవర్గాలు వెల్లడించాయి. రాష్ట్రంలో అనేక మంది అనర్హులైన లబ్దిదారులు ఇతర సంక్షేమ పథకాల కింద పెన్షన్లు మరియు ఇతర ప్రయోజనాలను పొందుతున్నారని ఫిర్యాదులు ప్రభుత్వానికి రావడంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలియవచ్చింది. ముఖ గుర్తింపు వ్యవస్థను ప్రవేశపెట్టడం ద్వారా నిజమైన లబ్ధిదారులను మాత్రమే గుర్తించనున్నట్లు చెబుతున్నారు. ఇదే సమయంలో రాష్ట్ర ప్రభుత్వం తదనుగుణంగా పెన్షన్లు, ఇతర సంక్షేమ పథకాలకు సంబంధించిన ప్రయోజనాలను మరింత మంది లబ్దిదారులకు విస్తరించే వీలుంటుందని పేర్కొన్నారు. అలాగే సంక్షేమ పథకాల లబ్దిదారులు, పెన్షనర్ల మాదిరిగానే, ప్రభుత్వం ఉద్యోగులకు, ముఖ్యంగా కాంట్రాక్ట్ మరియు ఔట్ సోర్సింగ్ సిబ్బందికి ముఖ గుర్తింపును కూడా ప్లాన్ చేస్తోంది. జీతం సస్పెన్షన్‌ను నివారించడానికి రెగ్యులర్ సిబ్బందితో సహా అన్ని ఉద్యోగులు సంబంధిత విభాగాలలో వారి ఆధార్ వివరాలను సమర్పించాలని రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ఆదేశించింది.

## వయా విజయవాడ..రెండు ప్రత్యేక రైళ్లు

>>చారు. 07033/07034 కాకినాడ టౌన్ - మైసూర్ ప్రత్యేక రైలు ఏర్పాటు చేసారు. ఈ రైలు రాకపోకలు మార్చి 2వ తేదీ నుంచి మార్చి 31 వరకు సాగిస్తుంది. ఇది సుమారు 20కి పైగా స్టేషన్లలో ఆగుతుందని రైల్వే అధికారులు తెలిపారు. సామర్లకోట, రాజమహేంద్రవరం, నిడదవోలు, తణుకు, భీమవరం టౌన్, ఆకివీడు, కైకలూరు, గుడివాడ, విజయవాడ, గుంటూరు, సత్తెనపల్లి, పిడుగురాళ్ల, నడికుడి, మిర్యాలగూడ, నల్గొండ, సికింద్రాబాద్, బేగంపేట, లింగంపల్లి, వికారాబాద్, తాండూర్, మంత్రాలయం, ఆదోని,గుంతకల్, అనంతపురం, ధర్మవరం, హిందూపురం, యలహంక, బెంగళూరు, మాండ్య తదితరస్టేషన్‌లో ఆగుతుంది.07153/07154 బెంగళూరు నర్సాపూర్ ప్రత్యేక రైలు బెంగళూరు నుంచి నర్సాపూర్ మీదుగా ప్రత్యేక రైలుమార్చి 6వ తేదీ నుంచి మార్చి 28 వరకు రాకపోకలు సాగిస్తుందని రైల్వే అధికారులు తెలిపారు. ఈ రైలుపాలకొల్లు, వీరవాసరం, భీమవరం టౌన్, ఆకివీడు, కైకలూరు, గుడివాడ, విజయవాడ, తెనాలి, బాపట్ల, చీరాల, ఒంగోలు, కావలి, నెల్లూరు, గూడూరు, రేణిగుంట, కాట్పాడి, జోలార్‌పేట, కృష్ణరాజపురం తదితర దాదాపు 15కు పైగా స్టేషన్లలో ఆగుతుంది.

## స్వర్ణాంధ్ర విజన్ లక్ష్యాలపై నేడు సిఎం సమీక్ష

>> చేపట్టిన పీపీపీ ప్రాజెక్టుల పురోగతి అంశాలపై కూడా సమావేశంలో చర్చ జరగనుంది. రియల్ టైమ్ గవర్నెన్సు లో భాగంగా అవేర్, డేటా లేక్ సహా పాలనలో ఏఐ టూల్స్ ఇతర సాంకేతికత వినియోగంపై కూడా ముఖ్యమంత్రి దిశానిర్దేశం చేయనున్నారు. రాష్ట్రంలోని యువతకు నైపుణ్యాభివృద్ధి కల్పన, వన్ ఫ్యామిలీ వన్ ఎంట్రప్రెన్యూర్ విధానం అమలు, ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ సహా రాష్ట్రంలో శాంతిభద్రతల అంశంపై కూడా ముఖ్యమంత్రి సమీక్షించనున్నారు. 202627 ఆర్థిక సంవత్సరంలో శాఖలు తీసుకోవాల్సిన కార్యాచరణ, చేరుకోవాల్సిన లక్ష్యాలపై ముఖ్యమంత్రి చంద్రబాబు మంత్రులు, కార్యదర్శులు, జిల్లా కలెక్టర్లు, ఎస్పీలకు దిశానిర్దేశం చేయనున్నారు.

## దేవరపల్లి హాస్టల్ విద్యార్థుల అస్వస్థతపై సిఎం సమీక్ష

### రేపటిలోగా నివేదిక ఇవ్వాలని ఆదేశించిన ముఖ్యమంత్రి చంద్రబాబు

**విజయవాడ, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త ప్రతినిధి:** ఆశ్రమ పాఠశాలల నిర్వహణలో నిర్లక్ష్యాన్ని సహించేది లేదని ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు స్పష్టం చేసారు.పోలవరం జిల్లా రంపచోడవరంలోని దేవరపల్లి ఆశ్రమం బాలుర హాస్టల్‌లో విద్యార్థుల అస్వస్థత ఘటనపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సీఎంఓ అధికారులు, ఇతర అధికారులతో సమీక్ష చేశారు. పోలవరం జిల్లా రంపచోడవరంలోని దేవపల్లి ఆశ్రమ బాలుర హాస్టల్‌లో 92 మంది విద్యార్థులకు వాంతులు, కడుపునొప్పి, జ్వరం, డయేరియా లక్షణాలు కనిపించటంతో వారిని హుటాహుటిన మారేడుమిల్లి, రంపచోడవరం ఏరియా ఆస్పత్రులకు తరలించినట్టు అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. నిన్న ఉదయం అల్పాహారం తీసుకున్న తరువాత విద్యార్థులు కడుపునొప్పి, వాంతులు రావటంతో ఆస్పత్రికి తరలించి చికిత్స అందించినట్టు తెలిపారు. ప్రస్తుతం అందరి ఆరోగ్యం పరిస్థితి కుదపడించదని తెలిపారు. ఘటన జరిగిన వెంటనే హాస్టల్ తనిఖీకి వెళ్లి అక్కడి పరిస్థితులను కూడా అధ్యయనం చేసినట్టు అధికారులు ముఖ్యమంత్రికి తెలియజేశారు. హాస్టల్‌లో మిగిలిన విద్యార్థులకు కూడా ప్రాథమిక వైద్య పరీక్షలు నిర్వహించి డయేరియా లక్షణాలు ఉన్నవారికి చికిత్స అందించనట్టు వివరించారు. ప్రత్యేక వైద్య శిబిరం ఏర్పాటు చేయడంతో పాటు ఆహార పదార్థాల , నీటి నమూనాలు కూడా సేకరించాలమని తెలిపారు. ఈ ఘటనపై విచారణ చేసేందుకు జాయింట్ ఇన్‌స్పెక్షన్ కమిటీని కూడా నియమించాలని అధికారులు ముఖ్యమంత్రికి తెలిపారు.దీనిపై ముఖ్యమంత్రి మాట్లాడుతూ రంపచోడవరం ఏరియా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిని నిరంతరం పర్యవేక్షించాలని స్పష్టం చేశారు. ఎప్పటికప్పుడు విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిపై తనకు నివేదించాలన్నారు. ఘటనపై రేపటిలోగా పూర్తి నివేదికను తనకు అందజేయాలని కలెక్టర్‌ను ఆదేశించారు. ఘటనకు కారకులపై శాఖా పరమైన చర్యలతో పాటు అవసరాన్ని బట్టి క్రిమినల్ చర్యలు కూడా తీసుకోవాలని అధికారులకు సీఎం చంద్రబాబు ఆదేశాలు ఇచ్చారు.

## పెట్టుబడులపై తెలంగాణ కీలక నిర్ణయం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,ఫిబ్రవరి8:** పెట్టుబడుల గ్రౌండింగ్ వేగవంతం చేసేందుకు తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది రాష్ట్రానికి రెండేండ్లలోనే రికార్డు స్థాయిలో రూ.8.81 లక్షల కోట్ల పెట్టుబడులు వెల్లువెత్తాయిఈ ఎంవోయూల అమలు బాధ్యతలను స్పీడ్ విభాగానికి అప్పగించారు.ఆయా సంస్థలు, శాఖలను సమన్వయం చేసి పర్యవేక్షి ంచేందుకు రియల్ టైమ్ డాష్ బోర్డు రూపొందిస్తున్నారు ఈ పనికి ప్రత్యేకంగా ప్రతి శాఖలో సింగిల్ పాయింట్ ఆఫ్ కాంటాక్ట్ అధికారిని నియమించాలని చీఫ్ సెక్రటరీ రామకృష్ణారావు తాజా ఆదేశాలు జారీ చేశారు .

## కిడ్నాప్ కేసులో విచారణకు రావాలని మంచు విష్ణుకు నోటీసులు

### 15 తరువాత వస్తానని సమాధానం

**తిరుపతి,పిబ్రవరి 8ప్రభాతవార్తప్రతినిధి:** ఇద్దరు విద్యార్థిసంఘం నేతలను కిడ్నాప్ చేసిన కేసులో విచారణకు హాజరుకావాలని ఎంబియూ డైరెక్టర్, మా అధ్యక్షుడు మంచు విష్ణుకు తిరుపతి రూరల్ తిరుచానూరు పోలీసులు నోటీసులు పంపారు. ఈనోటీసులను అందుకున్న మూడురోజుల్లో తిరుచానూరు పోలీస్ స్టేషన్‌కు విచారణకు రావాలని పేర్కొన్నారు. అయితే ఈ కేసులో విచారణకు 15వతేదీ తరువాత హాజరువుతానని విష్ణు పోలీసులకు సమాధానం పంపారు. ఇద్దరు విద్యార్థినేతల కిడ్నాప్ కేసులో విష్ణు ఏ2గా ఉన్నాడు. ఎంబియూలో అధిక ఫీజులు వసూలుచేస్తున్నారని ఆరోపిస్తూ



ఫిర్యాదుకు కలెక్టరేట్‌కు వెళుతుండగా ఘటన జరిగింది. ఇందులో ఏ1గా పిఆర్ఒ రావూరు సతీశ్,ఎ2గా మంచు విష్ణు,ఎ3గా మంచు మోహన్ బాబును పోలీసులు కేసులో చేర్చారు.తాజాగా విష్ణుకు రెండు నోటీసులు అందాయి. ఇదే సమయంలో ఈ కేసును కొట్టివేయాలని మోహన్‌బాబు హైకోర్టును ఆశ్రయించారు. విష్ణు పోలీసుల ఎదుట హాజరైతే జరగనున్న పరిణామాలు ఏంటనేది చూడాల్సి ఉంది.

## రూ.23,793 కోట్ల ఖర్చుతో సాగునీటి ప్రాజెక్టులు

>> ఊపందుకున్నాయి. వెలిగొండ ప్రాజెక్టు మొదటిదశ పూర్తి చేయాలంటే ఇంకా నిర్మాణ పనులకోసం రూ.2,000 కోట్లకు పైగా ఖర్చు చేయాల్సి ఉంది. అలాగే పునరావాసానికి దాదాపు రూ. వెయ్యి కోట్లు కావాలి. ఎన్డీయే ప్రభుత్వం వచ్చాక టన్నెళ్ల తవ్వకాల్లోని పెండింగు పనులతో పాటు లైనింగు పనుల వేగాన్ని సైతం పెంచారు. హెడ్ రెగ్యులేటర్ పనులను చేస్తున్నారు. 18 నెలల్లో 3,708 మీటర్ల మేర టన్నెల్ లైనింగు పూర్తయింది. ఫీడర్ కాలువ మరమ్మతులు లైనింగు కోసం ఏకంగా రూ.456 కోట్లు విడుదల చేశారు. ఎన్డీయే ప్రభుత్వంలో వెలిగొండపై ఇప్పటివరకు రూ.571 కోట్లను ఖర్చు చేశారు.పోలవరం ఎడమ కాలువ పనులు సైతం వేగవంతమయ్యాయి. ఈ ప్రాజెక్టులో గత వైఎస్సార్సీపీ హయాంలో ఒక్క శాతం పనులు కూడా చేయలేదు. ఓ వైపు ప్రధాన డ్యాం నిర్మిస్తున్నా ఎడమ కాలువ పనులు చేయకపోతే ఎలాంటి ఉపయోగం ఉండదు. ఎన్డీయే ప్రభుత్వంలో రూ.1,226 కోట్లతో కాలువలో వివిధ ప్యాకేజీలకు టెండర్లు పిలిపించి పనుల వేగాన్ని పెంచారు. ఇప్పటివరకు రూ.900 కోట్ల విలువైన పనులు పూర్తయ్యాయి.

## అద్భుతాల ఆవిష్కరణ

>> నాణ్యత కలిగిన వీడియోలు, డ్రోన్ షాట్లు, సినిమాటిక్ ట్రావెల్ ఫిల్మ్స్‌తో రూపొందిన 80100 కంటెంట్ వీడియోలు సుమారు 40 లక్షల మందికి పైగా వీక్షకులను ఆకట్టుకున్నాయి. వీరికి సోషల్ మీడియాలో 3 నుండి 6 లక్షల మంది ఫాలోవర్లు ఉండటంతో రాష్ట్ర పర్యాటక ప్రాంతాలు దేశవ్యాప్తంగా గుర్తింపు పొందాయి.. 2026 జనవరి 1317 వరకు కోనసీమ సంక్రాంతి సంబరాలు, సంక్రాంతి పండుగ వైభవాన్ని చాటిచెప్పేలా కోనసీమలో రెండవ దశ పర్యటన సాగింది. అయోధ్య, కోల్‌కతా, ముంబై, ఒడిశా వంటి నగరాల నుండి వచ్చిన ఇన్‌ఫ్లుయెన్సర్లు భోగి మంటలు, ప్రభల తీర్థం, స్థానిక ఆచారాలను స్వయంగా అనుభవించి సోషల్ మీడియాలో పంచుకున్నారు. ఆత్రేయపురం, అంతర్వేది, రాజమండ్రి వంటి ప్రాంతాల అందాలను వీరు అద్భుతంగా ఆవిష్కరించారు. ఈ దశలో కేవలం 30 రీల్స్ ద్వారానే 5 మిలియన్ల వ్యూస్ లభించాయి. ప్రధానంగా కోనసీమ ప్రభల తీర్థాన్ని జాతీయ స్థాయికి తీసుకెళ్లడంలో వీరి కృషి అభినందనీయం.

**ఆర్థికంగా ఊతమిస్తున్న కొత్త నమూనా:** సిఎం చంద్రబాబునాయుడు, డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్‌ల ఆలోచనలతో పర్యాటక మంత్రి కందుల దుర్గేష్ నేతృత్వంలో పర్యాటక శాఖ అధికారులు సాంప్రదాయ భారీ ప్రకటనల ఖర్చు లేకుండా, సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్ల ద్వారా చేపట్టిన ఈ ప్రచారం వల్ల గత నెల రోజుల్లోనే 1,000కి పైగా బుకింగ్ ఎంక్వైరీలు సాధించారు. వీటిని వెంటనే రాష్ట్రంలోని రిజిస్టర్డ్ టూర్ ఆపరేటర్లకు బదిలీ చేయడం ద్వారా స్థానిక హోమ్‌స్టేలు, గిరిజన గైడ్లు మరియు స్థానిక కళాకారులకు నేరుగా ఉపాధి లభించింది. తద్వారా పర్యాటక శాఖ అత్యంత నాణ్యమైన కంటెంట్ బ్యాంక్‌ను రూపొందించుకోవడే గాక స్థానిక ఆర్థిక వ్యవస్థకు చేదోడుగా నిలిచింది.

**భవిష్యత్ ప్రణాళిక:** ఈ ప్రయోగం విజయవంతం కావడంతో, రాష్ట్రవ్యాప్తంగా ఆర్ట్ విలేజ్‌ల (కళా గ్రామాలు) అభివృద్ధికి, హోమ్‌స్టే నెట్‌వర్క్ విస్తరణకు పర్యాటక శాఖ, వాలంటీర్ యాత్ర సంయుక్తంగా ప్రణాళికలు సిద్ధం చేస్తోంది.ఇప్పటివరకు విశాఖ సర్క్యూట్ లో 80, కోనసీమ సర్క్యూట్‌లో 30 మొత్తంగా 11 వీడియోలు రూపొందించగా 9 మిలియన్లకు పైగా ప్రజలు వీటిని వీక్షి ంచడం విశేషం.ఈ క్రమంలో వచ్చిన రెస్పాన్స్ ను చూసి రాబోయే రోజుల్లో మరిన్ని అద్భుత ప్రదేశాలను ఈ తరహాలోనే ప్రమోట్ చేయనున్నారు.ఈ పర్యాటకవిశేషాలను ఆంధ్రప్రదేశ్ పర్యాటక శాఖ అధికారిక సోషల్ మీడియా పేజీల్లో వీక్షించవచ్చని అధికారులు తెలిపారు.

## తులాభారంలోనూ కాకిలెక్కలే!

>> ఐదురూపాయలు నాణేలు ఉంచి బరువు తూకం వేస్తారు. భక్తుడు ఎంత బరువుంటే అంత సొమ్ము నగదు రూపంలో అక్కడ సిబ్బందికి అప్పగించి మొక్కులు తీర్చుకుంటారు. ఇలా చెల్లించిన నగదు గత ఐదేళ్లలో 2019-24 మధ్యకాలంలో సగం సొమ్ము దేవుని ఖజానాకు చేరలేదనేది బలమైన ఆరోపణలు. రోజుకు ఐదులక్షల నుండి 10లక్షల రూపాయల వరకు తులాభారంకానుకలు అందుతాయనేది టిటిడి వర్గాల సమాచారం . ఈ మొత్తాన్ని ఏరోజుకారోజు దేవుని ఆదాయం లెక్కల్లో చూపాలి. అయితే గత ఐదేళ్లలో సగం ఆదాయం టిటిడికి జమకాలేదనేది గత ఏడాది మేనెలలోనే సంచలనం రేకెత్తించింది. ఈ ఉదంతంపై భానుప్రకాష్‌రెడ్డి తులాభారం కానుకలు స్వాహా చేశారంటూ ఆధారాలతో సహా ప్రభుత్వ విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగంకు ఫిర్యాదు చేయడం మరింత బలం చేకూర్చింది. ఇంత భారీగా అవినీతి జరిగి ఉంటే దేవుని సొమ్ము స్వాహా చేసిన సూత్రధారులు, పాత్రధారులు ఎవరనేది పదినెలలుగా తేల్చలేక పోతున్నారు. భక్తులు మొక్కుబడుల్లో భాగంగా సమర్పించుకునే కానుకల్లో నిలువుదోపిడీ మొక్కులు, తలనీలాలు, కాలినడక,తులాభారం అంటే ఎంతో ప్రీతి. భక్తులు తమ మొక్కులను తీర్చుకోవడానికి రోజువారీగా లక్షమంది వరకు తిరుమలకు వస్తున్నారు. రోజువారీగా హుండీకి సుమారుగా 3-4 కోట్ల రూపాయలు కానుకలు చేకూరుతుంటాయి. ఆ తరువాత తులాభారం మొక్కుల్లో 10లక్షల వరకు ఆదాయం వస్తుందని టిటిడి వర్గాల గణాంకాలు. ఆలయం లోపల మహాద్వారం దాటగానే ధ్వజస్తంభానికి పక్కన తులాభారం ఉంటుంది. కోరికలు నెరవేరిన భక్తులు పిల్లలకేగాకుండా పెద్దలకు కూడా తులాభారం వేస్తారు. గత ఐదేళ్లలో తులాభారం కానుకలు సగానికిపైగా గత టిటిడి బోర్డు పెద్దల జేబుల్లోకి వెళ్ళిందనేది భాను ప్రకాశ్‌రెడ్డి పేర్కొన్న ప్రధాన ఆరోపణ.

రోజుకు శ్రీవారిని 70వేలమంది వరకు భక్తులు సరాసరి దర్శనం చేసుకుంటుండగా 30వేలమంది వరకు భక్తులు మొక్కుబడుల్లో తలనీలాలు సమర్పిస్తుంటారు.మరో వందమంది వరకు తులాభారం మొక్కులు చెల్లించుకుంటారని అంచనా. గతంలో తులాభారం వద్ద బ్యాంకు కాంట్రాక్టు సిబ్బంది విధులు నిర్వహించేవారని, వారిని తొలగించిన గత పాలకమండలి టిటిడి ఉద్యోగులను నియమిం చారన్నారు. తులాభారం త్రాసులోనూ మ్యాజిక్ చేశారని చెబుతున్నారు. ఈ సొమ్ము ఎవరికి చేరిందనేది ఇప్పుడు తేల్చాల్సిన అసలు రహస్యం.


ఆదివారం కౌలాలంపూర్‌లో ప్రధాని మోడీ, మలేసియా ప్రధాని అన్వర్ సమక్షంలో ఒప్పందాలు జరిగిన దృశ్యం

## వ్యూహాత్మక భాగస్వామ్యం

>> జాతీయ భద్రత, సెమీ కండక్టర్లు, వాణిజ్యం సహా పలు అంశాలపై ఇరువురు చర్చలు జరిపారు. సమావేశం అనంతరం ప్రధాని మోడీ మాట్లాడుతూ.. భారత్‌కు మలేషియాతో ప్రత్యేకమైన అనుబంధం ఉందని చెప్పారు. ఇరు దేశాలు విభిన్న రంగాల్లో సంబంధాలను మరింత శక్తిమంతం చేసుకునేందుకు కట్టుబడి ఉన్నట్లు తెలిపారు. ఉగ్రవాదంపై తమ సందేశం స్పష్టంగా ఉందని అన్నారు. ఈ విషయంలో ద్వంద్వ వైఖరికి, రాజీ వైఖరికి తావులేదని స్పష్టంచేశారు. ఉగ్రవాద నిర్మూలనకు రెండు దేశాలు కలిసి సంయుక్తంగా పనిచేస్తాయని ప్రకటించారు. ఇండోపసిఫిక్ ప్రాంతంలో అభివృద్ధి, శాంతికి కట్టుబడి ఉన్నామని ప్రకటించారు. ప్రపంచ వృద్ధి, వాణిజ్యానికి ఇండోపసిఫిక్ ప్రాంతం కీలకమని చెప్పుకొచ్చారు. భారత్- మలేషియా దేశాలు సముద్ర సరిహద్దులు పంచుకుంటున్నాయని, ఇరుదేశాల ప్రజల మధ్య లోతైన ఆత్మీయ బంధం ఉన్నదని ప్రధాని చెప్పారు. ఇండో పసిఫిక్ ప్రాంతం ప్రపంచానికి వృద్ధి యంత్రంగా మారిందని పేర్కొన్నారు.

భారత్, మలేషియా మధ్య సాంస్కృతిక సంబంధాలను తమిళ భాష బలంగా పెనవేస్తోందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. ఇరు దేశాల మధ్య తాజాగా కుదిరిన ఆడియో విజువల్ ఒప్పందం ద్వారా తమిళ చిత్రాలు, సంగీతం మన హృదయాలను మరింత దగ్గర చేస్తాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. కౌలాలంపూర్‌లో మలేషియా ప్రధాని అన్వర్ ఇబ్రహీంతో కలిసి ఆదివారం నిర్వహించిన సంయుక్త మీడియా సమావేశంలో మోడీ ఈ వ్యాఖ్యలు చేశారు.

మలేషియా విద్య, మీడియా, సాంస్కృతిక జీవనంలో తమిళ భాషకు బలమైన, సజీవమైన ఉనికి ఉందని మోడీ ప్రశంసించారు. అంతకుముందు 'సెలమత్ దతాంగ్ మోడీజీ' కార్యక్రమంలో 12,000 మందికి పైగా ప్రవాస భారతీయులు, స్నేహితులు పాల్గొన్నారు. ఈ సభకు మలేషియా ప్రధాని అన్వర్ ఇబ్రహీం కూడా హాజరయ్యారు.

ప్రపంచంలోనే రెండో అతిపెద్ద ప్రవాస భారతీయ సమాజం మలేషియాలో ఉందని, ఇరు దేశాల ప్రజల హృద యాలను కలిపే అంశాలు చాలా ఉన్నాయని ప్రధాని పేర్కొన్నారు. మలేషియా ప్రధాని అన్వర్ ఇబ్రహీంకు లెజెండరీ నటుడు ఎంజీఆర్ పాటలంటే ఎంతో ఇష్టమని మోదీ గుర్తుచేశారు. బటు కేవ్స్ లో జరిగిన తైపూసం వేడుకలు, మలేషియాలో గర్బా నృత్యం ప్రాచుర్యం పొందడం మన సాంస్కృతిక బంధానికి నిదర్శనమని అన్నారు. తమిళం ప్రపంచానికి భారత్ ఇచ్చిన గొప్ప బహుమతి అని, తమిళ సాహిత్యం శాశ్వతమైనదని కొనియాడారు. భారత ఉపరాష్ట్రపతి, విదేశాంగ, ఆర్థిక మంత్రులు తమిళ నాడుకు చెందినవారేనని ఆయన సభలో ప్రస్తావించారు. ఈ చారిత్రక స్ఫూర్తితో, ఇప్పటికే ఉన్న తిరు వళ్లువర్ చైర్‌కు అదనంగా మలయా యూనివర్సిటీలో తిరువళ్లువర్ సెంటర్‌ను కూడా ఏర్పాటు చేయ నున్నట్లు ప్రధాని మోడీ ప్రకటించారు.

## అతిపెద్ద ఉద్యాన హబ్‌గా 'సీమ'

>>భిస్తుంది. గాజుల దిన్నె పూర్తి చేస్తాం. రూ.138 కోట్లతో ఎమ్మిగనూరు బైపాస్ రోడ్డు నిర్మాణానికి కేంద్రం అంగీకరించింది. ఎమ్మిగనూరు, ఆదోని మీదుగా రైల్వే లైన్లపై దృష్టి పెడతాం. సీమలో 120 ప్రాజెక్టులకు అనుమతి ఇస్తే గత పాలకులు అన్నిటినీ రద్దు చేశారని ముఖ్యమంత్రి తెలిపారు.

ఫైల్డ్‌బై:ఘంటా విజయకుమార్

## నీట్-26 నోటిఫికేషన్ విడుదల

>> చేసుకోవచ్చు. అలాగే ఫీజు చెల్లించేందుకు అదేరోజు రాత్రి 11.50 గంటల వరకు అవకాశం ఉంది. అప్లికేషన్లలో పొరపాట్లు సరిదిద్దుకునేందుకు మార్చి 1012 వరకు అవకాశం ఉంది. మే 3న, ఆదివారం మధ్యాహ్నం రెండు గంటల నుంచి ఐదు గంటల వరకు పరీక్ష నిర్వహిస్తారు.

## వారం - వర్జ్యం

09-02-2026, సోమవారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
మాఘమాసం, ఉత్తరాయణం
శిశిర ఋతువు, కృష్ణపక్షం, ధనిష్ఠ కార్తె
అష్టమి పూర్తి
విశాఖ పూర్తి
వర్జ్యం : ఉ.11.19-1.06
దు.మ.12.46-1.32,
మ.3.04-3.50
రాహుకాలం - ఉ.7.30-9.00

## వార్తాఫలం

**మేషం :** ప్రజాసంబంధాలను మరింతగా విస్తృత పరచుకోవడానికి గాను ప్రయత్నాలను ముమ్మరం చేస్తారు.వస్త్రలాభం.

**వృషభం:** బ్యాంక్ లావాదేవీలలో తేడాలను, లోపములను పరిశీలించి మౌనంగా చర్యలు తీసుకుంటారు.ఆరోగ్యం పట్ల శ్రద్ధ అవసరం.

**మిథునం:** వివాదస్పద అంశాలకు దూరంగా ఉండటం మంచిది. కార్యాలయంలో పరిస్థితులు మీకు అనుకూలంగా ఉంటాయి.

**కర్కాటకం:** దూరప్రయాణాలలో నూతన వ్యక్తుల పరిచయాలు ఏర్పడతాయి. ఆరోగ్య సమస్యలు ఎదురైన అధిగమిస్తారు.

**సింహం:** పరపతిని పెంచుకోవడానికి గాను మీరు చేసే యత్నాలు నామమాత్రంగా ఫలిస్తాయి. ప్రతిష్టను నిలబెట్టుకుంటారు.

**కన్య :** మిత్రులతో చర్చిస్తారు. అభివృద్ధి కార్యక్రమములు ఆచరణలోనికి వస్తాయి. ప్రకటనలు లాభిస్తాయి. వస్త్రలాభం.

**తుల :** స్పెక్యులేషన్ వైపుకు మొగ్గు చూపే కన్నా స్థిరాస్తుల కొనుగోళ్ళపైన పెట్టుబడిని మదుపు చేయటం మంచిది.వాహనసౌఖ్యం.

**వృశ్చికం:** ఆధునిక సాంప్రదాయ పద్ధతులను వ్యతిరేకిస్తాయి. దూర ప్రాంతముల లోని మీ వారికి సాయం చేస్తారు.

**ధనుస్సు:** మీ శక్తి సామర్థ్యములు ప్రతిభ, ఆకస్మికముగా కొంతమందికి గుర్తుకు వస్తాయి.వ్యాపారాలు అభివృద్ధి చెందుతాయి.

**మకరం:** ఋణాలను ఇవ్వకపోవడం ఉత్తమం. బరువైన కొన్ని బాధ్యతలను దించుకుంటారు.కాంట్రాక్టులు లాభిస్తాయి.

**కుంభం:** మంచి అవకాశములను గురించి గతములో చేసిన ప్రయత్నములు ఇప్పుడు అక్కరకు వస్తాయి.వాహనసౌఖ్యం.

**మీనం :** వృత్తి, వ్యాపారాల స్థితి చెప్పుకో తగిన స్థాయిలో మెరుగుపడుతుంది. నూతన విద్యా, ఉద్యోగావకాశాలు పొందుతారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్



విలేకరులతో మాట్లాడుతున్న జనసేన పార్టీ నాయకురాలు ఆరణికవిత, తదితరులు

## కల్తీ నెయ్యి కుంభకోణంపై కూటమి సర్కార్ సీరియస్

**- హిందువుల మనోభావాలను దెబ్బతీసిన వైఎస్సార్సీ**

**- జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి ఆరణి కవిత**

**చిత్తూరురూరల్, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త:** వైకాపా హయాంలో తిరుమల శ్రీవారి లడ్డుప్రసాదం తయారీలో జరిగిన నెయ్యి కుంభకోణం కేవలం అవినీతి మాత్రమే కాదని, కోట్లాదిమంది హిందువుల నమ్మకంపై జరిగిన దాడి అని జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి ఆరణి కవిత పేర్కొన్నారు. ఆదివారం చిత్తూరులో తిరుమల శ్రీవారి లడ్డు ప్రసాదం విషయంలో జరిగిన మహా అపచారంపై జనసేన పార్టీ నాయకులతో కలసి ఘాటుగా స్పందించారు. వైసిపి పాలనలో లడ్డు ప్రసాదాన్ని అపవిత్రం చేస్తూ జరిగిన 60లక్షల కిలోల కల్తీ నెయ్యి కుంభకోణం చరిత్రలో ఒక చీకటి అధ్యాయమని, కనీసం డైరీ వ్యాపారం లేని, పాలు సేకరించని కంపెనీలకు కాంట్రాక్టులు కట్టబెట్టి కెమికల్స్‌తో కూడిన ద్రవ్యాన్ని నెయ్యిగా సరఫరా చేయడం దైవద్రోహమన్నారు. ఈ మహా పాపాన్ని వెలుగులోకి తెచ్చిన ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌పై ఎదురుదాడి చేయడం వైసిపి నేతల దిగజారుడుతనానికి నిదర్శమని, గత పాలకులు చేసిన అపచారానికి ప్రాయశ్చితంగా ఆయన దీక్ష చేస్తే దానిని కూడా అవహేళన చేయడం వారి అహంకారానికి పరాకాష్ట అని పేర్కొన్నారు. మోనోగ్లిజరైడ్, పామాయిల్ కొనుగోలు చేసిన వివరాలు సిట్, ల్యాబ్ రిపోర్టుల ద్వారా స్పష్టంగా బయటపడ్డాయని, ఆధారాలతో సహా బయటపడినా వైసిపి నేతలు ఇంకా బుకాయించడం సిగ్గుచేటని, కూటమి ప్రభుత్వంలో నిజాలు నిగ్గుతేలుతున్నాయన్నారు.

## జగన్ పర్యటనలో ఉల్లంఘనలపై కేసు నమోదు

**విజయవాడ ఫిబ్రవరి 08 ప్రభాతవార్త ప్రతినిధి:** వైకాపా అధినేత జగన్ పర్యటన సందర్భంగా అడుగడుగునా నిబంధనలు ఉల్లంఘించినందుకు ఎస్సై రవివర్మ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. మాజీ మంత్రి జోగిరమేష్ తదితరులపై ఎన్టీఆర్ జిల్లా ఇబ్రహీంపట్నం పోలీసులు పలు సెక్షన్లనను చేర్చారు. మాజీ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి శుక్రవారం గుంటూరు జిల్లా తాడేపల్లిలో బయలుదేరి జోగి రమేష్ ఇంటికి వెళ్లి, ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు. జగన్ పర్యటన కారణంగా గంటల కొద్దీ ట్రాఫిక్ జామ్ కావడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. పలు చోట్ల వైకాపా కార్యకర్తలు రెచ్చగొట్టే చేష్టలు చేశారు. జనసమీకరణ చేయొద్దని జోగి రమేష్‌కు పోలీసులు నోటిసులు ఇచ్చినా బేఖాతరు చేశారు. దీంతో బీఎన్ఎస్‌లో పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. జగన్ పర్యటన సందర్భంగా ఎన్టీఆర్ జిల్లా మైలవరం మండలం వెల్వడం గ్రామానికి చెందిన అఖిల్ అనే యువకుడిపై కూడా పోలీసులు కేసు నమోదు చేశారు. అతను చేతిని కోసుకుని జగన్ ఫ్లెక్సీకి రక్త తిలకం దిద్దాడు. అందరినీ భయభ్రాంతులకు గురి చేసినందుకు, చట్టవిరుద్ధంగా గుమిగూడినందుకు, న్యూసెన్స్ తదితర కారణాలతో కేసు నమోదు చేశారు. జగ్గయ్యపేట మండలం చిల్లకల్లుకు చెందిన వైకాపా నాయకుడు రాంబాబు, ఇబ్రహీంపట్నం ర్యాలీకి వచ్చి మృతి చెందిన ఘటనపై పోలీసులు కేసు నమోదు చేశారు. ఇంకా పోస్టు మార్టం నివేదిక రాకపోవడంతో అనుమానాస్పద మృతి కింద కేసు పెట్టారు. నివేదిక వచ్చిన తర్వాత సెక్షన్లు మార్చే అవకాశం ఉంది.

## విజయవాడ బైపాస్‌లో హాయ్‌ల్యాండ్ వరకు వాహనాలకు అనుమతి

**విజయవాడ ఫిబ్రవరి 08 ప్రభాతవార్త ప్రతినిధి:** ఈ నెల పదో తేదీ సాయంత్రం నుంచి విజయవాడ బైపాస్‌లో గొల్లపూడి వైపు నుంచి వచ్చే కార్లు, బైక్‌లను హాయ్‌ల్యాండ్ రోడ్డు వరకు అనుమతిస్తారు. ప్రస్తుతం కృష్ణా నది, సీడ్ యాక్సెస్ రోడ్ దాటిన తర్వాత బైపాస్ నుంచి పక్కకు దిగి మందడం వెళ్లే రోడ్‌లోకి చేరుకొని సచివాలయం, హైకోర్టువైపు వెళ్లేందుకు వాహనాలను అనుమతిస్తున్నారు. ఇప్పుడు గొల్లపూడి వైపు నుంచి గుంటూరు వైపు వెళ్లాలనుకునే వాహనాలను కూడా హాయ్‌ల్యాండ్ రోడ్ వరకు అనుమతించేందుకు రంగం సిద్ధం చేశారు. ఈ మేరకు జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. బైపాస్‌లో టోల్‌ప్లాజా దాటాక ముందుకు వెళ్లేందుకు అవకాశం లేదు. పదో తేదీ సాయంత్రం నుంచి అందుకు అనుమతించి హాయ్‌ల్యాండ్ రోడ్ వరకు వెళ్లేందుకు అవకాశం కల్పిస్తారు. హాయ్‌ల్యాండ్ రోడ్డులోకి దిగి 200 మీటర్లు ప్రయాణించి చెన్నై కోల్‌కతా సర్వీసు రోడ్డు నుంచి వెళ్లొచ్చు. తొలుత కార్లు, బైకులను మాత్రమే ఇలా అనుమతిస్తారు. ఈ నెల 20 నుంచి గొల్లపూడి నుంచి వచ్చే లారీలను సైతం గుంటూరువైపు అనుమతించనున్నారు.


హాయ్‌ల్యాండ్ రోడ్డు వద్ద కాకుండా నేరుగా చెన్నై–కోల్‌కతా హైవేలోకి దిగి, విజయవాడ వైపు కొంత దూరం వెళ్లి, సర్వీసు రోడ్డులోకి చేరుకుని , ఎన్ఆర్ఐ ఆస్పత్రి కూడలి వద్ద అండర్‌పాస్ నుంచి యూటర్న్ తీసుకొని గుంటూరు వైపు సర్వీసు రోడ్డులో కొంత దూరం వెళ్లి, అక్కడి నుంచి ప్రధాన హైవేలోకి చేరుకోవచ్చు.

# తిరుమల పవిత్రతకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది

**- కమలదళం అడ్డుకోవడంతోనే గత వైసిపి జిఓ వెనక్కి**

**- తిరుపతి సభలో బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్**

**తిరుపతి,ఫిబ్రవరి 8ప్రభాతవార్తప్రతినిధి:** కోట్లాదిమంది భక్తుల ఆరాధ్యదైవం...ఏడుకొండల వేంకటేశ్వరస్వామి నిలయమైన తిరుమల క్షేత్ర పవిత్రతను కాపాడేందుకు కూటమి ప్రభుత్వం విశేష కృషి చేస్తోందని ఆ దిశగా పవిత్రతకే ప్రాధాన్యతనిస్తూ కట్టుబడి ఉందని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు పివిఎన్ మాధవ్ తెలిపారు.తిరుమల లడ్డూలకు కల్తీనెయ్యిఘటనలో వైసిపి నేతలు వ్యవహరిస్తున్న తీరు పై ఆయన మండిపడ్డారు. తిరుమల పవిత్రతకు గత వైసిపి హయాంలో ఓ జిఓ తీసుకువచ్చారని, దాన్ని కమలదళం అడ్డుకోవడంతో వెనక్కుతీసుకున్నారని మాధవ్ గుర్తుచేశారు. తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామికి అపవిత్రం జరిగితే బిజెపి ,కూటమి ప్రభుత్వం చూస్తూ ఊరుకోదని ఆయన హెచ్చరించారు. తిరుపతిజిల్లా అధ్యక్షుడు సామంచి శ్రీనివాస్ అధ్యక్షతన ఆయన బాధ్యతలు చేపట్టి ఏడాది పాలన పూర్తయిన సందర్భంగా ఆదివారం ఉదయం తిరుపతి కచ్చపి ఆడిటోరియంలో "బిజెపి కమలవికాసం "సదస్సు నిర్వహించారు. ప్రత్యేక అతిథులుగా జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆది నారాయణరెడ్డి, విశిష్టఅతిధులుగా బిజెపి రాష్ట్రకమిటీ నాయకులు దయాకర్ రెడ్డి, నాగోతు రమేశ్‌నాయుడు, కోలా ఆనంద్, అశోక్‌రాజు, పన తుల సురేశ్, నిషిధరాజు, భాను ప్రకాశ్‌రెడ్డి, జల్లిమధుసూదన్, వర ప్రసాదరావు తదితరులు పాల్గొన్నారు. కూటమిలో బిజెపి లేకపోతే రాష్ట్రంలో టిడిపి ,జనసేనలేదు:ఆది నారాయణ కూటమిలో బిజెపి కలవకుంటే రాష్ట్రంలో టిడిపి, జనసేన లేదని బిజెపి ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. కూటమిలో బిజెపినే ప్రధానమని, ఆ తరువాతే టిడిపి, జనసేన పార్టీ వాళ్ళుంటారని ఘాటుగా స్పందించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి నాయకులకు అవకాశం ఇవ్వాలని ఆయన సూచించారు. ఆదివారం తిరుపతిలో జరిగిన "బిజెపి కమలవికాసం "సదస్సు ఆయన పాల్గొని రాష్ట్ర చీఫ్ మాధవ్ ముందే మాట్లాడారు. రాష్ట్రప్రభుత్వం ఇంకా కమ్మగానే ఉందని, కూటమిలో అన్ని పార్టీలకు తగిన గుర్తింపు నివ్వాలని ఆయన మాట్లాడారు. కూటమి ప్రభుత్వంలో పదవులు పందేరంపై



ఆయన చేసిన కీలక వ్యాఖ్యలు రాష్ట్రరాజకీయాల్లో దుమారం రేపుతూన్నాయి. 1983లో అప్పట్లో ఎన్టీఆర్ సిఎంగా ఉన్నపుడు గజ్జల మల్లారెడ్డి ప్రభుత్వ పాలన కమ్మగా ఉందని చెప్పాడని గుర్తుచేశారు. ఇప్పుడు రాష్ట్రంలో పరిస్థితి అలానే ఉందని ,అందరికీ అర్థమై ఉంటుందని ఆయన చేసిన వ్యాఖ్యలు సభలో చర్చకు దారితీశాయి. పార్టీకోసం ,ప్రభుత్వం కోసం గట్టిగా పనిచేసిన వారిని గుర్తించి కష్టపడిన వారికి పదవులు ఇవ్వాలని, అన్నికులాల వారికి న్యాయం చేయాలని ఆదినారాయణరెడ్డి వ్యాఖ్యలు సంచలనంగా మారాయి. కూటమి ప్రభుత్వం ఆయన వ్యాఖ్యలపై ఎలా స్పందిస్తుందో చూడాల్సిందే.

# కులం పుట్టుకకు గాని అవకాశం కోసం కాదు: జనసేన ఎమ్మెల్సీ కె.నాగబాబు

**విజయవాడ.ఫిబ్రవరి8,ప్రభాతవార్తప్రతినిధి:** కులం అనేది పుట్టుక పరంగా చెప్పుకుంటాం తప్పించి. అవకాశాల కోసం కాదని జనసేన పార్టీ ఎమ్మెల్సీ కె.నాగబాబు స్పష్టం చేశారు. ఎలా బతకాలో మనం నిర్ణయించుకోవచ్చని ఆయన అభిప్రాయపడ్డారు. రాజకీయాల్లో ప్రాక్టికల్‌గా ఉంటూ వాస్తవ పరిస్థితులకు అనుగుణంగా మాట్లాడాలని అభిప్రాయపడ్డారు. ఆదివారం తన ఎక్స్ ఖాతా వేదికగా వీడియో విడుదల చేసిన ఎమ్మెల్సీ నాగబాబు.. వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్‌తోపాటు ఆ పార్టీ నేతలకు పలు ప్రశ్నలు సంధించారు. పెద్ద సంఖ్యలో ఉన్న కులాలు.. చిన్న సంఖ్యలో ఉన్న కులాల వారిని ప్రోత్సహించాలని, అప్పుడే సామాజిక న్యాయం జరుగుతుందని పవన్ కళ్యాణ్ చెప్పారు. రాష్ట్రంలో అధిక శాతం ఉన్న కాపులు పెద్దన్న పాత్ర పోషించాలని పవన్ ప్రకటించారు. అనకాపల్లి అసెంబ్లీ నియోజకవర్గంలో నలభై శాతం కాపులు ఉన్నప్పటికీ.. బీసీ సోదరుడు కొణతాల రామకృష్ణకు టికెట్ ఇచ్చారు. కాపులు, బీసీలు కలిసి పని చేసి రామకృష్ణను గెలిపించుకున్నారు.విశాఖపట్నం సౌత్‌లో కూడా కుల సమీకరణలు పక్కన పెట్టి బీసీ యాదవ సోదరుడు వంశీ కృష్ణకి సీటు ఇచ్చారు. కులాలను పక్కన పెట్టి.. అందరూ సమానమనే భావనతో పవన్ ముందుకు సాగుతున్నారు. వైసీపీ నాయకులకు ముని శాపం ఉంది.. వారు నిజాలు చెబితే.. తల వెయ్యి ముక్కలయ్యి చస్తారు. నోరు విప్పితే చాలు.. అబద్దాలు.. బూతులు.. ఇవే వారికి తెలుసు. చిన్న అవకాశం వచ్చినా కులాలను రెచ్చగొట్టి.. కుల రాజకీయాలు చేయడం వారికి వెన్నతో పెట్టిన విద్య. ముఖ్యమంత్రిని బండ బూతులు తిడితే జైల్లో పెట్టక ముద్దు పెట్టుకుంటారా?. ఇలాంటి వారికి కులాన్ని ఆపాదించి కుల చిచ్చు పెట్టేవారిని కూడా అరెస్టు చేస్తే దరిద్రం వదలిపోతుంది. కాపులు



తాగుబోతులు, తిరుగుబోతులు అని పిచ్చిపిచ్చిగా మాట్లాడే అంబటి రాంబాబు లాంటి వాడిని రంగా బొమ్మ పక్కన రాంబాబు బొమ్మ పెట్టిన వైసీపీ నేతలను నేను కొన్ని ప్రశ్నలు అడుగుతున్నా..? 2024 ఎన్నికలలో గ్రేటర్ రాయలసీమ ప్రాంతాలలో కాపు, బలిజలు 20 శాతం వరకు ఉన్నా ఒక్క ఎంపీ సీటు ఇవ్వలేదు. 74 అసెంబ్లీ సీట్లలో ఒకే ఒక్క సీటు మాత్రమే కాపులకు ఇచ్చారు.

# అంతర్జాతీయ నాటకోత్సవాలతో గుంటూరుకు ప్రపంచ ఖ్యాతి

**తెలుగు నాటక రంగాన్ని విదేశాలకు విస్తరిస్తాం: అకాడమీ చైర్మన్ గుమ్మడి గోపాలకృష్ణ**

**ఉత్సాహంగా సాగుతున్న 25వ భారత్ రంగ్ మహోత్సవ్**

**చిలకలూరిపేట, గుంటూరు, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త:** గుంటూరు నగరంలోని వెంకటేశ్వర విజ్ఞాన మందిరం అంతర్జాతీయ నాటక సౌరభాలతో పులకించిపోతోంది. 25వ అంతర్జాతీయ భారత్ రంగ్ నాటకోత్సవాల్లో భాగంగా శనివారం రెండో రోజు నిర్వహించిన కార్యక్రమాలు ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ వేడుకకు ముఖ్య అతిథులుగా ఏపీ తెలుగు నాటక అకాడమీ చైర్మన్ గుమ్మడి గోపాలకృష్ణ, మాజీ ఎమ్మెల్సీ కేఎస్ లక్ష్మణరావు, సీనియర్ కళాకారులు కారుమూరి సీతారామయ్య, విద్యారంగం ప్రముఖులు పెరుమాళ్ల హాజరై జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం జరిగిన సమావేశంలో వారు ప్రసంగించారు. కళాకారులను ప్రోత్సహిస్తేనే సమాజ వికాసంఈ సందర్భంగా గుమ్మడి గోపాలకృష్ణ మాట్లాడుతూ.. వైద్యానికి నిధులు తగ్గించినా పర్వాలేదు కానీ, మానసిక వికాసాన్ని ఇచ్చే వినోదానికి, కళలకు నిధులు పెంచాలని ప్రభుత్వాన్ని కోరిన వ్యక్తిని తానే అన్నారు. తెలుగు నాటక రంగానికి సురేష్‌బాబు అంతర్జాతీయ గుర్తింపు తీసుకు రావడం గర్వ కారణ మన్నారు. మనదేశంలో విదేశీ యులు నాట కలను ప్రద ర్శన రావడంతో పాటు అదే విధం గా తెలుగు నాట కం కూడా విదేశాలలో ప్రద ర్శించే స్థాయి రావాలని ఆకాంక్షించారు. నేషనల్ స్కూల్ ఆఫ్ డ్రామా ద్వారా రాష్ట్రానికి ఓ చాప్టర్ తీసుకురావాలన్న



సురేష్‌బాబు సంకల్పాన్ని అందరూ అభినందించ విషయం అన్నారు. ఇందుకోసం ముఖ్యమంత్రి దృష్టికి

నాటకరంగ సమస్యలను తీసుకెళ్లి, అకాడమీ బలోపేతానికి రూ.3 కోట్ల నిధుల అనుమతి సాధించామని తెలిపారు. విద్యార్థులు చదువుతో పాటు కళలపై మక్కువ పెంచుకుంటే ఒత్తిడి లేని మేధస్సు వికసిస్తుందని ఆయన హితవు పలికారు.

## శ్రీగిరిలో వైభవంగా ప్రారంభమైన బ్రహ్మోత్సవాలు

**శ్రీశైలం ప్రాజెక్టు, ఫిబ్రవరి08, ప్రభాతవార్త** శ్రీశైలం మహాపుణ్య క్షేత్రంలో నవాహ్నిక దీక్షతో పద కొండు రోజుల పాటు జరగబోయే మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు ఆదివారం నుండి వైభవంగా ప్రారంభమయ్యాయి. ఆలయ ప్రాంగణములోని ఉత్సవ ప్రారంభ కార్యక్రమాలు ఆగమశాస్త్రాను సారం జరిపించబడ్డాయి.



చండీశ్వరునికి పూజలు చేస్తున్న ఇఒ

ఈప్రారం భ పూజలో ధర్మకర్తల మండలి అధ్యక్షులు పి.రమేష్‌నాయుడు,శ్రీశైలం దేవస్థానం ఈఓ యం.శ్రీనివాసరావు దంపతులు,ధర్మకర్తల మండలి సభ్యులు,తదితరులు పాల్గొన్నారు. ఉత్సవ నిర్వహణలో భాగంగా ముందుగా కార్యనిర్వహణాదికారి, స్థానాచార్యులు,అర్చకస్వాములు, వేదపండింతులు,అదికారులు సంప్రదాయబద్దంగా ఆలయప్రాంగణములోని స్వామివార్ల యాగశాల ప్రవేశం చేసారు.ఆలయ ప్రవేశం చేసిన వెంటనే వేదపండింతులు చతుర్వేదపారాయణలు చేసి వేదస్వస్తి నిర్వహించారు.వేదపఠనం అయిన వెంటనే స్థానాచార్యులు(ఆధ్యాపకులు)వారు లోకక్షేమాన్నికాంక్షిస్తూ బ్రహ్మోత్సవ సంకల్పాన్ని పఠించారు.దినికే శివసంకల్పం అనిపేరు.ఈ సంకల్పంలో దేశం శాంతి సౌభాగ్యలతో విలసిల్లాలని,ప్రకృతి వైపరిత్యాలు సంభవించకుండా సకాలంలో తగినంత వర్షాలు కురిసి దేశం పాడిపంటలతో తులతూగాలని,జనులందరికి ఆయురారోగ్యాలు కలిగి వారికి అకాల మరణాలు రాకుండా ఉండాలని దేశ ప్రజలందరు సుఖశాంతులతో ఉండాలంటూ ఆలయ అర్చకులు, వేదపండింతులు సంకల్పం చేసారు.సంకల్పపఠనం తరువాత చండీశ్వరపూజ జరిపించబడింది. ఈబ్రహ్మోత్సవాలు సృష్టికర్తఅయిన బ్రహ్మదేవుని ఆధ్యర్యంలో క్షేత్రపాలకుడైన వీరభద్రస్వామి పర్యవేక్షణలో,శివపరివార దేవతలతో ఒకరైన చండీశ్వరుని నాయకత్వంలో నిర్వహించబడుతాయని చెప్పబడుతోంది.చండీశ్వరపూజ తరువాత కంకణాలకు (రక్షబంధనాలకు)శాస్త్రోక్తంగా పూజాదికాలు జరిపించబడ్డాయి.తరువాత ధర్మకర్తల మండలి ఆద్యక్షులు,కార్యనిర్వహణాదికారి వారు కంకణాన్ని ధరించారు.తరువాత ఋత్విగ్వరణం నిర్వహించబడింది.

బ్రహ్మోత్సవాలలో ఆయా వైదిక కార్యక్రమాలు నిర్వహించమని ఋత్వికులను ఆహ్వానిస్తూ వారికి దీక్షావస్త్రాలను అందజేసే కార్యక్రమానికే ఋత్విగ్వరణం అని పేరు.బ్రహ్మోత్సవాలలో మొదటిరోజు సాయంకాలం జరిగే ఈ ధ్వజారోహణకు ఎంతో ప్రాముఖ్యత వుంది.

## నేడు ఎపి మెడికల్ కౌన్సిల్ ఎన్నికలు

**- 10న ఓట్ల లెక్కింపు.. ఫలితాల ప్రకటన**

**విజయవాడ, ఫిబ్రవరి 8:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని 56,374 మంది నమోదిత వైద్యులు ఆంధ్రప్రదేశ్ మెడికల్ కౌన్సిల్ (తిశిలీది)–2026 ఎన్నికల్లో పాల్గొననున్నారు.

ఈ ఎన్నికల ద్వారా మొత్తం 13 మంది సభ్యులను ఎన్నుకోనున్నారు. 84 మంది అభ్యర్థులు బరిలో ఉన్నారు

ఈ ఎన్నికల కోసం ప్రభుత్వ వెబ్‌సైట్ ఏపీఎంసీ ద్వారా ఫిబ్రవరి 9, 2026 న ఉదయం 8.00 గంటల నుండి సాయంత్రం 5.00 గంటల వరకు ఆన్‌లైన్ విధానంలో ఓటింగ్ నిర్వహించనున్నట్లు అధికారులు తెలిపారు.

ఓట్ల లెక్కింపు మరియు ఫలితాల ప్రకటన ఫిబ్రవరి 10, 2026 న ఉదయం 11.00 గంటల నుండి నిర్వహించబడుతుంది. ఈ కార్యక్రమానికి అన్ని పోటీ అభ్యర్థులు, ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులను హాజరుకావాలని ఆహ్వానించారు.

అర్హత గల నమోదిత వైద్యులు అందరూ నిర్ణీత సమయంలో తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని అధికారులు విజ్ఞప్తి చేశారు.

# తిరుమల సమాచారం

## ధ్వజారోహణంతో శాస్త్రోక్తంగా ఆరంభమైన కపిలేశ్వరుని బ్రహ్మోత్సవాలు

**తిరుమల,పిబ్రవరి 8ప్రభాతవార్తప్రతినిధి:** టిటిడికి అనుబంధంగా ఉన్న తిరుపతిలోని ప్రముఖ శైవాలయం కపిలేశ్వరుని ఆలయంలో వార్షిక బ్రహ్మోత్సవాలు ఆదివారం ఉదయం ధ్వజారోహణంతో వైభవంగా ప్రారంభ మయ్యాయి. అర్చకుల వేదమంత్రోచ్చరణలు, శంఖనాదాలు, శివనామస్మరణ మధ్య ధ్వజారోహణ ఘట్టం శాస్త్రోక్తంగా జరిగింది. పంచమూర్తులైన సోమ స్కంధమూర్తి, కామాక్షి అమ్మవారు, వినాయక స్వామి, చండీకేశ్వరస్వామి, వల్లిదేవసేనసమేత



సుబ్రమణ్యస్వామి ఉత్సవమూర్తుల సమక్షంలో మకర లగ్నంలో నందిచిత్రంతో కూడిన ధ్వజపటం ఉదయస్వామిగురుకుల్ అధిరోహింపజేశారు. టిటిడి ఇఒ ముద్దాడ రవిచంద్ర, జెఇఒ వీరబ్రహ్మం, సివిఎస్ఒ మురళీకృష్ణ, ఆలయ ప్రత్యేక అధికారి ఫణికుమార్‌నాయుడు, ఆలయ సూపరిండెంటెంట్ కెవి చంద్రశేఖర్, ఆలయ అర్చకులు పాల్గొన్నారు. బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఈనెల 15న ఆదివారం మహాశివరాత్రి పర్వదినం విశేషంగా జరుగుతుంది. 16న సాయంత్రం కల్యాణోత్సవం, చివరగా 17న మంగళవారం ఉదయం త్రిశూలస్నానంతో ,రాత్రి ధ్వజావరోహణంతో ముగుస్తాయి. ఆలయంలో భక్తులకు సౌకర్యాలు, ఏర్పాట్లపై ఇఒ రవిచంద్ర ఆరా తీశారు.

## స్వామివారి ఆశీస్సులతో మంచి జరగాలి: న్యాయమూర్తులు


**తిరుమల,ఫిబ్రవరి 8ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో అందరికీ మంచి జరగాలని స్వామివారిని హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ శేఖర్ ప్రార్థించారు. ఆదివారం ఉదయం విఐపి బ్రేక్‌లోకుటుంబంతో కలసి ఆలయం లోనికి చేరుకున్నారు. వేంకటేశ్వర స్వామిని దర్శించుకున్నారు. టిటిడి ఆలయ అధికారులు దర్శనం చేయించి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.



## శ్రీవారికి అపవిత్రత జరిగితే పోరాటం చేస్తాం

**- టిటిడి నిధులు ధర్మంకోసం వినియోగించాలి - బిజెపి చీఫ్ మాధవ్**

**తిరుమల,ఫిబ్రవరి 8ప్రభాతవార్తప్రతినిధి:** హిందువుల ఆరాధ్యదైవం తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామికి అపవిత్రత కలిగించాలని చూస్తే ఊరుకునేది లేదని, దానిపై పోరాటం సాగిస్తామని బిజెపి ఏపి అధ్యక్షుడు పివిఎన్ మాధవ్ పేర్కొన్నారు. దేవుని కైంకర్యాలు, పూజా కార్యక్రమాలు ఆగమోక్తంగానే జరగాలని, అదే కూటమి ప్రభుత్వం పరిపాలన అని అన్నారు.టిటిడి నిధులు ధర్మం కోసం వినియోగించాలని, వేరే ఇతర



కార్యక్రమాలకు వ్యయం చేయొద్దని ఆయన హితవు పలికారు. శ్రీవారికి అపచారం జరిగితే చూస్తూ ఊరుకోబోమని తేల్చిచెప్పారు.ఆదివారం ఉదయం తిరుమలకు వచ్చిన పివిఎన్ మాధవ్ ఉదయం విఐపి బ్రేక్ దర్శనాల సమయంలో ఆలయంలోనికి చేరుకున్నారు. టిటిడి ఆలయ అధికారులు స్వాగతం పలికి స్వామివారి దర్శనం చేయించారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. ఆలయ అధికారులు శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## వేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో అందరికీ శుభాలు కలగాలి

**తిరుమల,ఫిబ్రవరి 8ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో ప్రజలందరికీ శుభాలు కలగాలని విశ్రాంత డిజిపి ఆర్‌పి ఠాకూర్ కాంక్షించారు. విఐపి బ్రేక్‌లో ఆదివారం ఉదయం ఆలయం లోనికి చేరుకున్నారు. ఆలయ అధికారులు దర్శనం చేయించారు. స్వామి వారి తీర్థప్రసాదాలు అందజేశారు.



## పటిష్టంగా తెప్పల నిర్మాణం

**- పనులను పరిశీలించిన అదనపు ఇఒ చౌదరి**

**తిరుమల,ఫిబ్రవరి 8ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల దేవుని సాలకట్ల తెప్పోత్సవాలకు సిద్ధమవుతున్న తెప్పను ఆదివారం ఉదయం టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్య చౌదరి, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం పరిశీలించారు. తెప్పను పటిష్టంగా ఏర్పాటు చేయాలని, ఇందుకు ఇంజనీరింగ్ అధికారులు భక్తితో పనిచేయాలన్నారు. ఆదివారం ఉదయం పుష్కరిణిలో సిద్ధమవుతున్న తెప్పను



పరిశీలించిన సూచనలు చేశారు.ఈనెల 26వతేదీ నుండి ఐదురోజులు వైభవంగా తెప్పోత్సవాలు జరగనున్నాయి. ప్రత్యేకంగా టిటిడి ఇంజనీరింగ్ అధికారులు, నీటివిభాగం అధికారులు బలమైన తండ్లుతో తెప్పను తీర్చిదిద్దుతున్నారు. ఈనెల 26వతేదీ గురువారం సాయంత్రం నుండి మార్చి 2వతేదీ సోమవాంర వరకు ఐదురోజులపాటు ఉత్సవాలు నిర్వహిస్తారు.ఈ తెప్పోత్సవాలు ప్రతిరోజూ రాత్రి 7గంటల నుండి 8గంటల వరకు ఆలయ పుష్కరిణిలో వేడుకగా నిర్వహిస్తారు. తెప్పోత్సవాల్లో తొలిరోజు సాయంత్రం సీతాలక్ష్మణ ఆంజనేయస్వామి సమేత శ్రీరామచంద్రమూర్తిగా తెప్పలపై పుష్కరిణిలో మూడుచుట్లు తిరిగి భక్తులకు అభయమిస్తారు.

## రాష్ట్ర అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది :మంత్రి జనార్ధన్‌రెడ్డి

**తిరుమల,పిబ్రవరి 8ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని ,కలియుగప్రత్యక్షదైవం తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామి ఆశీర్వాదంతో ప్రజలకు మరింత సేవచేసే శక్తిని ఇవ్వాలని వేడుకున్నట్లు రాష్ట్రమంత్రి జనార్ధనరెడ్డి తెలిపారు. ప్రజల సంక్షేమం, రాష్ట్ర సమగ్రాభివృద్ధి కోసం స్వామివారిని ప్రార్థించినట్లు మంత్రి తెలిపారు. కూటమి ప్రభుత్వంలో సిఎం చంద్రబాబునాయుడు నాయకత్వంలో ప్రజలంతా



సుఖసంతోషాలతో, సుభిక్షంగా ఉండాలని స్వామివారిని వేడుకున్నట్లు చెప్పారు. ఆదివారం ఉదయం కుటుంబసభ్యులతో కలసి ఆలయంవద్దకు విచ్చేసిన మంత్రికి ఆలయ అధికారులు స్వాగతం పలికారు. ఆలయంలోపల శ్రీవారిని దర్శించుకున్న మంత్రి కుటుంబసభ్యులకు వేదాశీర్వచనం చేసి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## కల్యాణవేదికలో పురోహిత సంఘం ప్రత్యేక పూజలు - సేవలకు ఫీజులు నిర్ణయం

**తిరుమల,ఫిబ్రవరి 8ప్రభాతవార్తప్రతినిధి:** నిత్యకల్యాణంపచ్చతోరణంగా విరాజిల్లుతున్న తిరుమల కొండపై సామాన్యభక్తులకు అవసరమైన అన్ని సేవలు పాపవినాశనం మార్గంలోని కల్యాణవేదికలో టిటిడి అందుబాటులో ఉంచింది. పురోహిత సంఘం ఆధ్వర్యంలో భక్తులు ,గృహస్థులకు అవసరమైన వివిధ సాంప్రదాయ పూజ కార్యక్రమాలను నిర్ధేశిత రుసుంతో నిర్వహిస్తున్నారు.

సేవలకు ఫీజులు

**ఉపనయనం, సత్య నారాయణవ్రతానికి 300 రూపాయలు, కేశఖండన, నామకరణం, అన్నప్రాసన, అక్షరాభ్యాసం, వాహన పూజలకు 200 రూపాయలు.**

**ENDOWMENTS DEPARTMENT**

**SRI KRISHNALAYAM & SRI KODANDA RAMA SWAMY TEMPLE**

**Gokula Nagar, Proddatur (T&M), YSR Kadapa District**

**e-Procurement Tender**

**NIT.No.P/COE/52/2026,** **Dt:07-01-2026**

e-Tenders are invited through the e-Procurement portal for Reconstruction of Temple. Interested bidders may visit the official website www.apeprocurement.gov.in for detailed information, eligibility criteria, and submission guidelines.

***EXECUTIVE OFFICER***

వార్త


ఓ మర్రిగింజ మహావృక్షమైనట్లే, చిత్తశుద్ధితో చేసే చిన్న సత్కార్యం మహా ఫలితాలనిస్తుంది.

-కె. స్టాన్‌స్లావిస్కి

# ఆత్మాహుతి దాడులకు అంతమెప్పుడు?


దాయాదులు తగవులాడుకుంటుంటే పరాయి వాళ్లూ పక్కలో బల్లెంలా తయారౌతారన్నది పాకిస్థాన్ విషయంలో అక్షరాలా నిజమైంది. ఏనాటి నుంచో ప్రత్యేకదేశంగా విడిపోయి తమ పాలన తామే చేసుకుంటామని డిమాండ్ చేస్తున్న బలూచిస్థాన్ లిబరేషన్ ఆర్మీ తమకు ప్రత్యేక 'స్వతంత్ర బలూచిస్థాన్ కావాలన్న డిమాండ్‌తో నిరంతరం పాక్ సైనికులపై దాడులకు తెగబడుతోంది. పాకిస్థాన్‌లో ఆత్మాహుతి దాడులంటే మామూలుగా జరిగేవేననే అభిప్రాయం బలపడుతోంది. ఈదాడుల్లో పెద్దఎత్తున సైనికులు ప్రాణత్యాగం చేయాల్సివస్తోంది. రాజధాని ఇస్లామాబాద్ శివార్లలో ఉన్న షియా మసీదులో శుక్రవారం ప్రార్థనల సందర్భంగా అత్యంత శక్తివంతమైన పేలుడు సంభవించింది. ఈ ఘటనలో 69మందికిపైగా దుర్మరణంచెందగా 169 మందికిపైగా క్షతగాత్రులయ్యారు. షెహబాద్ టౌనన ఏరియా టేర్లాయి ఇమామ్ బారగాహ్ వద్ద ఈ పేలుడుకు దుండగులు ఓపక్కా ప్రణాళిక ప్రకారంఏర్పాటుచేశారు. షియా ప్రార్థనా మందిరం ప్రధాన ద్వారంవద్ద ఆత్మాహుతి దాడిలో మృతుల సంఖ్య భారీగానే ఉంది. ఈ దుర్ఘటన జరిగిన వెంటనే పాకిస్థాన్ ప్రభుత్వం ఇస్లామాబాద్‌లో అత్యయిక స్థితిని విధించింది. పేలుడు తీవ్రతలో చాలా మంది కాళ్లూచేతులూ తెగిపడ్డాయి. ఆ ప్రాంతమంతా క్షతగాత్రుల, బంధుమిత్రుల ఆర్తనాదాలతో నిండిపోయింది. మృతుల్లో ఇస్లామాబాద్ పోలీసు ఇన్‌స్పెక్టర్ జనరల్ సోదరుడు, మరోబంధువు కూడా ఉన్నారు. ఆత్మాహుతి బాంబర్‌గా ఒక విదేశీయుడని తేలింది. అతను ఫిత్నా అల్ ఖ్వారాజీ లియాస్ తెహ్రీక్ -ఇ- తాలిబన్ పాకిస్థాన్ (టిటిపి) సభ్యుడని గుర్తించారు. కాగా ఆ సంస్థ మాత్రం ఈ దాడితో తమకేమీ సంబంధం లేదని ప్రకటించింది. ఇలాంటి దుర్ఘటనలు జరిగినప్పుడు వాటికి బాధ్యులైన వారు బహిరంగంగానే ప్రకటించుకుని తమ సంస్థ ఉనికిని కాపాడే ప్రయత్నం చేస్తుంటారు. పాక్ గత కొంతకాలంగా ఎన్నో ఆత్మాహుతి దాడులను ఎదుర్కొంటోంది. గత ఆరు నెలలలో ఇది రెండవఆత్మాహుతి దాడి. గత యేడాది నవంబరు నెలలో ఒకతను ఇస్లామాబాద్ కోర్టు కాంప్లెక్స్‌లో తనకారులో తనను తాను పేల్చేసుకోగలిగాడు. ఆ విషాద ఘటన నుంచి పాకిస్థాన్ ఇంకా తేరకోలేదు. ఈ ఘటనలో కనీసం 12 మంది దుర్మరణం పాలయ్యారు. అంతక్రితం 2008 సెప్టెంబరు నెలలో ఇస్లామాబాద్‌లోని మారియట్ హోటల్‌లో జరిగిన ఆత్మాహుతి దాడిలో 63 మందిచనిపోయారు. ఇలా ఏ ఆత్మాహుతి దాడి జరిగినా ఎక్కువ మందే బలైపోతున్నారు. తాజా సంఘటనకు ఎన్నుకున్న లక్ష్యంమేరకు ఆత్మాహుతి బాంబర్ తొలుత కాల్పులకు తెగబడి తర్వాత తనను ప్రవేశ ద్వారం వద్ద సెక్యూరిటీ గార్డులు అడ్డగించడంతో వెంటనే తనను తాను పేల్చేసుకున్నాడు. పేలుడు తీవ్రతకు ప్రవేశద్వారం ధ్వంసమైంది. సమీప భవనాలు కిటికీలు విధ్వంసమయ్యాయి. చుట్టూ చిన్నాభిన్నమైనమృతదేహాలు చెల్లాచెదురయ్యాయి. ఘటన నేపథ్యంలో ఇస్లామాబాద్‌లోని అన్ని ఆస్పత్రులలో మెడికల్ ఎమర్జెన్సీ ప్రకటించారు. ఎక్కడా వైద్యసేవలకు సెలవు ప్రకటించేందుకు వీల్లేకుండా ఈఉత్తర్వుల కారణంగా వైద్య సేవలు యుద్ధప్రాతిపదికన అందుతాయి. క్షతగాత్రులందరూ పాకిస్థాన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్(పిమ్స్)తోపాటు ఇతర ఆసుపత్రులలో కూడా చికిత్స పొందుతున్నారు. ఒకపక్క పాకిస్థాన్ నిన్నమొన్నటి భారత్‌తోయుద్ధానికి ముందు నుంచి బలూచిస్థాన్ లిబరేషన్ ఆర్మీతో విభేధాలు కొని తెచ్చుకుంది. పైగా ఎన్నో ఆర్థిక ఇబ్బందుల్లో ఉంది. పాక్ ప్రజలు ఇతర దేశాలకు బిచ్చగాళ్లుగా మారేందుకైనా సిద్ధపడి వలసవెళ్లిపోతున్నారు. ఆర్థిక అనిశ్చితితో కొట్టుమిట్టాడుతున్న పాక్ ఇప్పటికీ భారత్ సంగతి తేల్చేస్తామంటూ బీరాలు పలుకుతోంది. వాస్తవంలో పడేందుకు పాక్ ఏ మాత్రం ప్రయత్నించడం లేదు. మరోపక్క బలూచిస్థాన్ విషయంలో కూడా పాక్‌స్థిరమైన నిర్ణయం తీసుకోలేకపోతోంది. ఎడాపెడా వైరాన్ని పెట్టుకుని లేనిదర్జానువెళ్లబెడుతోంది. భారత్‌లో వైరంలో తోకముడిచిన పాకిస్థాన్ సింధు నదీజలాల విషయంలో కూడాసయోధ్య సాధించలేకపోయింది. స్వతంత్ర బలూచిస్థాన్ ఉద్యమ వాదులు ఆ మధ్య భారత్,పాక్ మధ్యపోరు సమయంలో బలూచిస్థాన్‌ను స్వతంత్ర దేశంగా ప్రకటించుకోగా పాక్ కత్తికట్టింది అంతే తప్పవారితో సయోధ్యకు ప్రయత్నించకపోగాసవాల్ విసిరింది. పాక్ ఆర్మీజనరల్ మునీర్ తన పదవీ ప్రాపకం కోసం అమెరికాతో స్నేహహస్తం అందించారు తీసుకున్నారు తప్ప అంతర్యుద్ధం రాకుండా చూసుకోలేకపోయారు. పాక్ ఆర్థిక పరిస్థితి ఏస్థాయికి దిగజారిందంటేపాకిస్థాన్‌లో జనం మ్యాన్‌హోల్స్ మూత లు అమ్ముకుని బతికేస్తున్న వైనం. 30 కిలోల వరకు బరువుండే మ్యాన్‌హోల్స్ మూతల్ని స్క్రాప్ షాపుల్లో అమ్మేసుకుంటున్నారు. అంతటి దైన్యస్థితి వారిది. అందుకే మింగమెతుకు లేదు మీసాలకు సంపెంగ నూనె చందాన పాకిస్థానీయులు సొంతదేశంలో కాలక్షేపం చేయడం విశేషం. పాలకుల అవ్యవస్థను సరిదిద్దగలిగే దేశభక్తులు లేకపోవడంవల్లనే ఆదేశపరిపాలనకు చీడపట్టింది. దాన్నుండి బయటపడాలంటే ఆర్థిక పరిస్థితి మెరుగుపరుచుకోవడం, అంతర్గత సమస్యల పరిష్కారం కోసం కృషి చేయడమొక్కటే మార్గం. అప్పుడే అసంతృప్తిదారుల ఆత్మాహుతిదాడుల నుంచి గట్టెక్కగలుగుతుంది. ఉజ్బెకిస్థాన్ అధ్యక్షుడు షవ్కత్ మిర్జియోయెవ్ పాక్‌లో పర్యటిస్తున్న సందర్భంలోనే ఇలా ఆత్మాహుతి దాడులు జరగడంతో అసలు ఆత్మాహుతి దాడి లక్ష్యం ఎవరై ఉంటారనే అనుమానం వ్యక్తమౌతోంది.

అధికారంలో ఉన్న వారికి చదవడానికి తీరిక ఉండదు. అయితే చదవడానికి తీరిక లేనివారు అధికారానికి అనర్హులు.



ఆస్కార్‌వైల్డ్

అతి సామాన్యమైన జీవితం గడపడానికి ఆసక్తి, అధికమైన ఆలోచనా శక్తి గొప్పవారి జీవిత సూత్రాలు.



వి. జాన్సన్

# ప్రజావాక్కు



## కల్తీపై చర్యలు చేపట్టాలి

నగర, పట్టణ కూడళ్లలో ఇంకా రోడ్డు వెంబడి అమ్మే చిరుతిండ్లు, టిఫిన్లు, మిఠాయిలు, హాలీం తదితర ఆహార పదార్థాలనాణ్యతపై సర్వత్రాచర్చ జరుగుతోంది. ఆహార పదార్థాల తయారీ కోసం వాడే నూనెలు, రంగు రుచి కోసం కలిపే ప్రమాదకర మిశ్రమాలపై ప్రభుత్వాలు తగు చర్యలు తీసుకోకపోవటంవల్ల ప్రజలు అనారోగ్యాల పాలవుతున్నారు. కేంద్రంతెలిపిన గణాంకాల ప్రకారం మనదేశంలో దాదాపు ఇరవైలక్షల వరకు రోడ్డు వెంబడి అమ్మే తోపుడు బండ్లు, చిన్న చిన్న కొట్లు ఉన్నట్లు అంచనా! వీరు చేసే ఆహారవ్యాపారం తక్కువేం ఉండదు. ప్రజలకు చట్టాలపై అవగాహన లేకపోటంవల్ల ఈచిరువ్యాపారులను ప్రశ్నించలేకపోతున్నారు. స్ట్రీట్ ఫుడ్ వ్యాపారులు తప్పకుండా ఆహార నాణ్యతను పాటించాలి.

- కప్పగంతు వెంకట రమణమూర్తి, సికింద్రాబాద్

## ప్రాణం తీసిన పదవీ వ్యామోహం

తెలంగాణా రాష్ట్రంలోపురఎన్నికలపోటీలో పాల్గొనే వారికి ఇద్దరు పిల్లలు మాత్రమే కలిగి ఉండాలనే రూలుందట. చాలామందికి ఈ సంగతితెలియదేమో. ఓప్రబుద్ధుడు తన మూడవ సంతానమైన ఆరేళ్ల కూతుర్ని ఓ నీటి ప్రవాహంలోకి విసరి, పోటీకి అర్హతసంపాదించాననుకున్నాడు. కాని పాపను చంపినందుకు కటకటాల పాలయ్యాడు. పదవీ వ్యామోహం ఎంతఘాతుకానికి అయినా తెగిస్తుందనేందుకు ఈ ఘటన ఓ ప్రత్యక్ష సాక్ష్యం. ప్రపంచ చరిత్రలో ఇవి కొత్తమీ కావని ఆనాడే నిర్ధారణ అయింది. పూర్వం మహారాజులను పదవి కోసం కన్నబిడ్డలనే కడతేర్చిన కథలు చరిత్రలో కోకొల్లలుగా కనిపిస్తాయి.

- ఎన్. రామలక్ష్మి, సికింద్రాబాద్

## హైడ్రాను ఏర్పాటు చేయాలి

తెలంగాణ రాష్ట్రంలోని ప్రతిమండలకేంద్రాలలో ప్రభుత్వ ఆర్థిక సహకారంతో ఏర్పాటు చేసినఎస్సి, ఎస్టీ, వికలాంగులకు ఉన్న ఇండ్లస్థలాలు కబ్జాలు చేస్తున్నారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన ప్రభుత్వ కాలనీలలో రెవిన్యూ రికార్డుల ప్రకారం ఇండ్లస్థలాలు ఆక్రమించి మరుగుదొడ్లు, స్నానపు గదులను నిర్మించిన వారిపై చట్ట ప్రకారం చర్య తీసుకోగలరు. తెలంగాణ ప్రభుత్వం మండల కేంద్రాలలో కూడా హైడ్రా ఏర్పాటు చేయాలి.

- ఈదునూరి వెంకటేశ్వర్లు, నెక్కొండ

## తగ్గిన సుంకాలు

అమెరికా ప్రభుత్వం భారతీయ దిగుమతులపై సుంకాలను 25 శాతం నుండి 18 శాతానికి తగ్గించడం భారత ఆర్థిక వ్యవస్థకు లభించిన గొప్పఊరట. డొనాల్డ్ ట్రంప్ తీసుకున్న ఈ నిర్ణయం వెలువడిన వెంటనే అటు భారతీయ, ఇటుఅమెరికా స్టాక్ మార్కెట్లు భారీలాభాలను ఆర్జించాయి. పెట్టుబడిదారులలో పెరిగిన విశ్వాసానికి ఇది నిదర్శనం. రష్యానుండి చమురు కొనుగోళ్లను నియంత్రించాలనే షరతులు, అమెరికా మార్కెట్లో భారతదేశం 500 బిలియన్ డాలర్ల పెట్టుబడి పెట్టాలనే ప్రతిపాదనలు ఈ ఒప్పందంలో భాగంగా ఉన్నాయి. భారతదేశం ఐరోపా సమాజంతో స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం కుదుర్చుకున్న కొద్ది రోజుల్లోనే వాషింగ్టన్ తన వైఖరిని మార్చుకోవడంవిశేషం. ఇది అంతర్జాతీయ స్థాయిలో భారతదేశం సాధించిన దౌత్య విజయం. దీనిని కేవలంరాజకీయ కోణంలోలొంగుబాటుగా అభివర్ణించడం ఆర్థిక వాస్తవాలకు విరుద్ధం. ఈ సుంకాల తగ్గింపు వల్ల ఆక్వాకల్చర్ వంటి రంగాలు ఎగుమతిదారులు తమపై ఉన్న ఆర్థిక ఒత్తిడి నుండి విముక్తి పొందుతారు.

- సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

## సమన్యాయం అవసరం

మణిపూర్‌లో ముఖ్యమంత్రిమార్పిడి తరవాతఅయిన ఆ రాష్ట్రం కోలుకోవాలని ఆశించడంలో తప్పులేదు. అయితే ఇంతకు ముందు ముఖ్యమంత్రిగా చేసిన భీరెన్‌సింగ్ మయితీ తెగకు సంబంధించినవాడు అయ్యి కుకీలకు నాగలకు ఇతర మైనారిటీ జాతులకు విశ్వాసం కల్పించడంలో విఫలమయ్యారు. అయితే ఇప్పుడు ఉపముఖ్యమంత్రులుగా నియమించబడిన ఇద్దరితోనే ఆ జాతుల కోపం చల్లరుతధా అంటే అది ఇక్కడితో ఆగకూడదు. విద్య, ఆరోగ్యం, ఉద్యోగాలలో కూడా మయితీలతో సమానంగా హక్కులు అధికారాలు దక్కాల్సిందే. ఎక్కడ అన్యాయం జరుగుతుందో అక్కడ ఏదో ఒక రూపంలో తిరుగుబాటు వస్తుంది.

- భారత అవినాష్, జనగామ

## రోడ్డు ప్రమాదాలను నివారించాలి

తెలుగు రాష్ట్రాల ప్రభుత్వాలు ప్రయాణికులరక్షణకై చొరవ తీసుకుని ప్రభుత్వ, ప్రైవేటువాహనాలను నిరంతరము పర్యవేకిస్తూ నిబంధనలకు వ్యతిరేకంగాఉన్నవాహనాలపై చర్యలు తీసుకుని ఫిట్నెస్ లేని వాహనాలు రోడ్లపైకి రాకుండా చూడాలి. ప్రభుత్వాలు రోడ్డుప్రమాదాలు పునరావృతం కాకుండా అధికారులు అప్రమత్తమై ఎప్పటికప్పుడు తనిఖీలు చేపటాలి. ట్రాఫిక్ నియమనిబంధనలను అతిక్రమిస్తున్న వారిని కఠినంగా శిక్షించాలి.

- కె.రామకృష్ణ, నల్గొండజిల్లా

మనవి

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# క్రికెట్‌కు రాజకీయ నీడలెందుకు?

**దురదృష్టవశాత్తు ఈ రాజకీయ ప్రహసనంలో క్రికెట్ క్రీడ ఇరుక్కోవటం క్రికెట్ ఆటను అభిమానించే చాలా మందికి ప్రపంచవ్యాప్తంగా బాధను కలిగిస్తున్నది. ఇంతవరకు పాకిస్థాన్ ఇండియాల మధ్య ఎన్నిసమస్యలు, చిన్నపాటి అలజడులూ సరిహద్దుల దగ్గర యుద్ధాలు జరిగినా క్రికెట్ ఆటను రెండు దేశాలూ అమితంగా ప్రేమించటం వల్లరెండు దేశాల మధ్య ఆట ఆగిపోవటం చాలా అరుదుగా జరిగిఉండవచ్చు. కానీ క్రికెట్ ఆటనూ స్పోర్ట్స్‌మన్ షిప్‌నూ ఎన్నడూ ఈవిధంగా దెబ్బతీయలేదు. అందుకనే క్రికెట్ ఆటను సమస్యగా మార్చి రాజకీయ పణంగా దేశాలు పెట్టకూడదని క్రికెట్ అభిమానులు కోరుతున్నారు. క్రీడలను, రాజకీయాలను దేశాలు విడదీసి చూసినప్పుడే రాజకీయాల్లోకూడా స్పోర్ట్స్‌మన్ స్పిరిట్ క్రమేపీ విస్తరించే అవకాశం ఉంది.**



రావులపాటి సీతారాం రావు

క్రికెట్ ఆట దేశాలను కలిపేఆటగా కొన్నేళ్ల క్రిందట వరల్డ్ కప్ జ్వరం ఇంగ్లండు నుంచి అందర్నీఆవహించినప్పుడు కపిల్‌దేవ్‌లు, శ్రీకాంత్‌లూ సచిన టెండూల్కర్, మహేందర్ అమర్‌నాథ్‌లూ రోజర్ చిన్నీలు పుట్టుకొచ్చి చివరకు వరల్డ్ కప్‌ను గెలవటమే కాకుండా ప్రపంచమంతటాజేజేలు సాధించారు. ప్రస్తుతం సీన్ రివర్స్ కాలేదు కానీ అన్ని వ్యవస్థలలో సోకినట్లే ఈ ఆటలో కూడా రాజకీయం పురుగుగా సోకి లేనిపోని కక్షలకూ, కార్పణ్యాలకు దారి తీస్తున్నది. కొన్ని దేశాలు ఆటల్లో గానీ, రాజకీయాల్లో గానీ విలువలకు కట్టుబడి ఉంటాయి! మరికొన్ని దేశాలు విలువలను హతమార్చేందుకే కట్టుబడి ఉంటాయి. అలాంటి దేశాలు చాలా కొద్ది సంఖ్యలోనే ఉన్నాయి కానీ, చుక్క విషం చాలు కడివెడు పాలను విషంగా మార్చటానికి అన్నట్లు పాకిస్థాన్ దేశంలోని రాజకీయ నాయకులు చాలు ఏదైనా రాజకీయం చేసి విషజ్వాలలు ఎల్లెడెల్లా వ్యాపింపచేయడానికి అన్న తీరుగా ప్రస్తుత క్రికెట్ ఆట పరిస్థితులలో అల్లకల్లోలం సృష్టించే వైఖరిని తీసుకోవటం అత్యంత గర్హనీయం, దురదృష్టకరంగా మారింది. సరిహద్దు తగాదాలను క్రికెట్ తగాదాలుగా మారే విధంగా పాకిస్థాన్ ప్రవర్తిస్తుండటంవల్ల మొత్తం క్రికెట్ ఆటకే ప్రమాదం వాటిల్లే పరిస్థితులు ఏర్పడుతున్నాయి. ఐసిసి ట్వెంటీ ట్వెంటీ వరల్డ్ కప్‌లో ఫిబ్రవరి 15నాడు కొలంబోలో ఇండియాతో జరిగే మ్యాచ్‌లో పాకిస్థాన్ ఆడననిమొండి కేయడంతో క్రికెట్ అభిమానులు ఆశ్చర్యంతో ఇది నిజమా అన్నట్లుగా నమ్మలేకపోతున్నారు. ఇంతవరకూ స్పోర్ట్స్‌ను ప్రపంచవ్యాప్తంగా అభిమానించే వారేగాని, దెబ్బతీయడానికి ప్రయత్నించిన వారు దాదాపు లేరు అనే చెప్పొచ్చు. పాకిస్థాన్ వింత వైఖరికి కారణం ఒకప్పుడు తన చేత నానా అవస్థలు పడి విడిపోయిన బంగ్లాదేశ్, రాజకీయ కారణాల వల్ల ఇండియాతో ఆడటానికి 'న్యూట్రల్ వెన్యూ' కావాలని లేకపోతే ఆడనని చెప్పటంతో ఛాంపియన్ షిప్ నుంచి తొలగించటాన్ని నెపంగా చూపి, తనూ ఇండియాతో కొలంబోలో ఆడనని భీష్మించింది. పాకిస్థాన్‌కు న్యూట్రల్ వెన్యూ శ్రీలంకలో ఇచ్చినట్లయితే అదే విధంగా బంగ్లాదేశ్‌కు ఇవ్వాల్సి వచ్చేది. నిజానికి పాకిస్థాన్ ఆడాల్సిన ప్రదేశాలు చాలా రోజుల ముందే నిర్ణయించటం జరిగింది. అకస్మాత్తుగా ఆడాల్సిన ప్రదేశాన్ని మార్చాలని కోరటం అదీ ప్రిలిమినరీ గేమ్స్‌ను ఇండియా కాకుండా అవతల ప్రదేశాలు ఆటస్థలాలుగా నిర్ణయించాలనటం చాలా ఇబ్బంది కలిగించేవిషయం. మొత్తం షెడ్యూల్ కకావికలు అయ్యేది. బంగ్లాదేశ్ ఆటగాడు ముస్తాఫీర్ రెహ్మాన్‌ను కోల్‌కతా నైట్ రైడర్స్‌ను స్క్వాడ్ నుంచి తొలగించటంతో దానికి ప్రతిగా బంగ్లాదేశ్ ప్రభుత్వం ఛాంపియన్ షిప్‌కే ఎసరు పెట్టే ప్రయత్నం ఈ చర్యద్వారా చేసినట్లు విశ్లేషకులు భావిస్తున్నారు. అయితే పాకిస్థాన్ కావాలనే తమ టీం ఇండియాతో శ్రీలంకలోఆడదని, బంగ్లా



దేశ్‌తో సంబంధాలు బాగా పునరుద్ధరించుకోవటం కోసం ఈ ఎత్తుగడ పన్నినట్లు క్రికెట్ వర్గాలు భావిస్తున్నాయి. నిజానికి బంగ్లాదేశ్ సెక్యూరిటీ కారణాలు చూపించి ఇంటర్ నేషనల్ క్రికెట్ కౌన్సిల్ (ఐసిసి)ని ముందుఆడాల్సిన నాలుగు మ్యాచ్‌లను ఇండియా నుంచి దూరంగా షిఫ్ట్ చేయాలని కోరింది. ఐసిసి అంగీకరించలేదు. స్కాట్లండ్‌ను బంగ్లాదేశ్ స్థానంలో గ్రూప్ సిలో చేర్చింది. దీనికి పాకిస్థాన్ అంతగా స్పందించాల్సిన అవసరం లేనేలేదు. కేవలం ఇష్యూను సృష్టించి ఛాంపియన్ షిప్ గేమ్స్ పరిస్థితిని అతలాకుతలం చేయాలని ప్రయత్నించింది. బంగ్లాదేశ్ పూర్వ ప్రధాని షేక్ హాసీనా ఇండియాలో తలదాచుకోవటం, మరో ప్రభుత్వం అధికారం చేపట్టటంతో క్రికెట్ సమస్యను పెద్దది చేసి బంగ్లాదేశ్‌ను మచ్చిక చేసుకొనే వ్యూహంలో ఒక భాగంగా పాకిస్థాన్ ఈ విధమైన ఎత్తుగడ వేసిందని అనుకోక తప్పదు. 'ఇస్లామిక్ బ్రదర్ హుడ్'ను సెంటిమెంట్‌గా వాడే ప్రయత్నంలో ఒక భాగమని మరికొందరు విశ్లేషకులు భావిస్తున్నారు. అయితే బెంగాలీ గౌరవం నిలబెట్టుకోవాలి అప్పటి ఈస్ట్ బెంగాల్ పాకిస్థాన్‌తో పోరాడిన విషయంతేలిగ్గా తీసుకోటానికివీల్లేదు. పాకిస్థాన్ అనుకున్నంత మాత్రాన, బంగ్లా ప్రజలు అంత తేలికగా పాక్ చేసిన పాతగాయాలను మర్చిపోలేరు. ప్రస్తుతం ఈ ఛాంపియన్ షిప్ క్రికెట్ ఆట మూడు సరిహద్దు దేశాల మధ్య ఇండియా, బంగ్లాదేశ్ పాకిస్థాన్ పెద్ద సమస్యగా మారింది. రాజకీయ నాయకులు తమ అవసరానికి క్రీడారంగాన్ని కూడా రాజకీయాల్లోకి జొప్పించి రణరంగంగా మార్చగల సమర్థులని ఈ సంఘటన నిరూపిస్తున్నది. త్వరలోనే బంగ్లాదేశ్ ఎన్నికలు జరగబోతున్నాయి. పూర్వప్రధాన మంత్రులు, వారి పార్టీలు బలాబలాలు తేల్చుకోటానికి సిద్ధపడుతున్న ఈ తరుణంలో క్రీడా సమస్య ఎన్నికలను ఏ విధంగా ప్రభావితం చేస్తుందో చూడాలి! షేక్‌హాసీనా దేశం వదిలి వచ్చినా, ఆమె మీద ఎన్నో కేసులు పెట్టి ప్రస్తుత ప్రభుత్వం వేధిస్తున్నా ఆమెపార్టీ రాజకీయ బలంతో ఎన్నికల కోసం సిద్ధపడుతున్నదని వార్తలు వస్తున్న నేపథ్యంలో కావాలనే పాకిస్థాన్ టీ20 ఛాంపియన్ షిప్‌ను ఎన్నికలలో పెద్ద సమస్యగా మార్చి ప్రభావితం చేయాలని చూస్తున్నది. బంగ్లాదేశ్ ప్రభుత్వం కూడా తెలిసో తెలియకో, పాకిస్థాన్ వలలో పడినట్లు కొందరు రాజకీయ పండితులు అభిప్రాయపడుతున్నారు. ఎన్నికలు దగ్గర్లో లేనట్లయితే, బంగ్లాదేశ్, పాకిస్థాన్ ఈ సమస్యను సృష్టించేవి కావని కూడా వ్యాఖ్యానిస్తున్నారు. దురదృష్టవశాత్తు ఈ రాజకీయ ప్రహసనంలో క్రికెట్ క్రీడ ఇరుక్కోవటం క్రికెట్ ఆటను అభిమానించే చాలా మందికి ప్రపంచవ్యాప్తంగా బాధను కలిగిస్తున్నది. ఇంతవరకు పాకిస్థాన్ ఇండియాల మధ్య ఎన్ని సమస్యలు, చిన్న పాటి అలజడులూ సరిహద్దుల దగ్గర యుద్ధాలు జరిగినా క్రికెట్ ఆటను రెండు దేశాలూ అమితంగా ప్రేమించటం వల్లరెండు దేశాల మధ్య ఆట ఆగిపోవటం చాలా అరుదుగా జరిగి ఉండవచ్చు. కానీ క్రికెట్ ఆటనూ స్పోర్ట్స్‌మన్ షిప్‌నూ ఎన్నడూ ఈ విధంగా దెబ్బతీయలేదు. అందుకనే క్రికెట్ ఆటను సమస్యగా మార్చి రాజకీయ పణంగా దేశాలు పెట్టకూడదని క్రికెట్ అభిమానులు కోరుతున్నారు. క్రీడలను, రాజకీయాలను దేశాలు విడదీసి చూసినప్పుడే రాజకీయాల్లో కూడా స్పోర్ట్స్‌మన్ స్పిరిట్ క్రమేపీ విస్తరించే అవకాశం ఉంది. ●

# వేతన సవరణలో జాప్యం..ఉద్యోగుల్లో అసహనం

నల్ల రవికుమార్

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వోద్యోగులకు వర్తించిన 11వ పే రివిజన్ కమిషన్ గడువు 30 జూన్ 2023తో ముగిసింది. సాధారణంగా ఐదేళ్లకోసారి చేపట్టాల్సిన వేతన సవరణ ప్రక్రియలో భాగంగా, 12వ పిఆర్‌సి నియామకం, రివైజ్డ్ పే స్కేల్స్ అమలు 1 జూలై 2023 నుంచే ప్రారంభం కావాల్సి ఉండగా, ఇప్పటికీ దీనిపై స్పష్టమైన ప్రకటనగానీ, కార్యాచరణ రోడ్మ్యాప్ గానీ లేకపోవడం ఉద్యోగ వర్గాల్లో తీవ్ర ఆందోళనకు దారి తీస్తోంది. 11వ పిఆర్‌సి గడువు ముగిసి ఇప్పటికే 18 నెలలకుపైగా గడిచినా ప్రభుత్వం మౌనం పాటించడమే విమర్శలకు కారణమవుతోంది. ఈ జాప్యానికి సంబంధించిన నేపథ్యం కూడా గమనించాల్సి ఉంది. గత ప్రభుత్వం జులై 2023లో రిటైర్డ్ ఐఎఎస్ అధికారి డా.మన్మోహన్ సింగ్‌ను పే రివిజన్ కమిషన్ ఛైర్మన్‌గా నియమించింది. అయితే జూన్ 2024లో నూతన ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం ఆయన తన పదవికి రాజీనామా చేయడంతో, 12వ పిఆర్‌సి ప్రక్రియ నిలిచిపోయింది. ఆ తరువాత ఇప్పటివరకూ కొత్త ఛైర్మన్ నియామకం గానీ, పిఆర్‌సి ప్రక్రియ పునఃప్రారంభంపై స్పష్టత గానీ లేకపోవడం వేతన సవరణను అనిశ్చితిలోకి నెట్టింది. పాలనా మార్పుల కారణాలు ఏమైనా కావచ్చు దాని ప్రభావం ఉద్యోగులపై పడుతోంది. ఈ నేపథ్యంలో జూన్ 2024లో అధికారంలోకి వచ్చిన నూతన ప్రభుత్వంపై ఉద్యోగులు కొంత ఆశ పెట్టుకున్నారు. అయితే డియర్నెస్ అలవెన్స్ విషయంలో ఇప్పటివరకు తీసుకున్న చర్యలు పరిమితంగానే కనిపిస్తున్నాయి. నూతన ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత 1 జనవరి 2024కు సంబంధించిన ఒక్క విడత డిఎను మాత్రమే ఇటీవల మంజూరు చేసింది. అయితే ఇంకా జులై 2024, జనవరి 2025, జులై 2025కు సంబంధించిన మూడు విడతల డిఏలు మంజూరుకు నోచుకోకుండా పెండింగ్లోనే ఉన్నాయి. జీవన వ్యయాలు నిరంతరం పెరుగుతున్న ఈ సమయంలో వరుసగా మూడు డిఏ విడతలు నిలిచిపోవడం ఉద్యోగుల ఆర్థిక స్థితిపై తీవ్రమైన ప్రభావం చూపుతోంది. ఇదే సమయంలో, గత పిఆర్‌సికు సంబంధించిన అరియర్స్‌ను పూర్తి స్థాయిలో చెల్లించకపోవడం, కనీసం తాత్కాలిక ఉపశమనంగా భావించే ఇంటరిమ్ రిలీఫ్ అంశాన్ని కూడా ప్రస్తావించకపోవడం ప్రభుత్వ ఆర్థిక ప్రాధాన్యతలపై ప్రశ్నలు లేవనెత్తుతోంది. డిఏ అనేది దయాదాక్షిణ్యం కాదు పెరిగిన ధరలకు అనుగుణంగా వేతనాన్ని సమతుల్యం చేయడానికి ఇచ్చే న్యాయమైన హక్కు అన్న విషయం ప్రభుత్వం గుర్తించాల్సిన అవసరం ఉంది. అంతేకాదు, గత ఆరు సంవత్సరాలుగా లీవ్ ఎన్‌క్యాష్మెంట్ నిలిపివేయడం ఉద్యోగుల వ్యక్తిగత ఆర్థిక ప్రణాళికలను పూర్తిగా దెబ్బతీసింది. వైద్యం, విద్య, గృహ రుణాలు వంటి తప్పనిసరి ఖర్చులు వేగంగా పెరుగుతున్న పరిస్థితుల్లో వేతనాల్లో ఎలాంటి పురోగతి లేకపోవడం ఉద్యోగులను అప్పుల ఊబిలోకి నెట్టే ప్రమాదాన్ని సృష్టిస్తోంది. టోకు ధరల సూచీతోసహా అన్ని ధరల సూచీలు పెరుగుతున్నప్పటికీ, వేతనాలు స్థిరంగా ఉండటంతో నిజ వేతనం గణనీయంగా తగ్గిపోతోంది. దీని ప్రభావం ప్రభుత్వోద్యోగుల జీవన ప్రమాణాలపై మాత్రమే కాకుండా, ప్రభుత్వ సేవల పనితీరు, నాణ్యతపై కూడా దీర్ఘకాలికంగా పడే అవకాశముంది. ఈ ఆర్థిక ఒత్తిడికి తోడు, పెన్షన్ భద్రతపై ఉన్న అనిశ్చితి ఉద్యోగుల్లో మరింత ఆందోళనను కలిగిస్తోంది. కంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్‌లో ఉన్న ఉద్యోగులకు ఓల్డ్ పెన్షన్ స్కీమ్ సాధ్యం కాదని ప్రభుత్వం భావిస్తే, కనీసం తమిళనాడు ప్రభుత్వం అమలు చేస్తున్న తరహాలో అయినా ఒక గ్యారంటీడ్ పెన్షన్ విధానం రూపొందించాల్సిన అవసరం ఉంది. సేవా కాలం పూర్తైన తర్వాత గౌరవప్రదమైన జీవితం ఉంటుందనే భరోసా ఇవ్వడం సంక్షేమ పాలన మౌలిక బాధ్యత. అయితే విమర్శల మధ్యలోనూ ప్రభుత్వం తీసుకున్న కొన్ని సానుకూల చర్యలను గుర్తించాల్సిందే. ఇటీవల ప్రభుత్వోద్యోగులకు సామూహిక భీమా కల్పించేందుకు ఎస్‌బిఐతో చేసుకున్న ఒప్పందం అభినందనీయం. అనుకోని ప్రమాదాలు, ఆపత్కాలాల్లో ఉద్యోగుల కుటుంబాలకు ఆర్థికభద్రత కల్పించే దిశగా ఇది ఒక ముందడుగు. ఇలాంటి చర్యలు ప్రభుత్వం-ఉద్యోగుల మధ్య విశ్వాసాన్ని బలోపేతం చేసే సామర్థ్యం కలిగి ఉంటాయి. ప్రభుత్వోద్యోగుల సమస్యలను వాయిదా వేయడం ద్వారా పరిష్కరించలేం. వేతన సవరణ, పెన్షన్ భద్రత, జీవన వ్యయాలకు తగిన ఆదాయం ఇవన్నీ ఉద్యోగుల హక్కులే కాకుండా సమర్థవంతమైన పాలనకు అవసరమైన పునాదులు. ప్రభుత్వం వెంటనే 12వ పిఆర్‌సి నియామకంపై స్పష్టతఇవ్వాలి. పెండింగ్లో ఉన్న మూడు విడతలు, అరియర్స్ చెల్లింపులకు ఖచ్చితమైన కాలపరిమితిని ప్రకటించాలి. కనీసం ఇంటరిమ్ రిలీఫ్ ద్వారా తాత్కాలిక ఉపశమనమివ్వాలి. అలాగే టిఎపిఎస్ తరహా గ్యారంటీడ్ పెన్షన్ స్కీమ్పై గంభీరంగా ఆలోచించాల్సిన అవసరం ఉంది. ఉద్యోగుల సంక్షేమాన్ని నిర్లక్ష్యం చేసేపాలన చివరికి ప్రజల విశ్వాసాన్నే కోల్పోయే ప్రమాదం ఉందన్న సత్యాన్ని ప్రభుత్వం ఇప్పటికైనా గుర్తించాలి. ●

# పాఠశాలల పునరుజ్జీవనానికి హేతుబద్ధీకరణే మార్గమా?

రామ కిష్టయ్య సంగన భట్ల

ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయుల హేతుబద్ధీకరణ అనే అంశం ఇటీవలి కాలంలో రాష్ట్ర విద్యా విధానంలో అత్యంత కీలకమైన మలుపుగామారింది. విద్యావ్యవస్థలో అసమానతలు, వనరుల వృథా, ఉపాధ్యాయుల అసమతుల పంపిణీ వంటి దీర్ఘకాలిక సమస్యలకు పరిష్కారంగా ప్రభుత్వం ఈ నిర్ణయాన్ని ప్రకటించింది. వచ్చే విద్యాసంవత్సరం ప్రారంభం నాటికి ఈ ప్రక్రియను పూర్తిగా అమలు చేయాలన్న లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతోంది. ఈనిర్ణయానికి పూర్వాపరాలు, దానికి దారితీసిన సంఘటనలు, ప్రస్తుతం ఉన్న గణాంకాలు, భవిష్యత్‌పై దీని ప్రభావం అన్నిటినీ సమగ్రంగా పరిశీలిస్తే ఇదికేవలం పరిపాలనా సంస్కరణ మాత్రమే కాకుండా ప్రభుత్వ పాఠశాల విద్యా భవిష్యత్తును నిర్ణయించే కీలకచర్యగా కనిపిస్తుంది. రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలల వ్యవస్థ చరిత్రను పరిశీలిస్తే ఉపాధ్యాయుల నియామకాలు, బదిలీలు, పదోన్నతులు తరచూరాజకీయ, ప్రాంతీయ ఒత్తిళ్లకు లోనవుతూనే వచ్చాయి. ఒక దశలో విద్యార్థుల సంఖ్యకు మించిన ఉపాధ్యాయులు కొన్ని పాఠశాలల్లో ఉండగా, మరికొన్ని గ్రామీణ, గిరిజన, మారుమూల ప్రాంతాల్లో కనీస అవసరానికి సరిపడా ఉపాధ్యాయులు లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నసందర్భాలు అనేకం. ఉదాహరణకు, గత దశాబ్దంలో నిర్వహించిన విద్యాశాఖ అంతర్గత సర్వేల్లో పట్టణ ప్రాంతాల్లోని కొన్ని ప్రాథమిక పాఠశాలల్లో 1:15 లేదా 1:18 ఉపాధ్యాయ-విద్యార్థి నిష్పత్తి ఉండగా, మారుమూల మండలాల్లో అదే నిష్పత్తి 1:60 లేదా అంతకంటే ఎక్కువగా నమోదైంది. ఈ అసమానతలు విద్యా నాణ్యతపై ప్రత్యక్ష ప్రభావం చూపడమే కాకుండా ప్రభుత్వ వ్యయాన్ని కూడా అనవసరంగా పెంచాయి. ఈ నేపథ్యంలో ఉపాధ్యాయుల హేతుబద్ధీకరణ అనే భావన ముందుకు వచ్చింది. హేతుబద్ధీకరణ అంటే ఉద్యోగాలను తగ్గించడం కాదు, ఉన్న వనరులను సమర్థంగా, న్యాయంగా పంపిణీ చేయడం. ప్రభుత్వ వివరణ ప్రకారం విద్యార్థుల సంఖ్య, పాఠశాల స్థాయి, తరగతుల సంఖ్య, భౌగోళిక పరిస్థితులు వంటి ప్రమాణాల ఆధారంగా ప్రతి పాఠశాలకు అవసరమైన ఉపాధ్యాయుల సంఖ్యను ఖరారు చేయడం ఈ ప్రక్రియ మూల ఉద్దేశం. రాష్ట్రవ్యాప్తంగా ప్రస్తుతం ఉన్న ప్రభుత్వ పాఠశాలల సంఖ్య, వాటిలోపనిచేస్తున్న ఉపాధ్యాయుల మొత్తం సంఖ్య, విద్యార్థుల నమోదు గణాంకాలను పరిశీలించి ఈ నిర్ణయం తీసుకున్నారు. తాజా అధికారిక లెక్కల ప్రకారం రాష్ట్రంలో సుమారు లక్షకు పైగా ప్రభుత్వ పాఠశాలలు ఉండగా, వాటిలో దాదాపు నాలుగు లక్షల మంది ఉపాధ్యాయులు పనిచేస్తున్నారు. కానీ విద్యార్థుల మొత్తం సంఖ్య గత పది సంవత్సరాల్లో క్రమంగా తగ్గుతూ రావడం గమనార్హం. ప్రైవేట్ పాఠశాలల విస్తరణ, వలసలు, జనాభా ధోరణుల మార్పు వంటి కారణాల వల్ల కొన్ని ప్రాంతాల్లో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు గణనీయంగా పడిపోయింది. ఈ గణాంకాలే హేతుబద్ధీకరణకు బలమైన ఆధారంగా మారాయి. ఉదాహరణకు, ఒక పాఠశాలలో మొత్తం విద్యార్థులు 40 మాత్రమే ఉండగా అక్కడ ముగ్గురు లేదా నలుగురు ఉపాధ్యాయులుఉండటం,




మరో పాఠశాలలో 200 మంది విద్యార్థులకు ఇద్దరు ఉపాధ్యాయులు మాత్రమే ఉండటం వంటి పరిస్థితులుస్పష్టమైన అసమతులతను చూపుతున్నాయి. ప్రభుత్వం విడుదలచేసిన నివేదికల ప్రకారం సుమారు 20శాతం పాఠశాలల్లో అవసరానికి మించిన ఉపాధ్యాయులు ఉండగా, దాదాపు 30 శాతం పాఠశాలల్లో తీవ్ర కొరత ఉంది. ఈ నేపథ్యంలో ఉపాధ్యాయుల బదిలీలు, పునర్వ్యవస్థీకరణ తప్పనిసరిగా మారింది. హేతుబద్ధీకరణ నిర్ణయానికి దారితీసిన సంఘటనల్లో మరో ముఖ్యమైన అంశం జాతీయ విద్యా విధానం సూచనలు. విద్యానాణ్యత, ఉపాధ్యాయుల పాత్ర, విద్యార్థి-ఉపాధ్యాయ నిష్పత్తి వంటి అంశాలపై కేంద్ర ప్రభుత్వం మార్గదర్శకాలు జారీ చేసింది. ప్రాథమిక స్థాయిలో 1:30, ప్రాథమికోన్నత స్థాయిలో 1:35 నిష్పత్తి సాధించాలన్న సూచనలను రాష్ట్రం పరిగణనలోకి తీసుకుంది. ఈ ప్రమాణాలను సాధించాలంటే ఉన్న ఉపాధ్యాయులను సమర్థంగా వినియోగించడమే ప్రధాన మార్గమని విద్యాశాఖభావించింది. కొత్త నియామకాలు చేపట్టడం కంటేముందుగా ఈ అసమానతలను సరిదిద్దడం ఆర్థికంగా కూడా ప్రభుత్వానికి మేలు చేస్తుందని ఆర్థికశాఖ అంచనా వేసింది. ఈ నిర్ణయం వెలువడిన వెంటనే ఉపాధ్యాయ సంఘాల నుంచి మిశ్రమ స్పందన వచ్చింది. కొందరు దీన్ని అవసరమైన సంస్కరణగా స్వాగతిస్తే, మరికొందరు ఉద్యోగ భద్రత, బలవంతపు బదిలీలు, కుటుంబ సమస్యలు వంటి అంశాలపై ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వం మాత్రం స్పష్టంగా ఒక విషయం చెబుతోంది హేతుబద్ధీకరణ వల్ల ఒక్క ఉపాధ్యాయుడి ఉద్యోగం కూడా పోదు, వేతనాలు తగ్గవు. కేవలం పాఠశాలల మధ్య సమతుల పంపిణీ మాత్రమే జరుగుతుంది. బదిలీల్లో పారదర్శకత కోసం ఆన్‌లైన్ విధానం, స్పష్టమైన పాయింట్ల వ్యవస్థను అమలు చేస్తామని ప్రకటించింది. సీనియారిటీ, మహిళా ఉపాధ్యాయుల సమస్యలు, అనారోగ్య కారణాలు వంటిఅంశాలకు ప్రత్యేకప్రాధాన్యం ఇస్తామని హామీఇచ్చింది. వచ్చే విద్యా సంవత్సరం ప్రారంభం వరకు ఈ ప్రక్రియను పూర్తి చేయాలన్న లక్ష్యం వెనుక ఒకవ్యూహం ఉంది. విద్యా సంవత్సరం మధ్యలో ఉపాధ్యాయుల మార్పులు జరిగితే బోధనకు అంతరాయం కలుగుతుందన్న విమర్శలు గతంలో వచ్చాయి. అందుకే ఈసారి వేసవి సెలవుల కాలాన్ని వినియోగించి హేతుబద్ధీకరణను పూర్తిచేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. పాఠశాలలు పునఃప్రారంభమయ్యే నాటికి ప్రతి తరగతికి సరిపడా ఉపాధ్యాయులు అందుబాటులో ఉండేలా ప్రణాళిక రూపొందించారు. ఈ క్రమంలో జిల్లాల వారీగా డేటా సేకరణ, మండలస్థాయి సమీక్షలు, రాష్ట్రస్థాయి ఆమోదం వంటి దశలను ఖరారు చేశారు. గణాంకాల పరంగా చూస్తే ఈ చర్యవల్ల సంవత్సరానికి వందల కోట్లరూపాయల ప్రభుత్వ వ్యయం సమర్థంగా వినియోగంకానుంది. అవసరానికి మించిన ఉపాధ్యాయులున్న పాఠశాలల్లో అదనపు తరగతులు లేకపోయినా వేతనాలు చెల్లించాల్సి వస్తుండేది. మరోవైపు ఉపాధ్యాయుల కొరత ఉన్న పాఠశాలల్లో విద్యా ఫలితాలు దెబ్బతింటున్నాయి. ఈ రెండు సమస్యలకు ఒకేసారి పరిష్కారం చూపే మార్గంగా హేతుబద్ధీకరణను ప్రభుత్వం చూస్తోంది. విద్యాశాఖ అంతర్గత అంచనాల ప్రకారం ఈ ప్రక్రియ పూర్తయితే ఉపాధ్యాయ-విద్యార్థి నిష్పత్తిలో 90 శాతం వరకు సమతులత సాధ్యమవుతుంది. గ్రామీణ, పేద, వెనుకబడిన వర్గాల పిల్లలు ఎక్కువగా ప్రభుత్వ పాఠశాలలపై ఆధారపడుతున్నారు. అక్కడ ఉపాధ్యాయుల కొరత ఉండటం అంటే నేరుగా ఆ వర్గాల భవిష్యత్తుపై ప్రభావం పడటమే. హేతుబద్ధీకరణ ద్వారా అటువంటి ప్రాంతాలకు ఎక్కువ మంది ఉపాధ్యాయులు అందుబాటులోకి రావడం విద్యలో సమాన అవకాశాలను పెంచుతుంది. ●




# ఇక మలేసియాలోను భారత్ యుపిఐ సేవలు

**కౌలాలంపూర్, ఫిబ్రవరి 8:** భారత్‌లో అమలవుతున్న యూపీఐ సేవలు త్వరలో మలేసియాలో కూడా అందుబాటులోకి వస్తున్నట్లు భారత ప్రధాని నరేంద్ర మోదీ మలేసియా వేదికగా వెల్లడించారు. ఆదివారం జరిగిన ఒక కార్యక్రమంలో మోదీ మాట్లాడుతూ మలేసియాలో కూడా త్వరలోనే యూపీఐ సేవల్ని అందుబాటులోకి తెస్తామని ప్రకటించారు. ఎప్పటినుంచి అందుబాటులోకి వచ్చేది వెల్లడించలేదు. ఈ సేవలు అక్కడ ఉంటున్న భారతీయులకు మేలు కలిగిస్తాయని మోదీ అన్నారు. మలేసియాలో రాబోయే యూపీఐ సేవలు వీపీఏ (వర్చువల్ పేమెంట్ అడ్రస్), లేదా క్యూఆర్ కోడ్, లేదా మొబైల్ నెంబర్ ద్వారా అందుబాటులోకి వస్తాయి. బ్యాంక్ అకౌంట్లతో పని లేకుండా ఈ సేవల్ని వినియోగించుకోవచ్చు. టూ ఫ్యాక్టర్ అథెంటికేషన్ ద్వారా ఈ సేవలకు భద్రత ఉంటుంది. మరోవైపు దేశంలో యూపీఐ సేవలు దూసుకెళ్తున్నాయి. గత ఏడాది 640 మిలియన్ల ట్రాన్సాక్షన్స్ జరిగినట్లు గణాంకాలు వెల్లడించాయి. ప్రపంచవ్యాప్తంగా ఎక్కువ మంది వాడుతున్న వీసా కార్డ్ సేవల కంటే మన యూపీఐ సేవలే అధికం. ప్రపంచవ్యాప్తంగా అమలవుతున్న డిజిటల్ ట్రాన్సాక్షన్స్‌లో సగానికిపైగా ఇండియాలోనే జరుగుతున్నాయి. మోదీ రెండు రోజుల మలేసియా పర్యటనలో భాగంగా ఆ దేశంతో కీలక ఒప్పందాలు చేసుకున్నారు. రక్షణ, వ్యాపారం, సహకారం, సెమీకండక్టర్ల సరఫరా వంటి అంశాల్లో ఇరు దేశాల మధ్య కీలక ఒప్పందాలు కుదిరాయి. మరోవైపు వివాదాస్పద మత గురువు జాకీర్ నాయక్‌ను ఇండియాకు అప్పగించే అంశంపై కూడా ఒత్తిడి తెచ్చే అవకాశం ఉంది. ఇండియాకు చెందిన జాకీర్ నాయక్ కొన్నేళ్లుగా మలేసియాలో ఉంటున్నాడు.

# బంగ్లాలోని హిందువులు పోరాడితే మద్దతు ఇవ్వనున్న ప్రపంచ హిందూజాతి



**వయసుమీరినా పదవిలో కొనసాగాలన్న ఆర్ఎస్సెస్**

**ట్రేడ్ డీల్‌తో భారత్‌కు నష్టం లేదు: మోహన్‌భగవత్**

**ముంబయి, ఫిబ్రవరి 8:** బంగ్లాదేశ్‌లో ఉన్న హిందూ మైనార్టీల జనాభా తమ హక్కుల కోసం పోరాడితే, ప్రపంచ వ్యాప్తంగా ఉన్న హిందువుల మద్దతు లభిస్తుందని ఆర్ఎస్ఎస్ అధినేత మోహన్‌భగవత్ స్పష్టంచేసారు. వర్లీలోని నెహ్రూ సెంటర్‌లో ఆర్ఎస్ఎస్ శతాబ్ది ఉత్సవాల సందర్భంగా నిర్వహించిన 100 ఇయర్స్ జర్నీ ఆఫ్ సంఘ్: న్యూ హారిజాన్ అనే కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ చీఫ్ ప్రసంగించారు. 2024 ఆగస్టులో హింసాత్మక నిరసనల కారణంగా అప్పటి ప్రధాని షేక్ హసీనా పదవికి రాజీనామా చేసి, భారత్ పారిపోయి వచ్చారు. అప్పటి నుంచి అక్కడ హిందువులపై దాడులు మొదలయ్యాయి. ఇటీవల, విద్యార్థి నేత ఉస్మాన్ హాది మరణం తర్వాత హిందువుల్ని టార్గెట్ చేస్తూ పలు హత్యలు జరిగాయి. భారతదేశ సమస్యలపై స్పందించిన మోహన్ భగవత్ భారతదేశంలో మారుతున్న జనాభా స్వరూపాన్ని పరిష్కరించడానికి గత ప్రభుత్వాలు కృషి చేయలేదని అన్నారు. ఈ మార్పులకు జననాల రేటు, అక్రమ వలసలు ప్రధాన కారణమని అన్నారు. భారతదేశాన్ని ఇప్పుడు విడగొట్టలేదని , అలా ప్రయత్నించే వారే విచ్ఛిన్నమవుతారని ఆయన అన్నారు. ఏ కులం వారైనా ఆర్ఎస్ఎస్ చీఫ్ కావచ్చని, ఎస్టీఎస్టీ కావడం అనర్హత కాదని, బ్రహ్మణుడు కావడం అర్హత కాదని ఆయన అన్నారు. ఆర్ఎస్ఎస్ ప్రారంభంలో బ్రహ్మణులతో ప్రారంభమైనప్పటికీ, అన్ని కులాల కోసం పనిచేస్తోందని చెప్పారు.75 ఏళ్ల నిండినప్పటికీ ఆరెస్సెస్ చీఫ్ పదవి నుంచి ఎందుకు ఆయన ఇంకా దిగిపోలేదు అనే విషయంపై క్లారిటీ ఇచ్చారు. అదే సమయంలో హిందువుల గురించి మాట్లాడిన మోహన్ భాగవత్ మొత్తం నాలుగు రకాల హిందువులు ఉన్నారని పేర్కొన్నారు. ఇక భారతదేశంలో నివసించే ప్రతీ ఒక్క వ్యక్తి హిందువేనని తేల్చి చెప్పారు. హిందూ అంటే కేవలం నామవాచకం కాదని మన దేశ నాగరిక స్వభావాన్ని ప్రతిబింబించే విశేషణమని వెల్లడించారు. భారత్‌లో నివసిస్తున్న ముస్లింలు, క్రిస్టియన్లు అంతా ఈ దేశానికి చెందినవారేనని మోహన్ భాగవత్ వెల్లడించారు. ఇక భారత్‌లో నాలుగు రకాల హిందువులు ఉన్నారని మొదటి రకం వారు తాము హిందువులం అని గర్వంగా చెప్పేవారని తెలిపారు. ఇక రెండో రకం వారు హిందువులైతే గర్వపడడానికి ఏం ఉందని ప్రశ్నించేవాళ్లని పేర్కొన్నారు. అదే మూడో రకం వారు చాలా సున్నితంగా ఉంటారని వాళ్ల అడిగితేనే తాము హిందువులం అని చెబుతారని వెల్లడించారు. ఇక నాలుగో రకం వాళ్ల తాము హిందువులం అనేదే మర్చిపోయిన వాళ్ల అని లేదా మర్చిపోయేలా చేయబడిన వాళ్లని మోహన్ భగవత్ తెలిపారు. ఇంకా చాలా మంది హిందువులను కూడా.. తాము హిందువులమని మర్చిపోయేలా చేసేందుకు అనేక ప్రయత్నాలు జరుగుతున్నాయని సంచలన ఆరోపణలు చేశారు. ఎవరైనా హిందుత్వాన్ని స్వీకరించాలని భావిస్తే తమ నమ్మకాలు, భాష, మతపరమైన ఆచారాలను వదిలేయాల్సిన అవసరం లేదని ఆరెస్సెస్

చీ ఎ.

స్పష్టం చేశా రు. అందరి భద్రతకు హిందుత్వం హామీ ఇస్తుందని వెల్లడించారు. ఒక వ్యక్తి విశ్వాసాలు, ఆహారపు అలవాట్లు, భాష వేర్వేరుగా ఉండొచ్చు కానీ మనం అందరం ఒకే సమాజం, ఒకే దేశం, ఒకే సంస్కృతి అని స్పష్టం చేశారు. దాన్నే హిందుత్వం అని పిలుస్తామని.. దీన్నే భారతీయత అని కూడా పిలవచ్చని తేల్చి చెప్పారు. అదే సమయంలో ఆరెస్సెస్ అధినేతగా తన రిటైర్మెంట్‌పై స్పందించిన మోహన్ భగవత్ వయసు నిండినా పదవిలోనే ఉండాల సంఘ్ తనను కోరినట్లు చెప్పారు. ఒకవేళ చీఫ్ పదవి నుంచి దిగిపోవాలని ఆదేశాలు జారీ చేస్తే ఎప్పుడైనా తప్పుకునేందుకు రెడీగా ఉన్నానని స్పష్టం చేశారు. ఆరెస్సెస్ చరిత్రలో ఇప్పటివరకు ఎవరికీ రిటైర్మెంట్ ఇవ్వాల్సిన పరిస్థితి రాలేదని గుర్తు చేశారు. ఇక ఆరెస్సెస్ అధిపతి పదవికి ఎన్నికలుండవని రీజినల్, డివిజనల్ చీఫ్‌లు సర్‌సంఘ్‌చాలక్‌ను నియమిస్తారని వెల్లడించారు. పదవి నుంచి విరమణ ఉంటుంది కానీ పని నుంచి మాత్రం ఎప్పటికీ ఉండదని మోహన్ భాగవత్ స్పష్టం చేశారు. ప్రతీ ఒక్కరి చివరి రక్తపు బొట్టు వరకు స్వయంసేవకులను సంఘ్ పని చేయించుకుంటుందని వ్యాఖ్యలు చేశారు. దేశ అత్యున్నత పౌర పురస్కారమైన భారత రత్నను వీర్ సావర్కర్‌కు ప్రకటిస్తే దాని ప్రతిష్ఠ ఇంకా పెరుగుతుందన్నారు.

# గల్వాన్ ఘర్షణల తర్వాతే చైనా అణుపరీక్ష

## యుఎస్ సంచలన ఆరోపణ



**వాషింగ్టన్, ఫిబ్రవరి 8:** చైనా 2020లో రహస్యంగా అణుపరీక్ష నిర్వహించిందని అమెరికా సంచలన ఆరోపణలు చేసింది. భారత్‌తో గల్వాన్ లోయలో ఘర్షణలు జరిగిన వారం రోజుల తర్వాత, జూన్ 22న ఈ పరీక్ష జరిగిందని తొలిసారి బహిరంగంగా వెల్లడించింది. అయితే, ఈ ఆరోపణలను చైనా తీవ్రంగా ఖండించగా, అంతర్జాతీయ అణు పరీక్షల పర్యవేక్షణ సంస్థ (సిటిబిటిఒ) కూడా అమెరికా వాదనకు విరుద్ధమైన ప్రకటన చేసింది. స్విట్జర్లాండ్‌లోని జెనివాలో జరిగిన నిరాయుధీకరణ సదస్సులో అమెరికా అండర్ సెక్రటరీ ఆఫ్ స్టేట్ థామస్ డినాన్నో శుక్రవారం ఈ ఆరోపణలు చేశారు. 'చైనా అణు విస్ఫోటన పరీక్షలు నిర్వహించినట్లు అమెరికా ప్రభుత్వానికి తెలుసు. ప్రపంచం నుంచి తన కార్యకలాపాలను దాచిపెట్టడానికి 'డీకప్లింగ్' అనే సాంకేతికతను చైనా ఉపయోగించింది. 2020 జూన్ 20న అలాంటి ఒక పరీక్ష జరిపింది' అని ఆయన తెలిపారు. భూగర్భంలో పెద్ద ఖాళీ ప్రదేశంలో అణుపరీక్ష జరపడం ద్వారా భూకంప తరంగాలను తగ్గించి, పసిగట్టకుండా చేయడాన్నే డీకప్లింగ్ అంటారు. అమెరికా, రష్యా మధ్య కీలకమైన 'న్యూ స్టార్ట్' అణు ఒప్పందం ఇటీవల ముగిసిన నేపథ్యంలో ఈ ఆరోపణలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. భవిష్యత్తులో అణ్వస్త్ర నియంత్రణ ఒప్పందాల్లో చైనాను కూ భాగం చేయాలని అమెరికా భావిస్తోంది. ఈ క్రమంలోనే ఒత్తిడి పెంచేందుకు ఈ ఆరోపణలు చేసినట్లు విశ్లేషకులు భావిస్తున్నారు. అమెరికా ఆరోపణలపై చైనా తీవ్రంగా స్పందించింది. ఇవన్నీ నిరాధారమైన కథనాలని, ఆయుధ పోటీని పెంచుతున్నది అమెరికానే అని చైనా రాయబారి షెన్ జియాన్ విమర్శించారు.

మరోవైపు, అణు పరీక్షలను పర్యవేక్షించే అంతర్జాతీయ సంస్థ సిటిబిటిఒ కూడా ఒక ప్రకటనల విడుదల చేసింది.

## జమ్ముకాశ్మీర్ బడ్జెట్‌పై బిజెపి ఎమ్మెల్యే తీవ్ర విమర్శలు

# స్వపక్ష విపక్షాలు సైతం బల్లలు చరిచి అభినందనలు



**శ్రీనగర్, ఫిబ్రవరి 8:** కేంద్రపాలిత ప్రాంతమైన జమ్ముకశ్మీర్ బడ్జెట్‌ను కొత్తగా ఎన్నికైన బీజేపీ ఎమ్మెల్యే దేవయాని రాణా తీవ్రంగా విమర్శించారు. అసెంబ్లీలో తొలిసారి ప్రసంగించిన ఆమె బడ్జెట్‌లోని లోటుపాట్లను ఎత్తిచూపారు. సీఎం ఒమర్ అబ్దుల్లాకు చెందిన అధికార నేషనల్ కాన్ఫరెన్స్ (ఎన్సీ) ఎమ్మెల్యేలతో సహా ఇతర పార్టీల సభ్యులు ఆమెను ప్రశంసించారు. ఆర్థిక శాఖను కూడా నిర్వహిస్తున్న ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా జమ్ముకశ్మీర్ అసెంబ్లీలో రూ. 1.13 లక్షల కోట్ల బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. గతంలో ఎన్సీ సీనియర్ నేత అయిన దేవేందర్ సింగ్ రాణా, సీఎం ఒమర్ అబ్దుల్లాకు అత్యంత సన్నిహితుడు. 2024 అక్టోబర్‌లో జమ్ముకశ్మీర్ అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఎన్సీకి ఆయన రాజీనామా చేసి బీజేపీలో చేరారు. అసెంబ్లీ ఎన్నికల్లో నగ్రోటా నుంచి బీజేపీ ఎమ్మెల్యేగా దేవేందర్ సింగ్ రాణా గెలిచారు. అయితే కొన్ని నెలలకే ఆయన మరణించారు. ఈ నేపథ్యంలో జరిగిన ఉప ఎన్నికల్లో ఆయన కుమార్తె దేవయాని రాణా బీజేపీ తరుపున పోటీ చేసింది. ఎన్సీ పెద్దగా పోటీ ఇవ్వక పోవడంతో ఆమె గెలిచింది. మరోవైపు జమ్ముకశ్మీర్ అసెంబ్లీలో బడ్జెట్‌పై చర్చ జరిగింది. దీంతో అసెంబ్లీకి తొలిసారి ఎన్నికైన బీజేపీ ఎమ్మెల్యే దేవయాని రాణా తొలిసారి మాట్లాడారు. ఆమె తొలి ప్రసంగాన్ని ప్రోత్సహించాలని స్పీకర్ అబ్దుల్ రహీమ్ రథర్ సభ్యులను కోరారు. ఈ నేపథ్యంలో దేవయాని రాణా సుమారు 12 నిమిషాల ప్రసంగాన్ని సభ నిశ్శబ్దంగా ఆలకించింది. కీలక రంగాల్లో బడ్జెట్ కేటాయింపులను ఒమర్ అబ్దుల్లా ప్రభుత్వం తగ్గించడంపై దేవయాని తీవ్రంగా విమర్శించారు. విపత్తు నిర్వహణ, సహాయక చర్యల కోసం కేటాయింపులను సగానికిపైగా తగ్గించడాన్ని తప్పుపట్టారు. విద్యా బడ్జెట్‌ను తగ్గిస్తే స్కూల్స్ మూసివేయాల్సి వస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. అప్పుడు ఒక పేద బిడ్డ ఎలా అభివృద్ధి చెందుతాడని ఆమె ప్రశ్నించారు. సంక్షేమ పథకాలపై ప్రభుత్వ విధానపర లోపాలను ఎత్తిచూపారు. అయితే బీజేపీ యువ ఎమ్మెల్యే దేవయాని రాణా బడ్జెట్‌పై తీవ్ర విమర్శలు చేసినప్పటికీ, ఒమర్ అబ్దుల్లా ప్రభుత్వంపై విమర్శలు గుప్పించినప్పటికీ అధికార ఎన్సీతో సహా ఇతర పార్టీల సభ్యులంతా ఆమెను ప్రశంసించారు. బల్లలు చరిచి దేవయాని తొలి ప్రసంగాన్ని అభినందించారు.

## టోల్‌ప్లాజాల వద్ద నగదు చెల్లింపులు రద్దు

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 8:** కేంద్ర ప్రభుత్వం టోల్ వసూళ్ల విషయంలో సులభతరం చేస్తోంది. వినియోగదారులకు మెరుగ్గా ఉండేందుకు సేవలను మరింత సులభతరం చేస్తోంది. అయితే టోల్ ప్లాజాల వద్ద రద్దీని తగ్గించేందుకు ఫాస్టాగ్‌ను తీసుకొచ్చింది. దీంతో టోల్‌ప్లాజాల వద్ద ఆటోమేటిక్‌గా ఛార్జీలు కట్ అవుతాయి. అయితే ఈ ఫాస్టాగ్ వచ్చిన తర్వాత కూడా టోల్ గేట్ల వద్ద ట్రాఫిక్ సమస్యలు పూర్తిస్థాయిలో తీరకపోవడంతో కేంద్ర ప్రభుత్వం తాజాగా మరో కీలక నిర్ణయం తీసుకుంది. టోల్‌గేట్ల వద్ద పాస్టాగ్ ఉన్న వారికి మాత్రమే టోల్ వసూలు చేస్తున్నారు. ఇందులో నగదు చెల్లింపులు ఉండవు, అదే ఫాస్టాగ్ ఏని వారు లేదా పనిచేయనివారు యుపిఐ ద్వారా టోల్ చెల్లింపులు చేస్తుంటారు. అయితే ఈ సదుపాయం కూడా లేనివారు నగదు రూపంలో టోల్ రుసుము చెల్లిస్తుంటారు. ఈ సమయంలో ఇక్కడే సమస్య తలెత్తుతుంది. నగదు చెల్లింపుల కారణంగా టోల్ ప్లాజాల వద్ద జాప్యం ఏర్పడి మరింత రద్దీ పెరుగుతోంది.

# స్వింగ్‌రైడ్ కూలి ఇన్‌స్పెక్టర్ మృతి

## 13 మందికి తీవ్రగాయాలు




**చండీగఢ్, ఫిబ్రవరి 8:** ఒక మేళాలో స్వింగ్ రైడ్ కూలింది. దానిపై ఉన్న వారిని రక్షించేందుకు ప్రయత్నించిన పోలీస్ అధికారి మరణించగా మరో 13 మంది గాయపడ్డారు. ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. స్వింగ్ రైడ్ ప్రమాదానికి సంబంధించిన వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. సూరజ్‌కుండ్‌లో జరుగుతున్న అంతర్జాతీయ క్రాఫ్ట్ ఫెస్టివల్ లో వినోదం కోసం పలు రైడ్స్, స్టాల్స్ ఏర్పాటు చేశారు. ముందురోజు సాయంత్రం 6.15 గంటల సమయంలో 15 మంది వ్యక్తులు సునామీ స్వింగ్ ఎక్కారు. ఆ పెద్ద ఊయల వేగంగా రౌండ్స్ తిరిగింది. ఉన్నట్టుండి ఒకవైపు స్తంభం నుంచి ఆ స్వింగ్ ఊడిపోయింది. అక్కడ విధుల్లో ఉన్న పోలీస్ ఇన్‌స్పెక్టర్ జగదీష్ ప్రసాద్, మరి కొందరు సహాయం చేసేందుకు ప్రయత్నించారు. ఇంతలో రెండో స్తంభం నుంచి కూడా స్వింగ్ ఊడింది. సహాయం చేస్తున్న వారిపై అది పడింది. తలకు గాయం కావడంతో పోలీస్ అధికారి జగదీష్ ప్రసాద్ మరణించారు. మరో 13 మంది గాయపడ్డారు. మరోవైపు ఈ ప్రమాదం నేపథ్యంలో మేళాలో గందరగోళం చెలరేగింది. దీంతో సందర్శకులను ఆ ప్రాంగణం నుంచి ఖాళీ చేయించారు. పోలీసులు, అధికారులు అక్కడకు చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. గాయపడిన వారిని ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఈ ప్రమాదంపై దర్యాప్తు చేస్తున్నారు.

## జపాన్‌లో పాలక కూటమిదే పైచేయి - ఎగ్జిట్ పోల్స్‌లో వెల్లడి



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 8:** జపాన్ జపాన్ ప్రధానమంత్రి తకైచి పాలక కూటమి మరోమారు విజయదుందుభి మోగిస్తుందని ఎగ్జిట్ పోల్స్ వెల్లడించాయి. ఆదివారం జరిగిన కీలక పార్లమెంట్ ఎన్నికల్లో అధికార సంకీర్ణ కూటమి మూడింట రెండింతల మెజారిటీ సాధించే అవకాలున్నాయని ఎన్‌హెచ్‌కె పబ్లిక్ టెలివిజన్, ఇతర ప్రధాన నెట్‌వర్క్‌లు తమ ఎగ్జిట్ పోల్ ఫలితాలను విడుదల చేశాయి. ప్రధాని తకైచి తన లిబరల్ డెమొక్రటిక్ పార్టీ నేతృత్వంలోని పాలక సంకీర్ణం 465 సీట్ల దిగువ సభలో మూడింట రెండు వంతుల కంటే ఎక్కువ గెలుచుకోగలదని ఎన్‌హెచ్‌కె చెబుతోంది, జపాన్ ఆర్థిక వ్యవస్థ, సైనిక సామర్థ్యాలను పెంచే లక్ష్యం సాధించడానికి వీలు కల్పిస్తుంది.వాషింగ్టన్‌తో సంబంధాలను పెంపొందించుకోవడానికి దోహదపడుతుందని రాజకీయ పరిశీలకులు అభిప్రాయపడుతున్నారు. జపాన్ తొలి మహిళా ప్రధానమంత్రిగా తకైచి అక్టోబర్‌లో బాధ్యతలు స్వీకరించారు. ఇంకా మూడు నెలలు పదవీకాలం ఉండగానే, పార్లమెంట్‌ను రద్దు చేసి ముందస్తుకెళ్లారు. ఆమె ఆశించినట్లుగా ఎగ్జిట్స్ పోల్స్ వెల్లడయ్యాయి. పూర్తి ఫలితాలలోనూ ఇదే కొనసాగుతుందని తకైచి ధీమా



# ఎఫ్ఆర్ శాటిలైట్‌తో అంతరిక్షంలో నిఘా!

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 8:** అంతరిక్ష రంగంలో భారత్ మరో కీలక మైలురాయిని అధిగమించింది. కక్ష్యలో తిరుగుతున్న ఒక ఉపగ్రహం నుంచి మరో ఉపగ్రహం లేదా వస్తువుపై నిఘా పెట్టగల సామర్థ్యాన్ని సొంతం చేసుకుంది. అహ్మదాబాద్ కేంద్రంగా పనిచేస్తున్న అజిస్టా స్పేస్ అనే ప్రైవేట్ సంస్థ ఈ రికార్డు సాధించింది. తమ ఏఎఫ్ఆర్ శాటిలైట్‌ను ఉపయోగించి, కక్ష్యలో తిరుగుతున్న అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రాన్ని (ఐఎస్ఎస్) విజయవంతంగా ట్రాక్ చేసి ఫొటోలు తీసింది. ఈ ప్రదర్శనతో అంతరిక్షంలో శత్రు దేశాల ఉపగ్రహాలపై గూఢచర్యం చేసే కీలక సాంకేతికత భారత్‌కు అందుబాటులోకి వచ్చినట్లయింది. 2023లో ప్రయోగించిన 80 కిలోల ఏఎఫ్ఆర్ శాటిలైట్ సుమారు 250 నుంచి 300 కిలోమీటర్ల దూరం నుంచి అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం కదలికలను పసిగట్టి, స్పష్టమైన చిత్రాలను బంధించింది. దీనిని "నాన్ఎర్త్ ఇమేజింగ్" (ఎన్ఈఐ) టెక్నాలజీగా పిలుస్తారు. ఇది దేశ అంతరిక్ష భద్రతకు, వ్యూహాత్మక ప్రయోజనాలకు అత్యంతముఖ్యమైనదని నిపుణుల అంచనా. అజిస్టా స్పేస్ అసిస్టెంట్ జనరల్ మేనేజర్ భరత్ సింహా రెడ్డి మాట్లాడుతూ "స్పేస్ సిచ్యుయేషనల్ అవేర్‌నెస్‌కు ఈ సామర్థం చాలా అవసరం. ముఖ్యంగా సాయుధ దళాలు శత్రు దేశాల ఉపగ్రహాల కదలికలను గుర్తించడానికి ఇది ఎంతగానో ఉపయోగపడుతుంది" అని వివరించారు. 2019లో భారత్ మిషన్ శక్తి ద్వారా యాంటీ శాటిలైట్ క్షిపణిని విజయవంతంగా పరీక్షించి, అంతరిక్షంలో ఉపగ్రహాలను కూల్చివేసే సామర్థ్యాన్ని ప్రదర్శించింది. ఇప్పుడు ఒక ఉప గ్రహంతో మరో ఉపగ్రహంపై నిఘా పెట్టగల ఈ కొత్త టెక్నాలజీతో అంతరిక్ష రక్షణ రంగంలో భారత్ మరింత పటిష్టంగా మారింది. భారత అంతరిక్ష విధానం2023 ప్రకారం ప్రైవేట్ సంస్థలకు ఇస్తున్న ప్రోత్సాహం వల్లే ఈ విజయం సాధ్యమైందని నిపుణులు విశ్లేషిస్తున్నారు.



## చరిత్రలో తొలి

# ఐవిఎఫ్ గిర్‌జాతి

## ఆవుదూడ జననం!

**అహ్మదాబాద్, ఫిబ్రవరి 8:** గుజరాత్ పశుసంవర్ధక రంగంలో ఒక చారిత్రాత్మక ఘట్టం నమోదయింది. రాష్ట్రంలో మొట్టమొదటిసారిగా ఇన్‌విట్రో ఫెర్టిలైజేషన్ (ఐవీఎఫ్) పద్ధతి ద్వారా ఒక స్వచ్ఛమైన గిర్ జాతి దూడ జన్మించింది. అమ్రేలి జిల్లాలోని వరుడిలో ఉన్న గుజరాత్ లైవ్‌స్టాక్ డెవలప్‌మెంట్ బోర్డ్‌కు చెందిన పిండ మార్పిడి ప్రయోగశాలలో ఈ విజయం సాధ్యమైంది. మేలుజాతి పశుసంపదను పెంచి, పాల ఉత్పత్తిని అధికం చేయడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టారు.

ఈ ప్రయోగంలో భాగంగా, అత్యుత్తమ జన్యు లక్షణాలున్న గిర్ జాతి ఆవు నుంచి సేకరించిన అండాలతో ప్రయోగశాలలో పిండాన్ని సృష్టించారు. ఆ పిండాన్ని కాంక్రేజ్ జాతికి చెందిన ఒక అద్దె గర్భం (సరోగసీ) దాల్చిన ఆవులోకి ప్రవేశపెట్టారు. తాజాగా ఆ ఆవు ఒక ఆరోగ్యవంతమైన గిర్ దూడకు జన్మనిచ్చింది.

# థాయిలాండ్‌లో హంగ్?

## - ఏ పార్టీకి మెజారిటీ వచ్చే అవకాశం లేదు: సర్వేలో వెల్లడి



**బ్యాంకాక్, ఫిబ్రవరి 8:** థాయిలాండ్‌లో ఏ ఒక్క పార్టీకి స్పష్టమైన మెజారిటీ లభించకపోవచ్చని సర్వేలో వెల్లడైంది. ఆదివారం స్థానిక కాలమానం ప్రకారం ఉదయం 8 గంటలకు పోలింగ్ ప్రారంభమై, సాయంత్రం 5 గం.లకు ముగిసింది. ప్రగతిశీల పీపుల్స్ పార్టీ, భుమ్‌జైతే, ఫ్యూథాయ్ పార్టీలతోపాటు దాదాపు 50 పార్టీలు తమ అభ్యర్థులను బరిలోకి దింపాయి. సర్వేలు మాత్రం ఏ పార్టీ కూడా పూర్తి మెజారిటీని సాధించే అవకాశం లేదని స్పష్టం చేస్తున్నాయి. ఈసారి సంకీర్ణ ప్రభుత్వానికి అవకాశాలున్నాయని ఎగ్జిట్ పోల్స్ కూడా చెబుతున్నాయి. నత్తఫాంగ్ రుయెంగ్‌పన్యావుట్ నేతృత్వంలోని ప్రగతిశీల పీపుల్స్ పార్టీ అత్యధిక స్థానాలను గెలుచుకునే అవకాశం ఉంది. ప్రధాన మంత్రి అనుతిన్ చార్న్‌విరాకుల్‌పై అవిశ్వాస తీర్మానం పెడతామని బెదిరింపుల నేపథ్యంలో పార్లమెంటును రద్దు చేసి ముందస్తు ఎన్నికలకు వెళ్లిన విషయం తెలిసిందే. ఫిబ్రవరి 1న ప్రారంభమైన ముందస్తు ఓటింగ్ కాలంలో ఇప్పటికే 2.2 మిలియన్లకు పైగా ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోగా, తాజాగా అందిన సమాచారం ప్రకారం 53 మిలియన్‌ల ఓటర్లలో 37 మిలియన్ల మంది ఓటేశారని ఎన్నికల సంఘం తెలిపింది.

# సంక్షిప్తంగా..

## భొలారీ ఎయిర్‌బేస్‌లో హ్యాంగర్‌ను తొలగిస్తున్న పాక్!



**ఇస్లామాబాద్, ఫిబ్రవరి 8:** ఆపరేషన్ సిందూర్ వేళ తమకు ఏమీ కాలేదని పాకిస్థాన్ చెబుతున్నా.. ఉపగ్రహ చిత్రాల్లో మాత్రం పరిస్థితిని దాచలేకపోతోంది. భారత్ దాడిలో దెబ్బతిన్న భొలారిలోని పాక్ వాయుసేన స్థావరంలోని హ్యాంగర్‌కు తాజాగా మరమ్మతులు చేస్తోంది. మే 10న భారత్ దీనిపై దాడి చేసింది. ఇక్కడ పాక్‌కు చెందిన ఎయిర్‌బార్న్ ఎర్లీ వార్నింగ్ అండ్ కంట్రోల్ ఎయిర్ క్రాఫ్ట్ సాబ్-2000 విమానం ధ్వంసమైనట్లు భారత్ అంచనా వేసింది. ఈ యేడాది జనవరి 28న వాంటోర్ సంస్థకు చెందిన ఉపగ్రహాలు ఇక్కడ చిత్రాలను తీశాయి. ఆ సమయంలో ఎయిర్‌బేస్‌లో దెబ్బతిన్న హ్యాంగర్‌కు పాక్ దళాలు మరమ్మతులు చేస్తున్నట్లు తేలింది. అప్పటికే దెబ్బతిన్న ఆకుపచ్చటి పైకప్పును తొలగించినట్లు కనిపించింది.

## భారత్‌పై దాడిని 'ఘజ్వా - ఎ- హింద్'గా అభివర్ణించిన పాక్ ఆర్మీ చీఫ్

**ఇస్లామాబాద్, ఫిబ్రవరి 8:** పాకిస్తాన్ ఆర్మీచీఫ్ అసిమ్ మునీర్ భారత్‌పై ఎలాంటి వ్యతిరేకతను ప్రదర్శించాడో, జైషే మహ్మద్ ఉగ్రవాది చెప్పడం సంచలనంగా మారింది. ఆపరేషన్ సిందూర్‌కు ప్రతిగా పాక్ ప్రారంభించిన దాడుల్ని 'ఘజ్వా - ఎ - హింద్'గా అభివర్ణించాడని జైష్ ఉగ్రవాది ఇలియాస్ కాశ్మీరీ అన్నాడు. భారత్‌పై మతపరమైన యుద్ధం చేసి, ఇస్లామిక్ పాలన స్థాపించాలనే సిద్ధాంతాన్ని 'ఘజ్వా ఎ హింద్' సూచిస్తుంది. ఫిబ్రవరి 5న పాకిస్తాన్ ఆక్రమిత కాశ్మీర్‌లోని రావల్‌కోట్‌లో ఉగ్రవాదుల సమావేశంలో కాశ్మీరీ అన్నారు. వైమానిక దళానికి చెందిన 10కి పైగా ఎయిర్ బేసుల్ని భారత్ ధ్వంసం చేసింది.

## వాషింగ్టన్‌పోస్ట్ సిఇఒ రాజీనామా



**వాషింగ్టన్, ఫిబ్రవరి 8:** ప్రముఖ అమెరికన్ వార్తాపత్రిక ది వాషింగ్టన్ పోస్ట్‌లో కీలక పరిణామం చోటుచేసుకుంది. సంస్థ పబ్లిషర్, సీఈవోగా వ్యవహరిస్తున్న విల్ లూయిస్ తన పదవికి ఆకస్మికంగా రాజీనామా చేశారు. 300 మందికి పైగా జర్నలిస్టులు సహా సిబ్బందిలో మూడో వంతు మందిని తొలగిస్తున్నట్లు ప్రకటించిన మూడు రోజులకే ఆయన వైదొలగడం గమనార్హం. సంస్థ ఉద్యోగులకు పంపిన ఒక ఈ మెయిల్‌లో లూయిస్ తన రాజీనామా విషయాన్ని వెల్లడించారు. వాషింగ్టన్ పోస్ట్‌లో రెండేళ్ల పరివర్తన తర్వాత, నేను తప్పుకోవడానికి ఇదే సరైన సమయం. పత్రిక సుస్థిర భవిష్యత్తు కోసం కఠినమైన నిర్ణయాలు తీసుకున్నామని తన ఈమెయిల్‌లో పేర్కొన్నారు.

## ఇమ్రాన్ దంపతులకు 17 యేళ్ల చొప్పున జైలుశిక్ష

**రావల్పిండి, ఫిబ్రవరి 8:** పాకిస్థాన్ మాజీ ప్రధాని ఇమ్రాన్ ఖాన్‌కు న్యాయస్థానంలో మరో భారీ షాక్ తగిలింది. తీవ్ర సంచలనం సృష్టించిన తోషఖానా2 అవినీతి కేసులో ఆయనకు, ఆయన భార్య బుష్రా బీబీకి ప్రత్యేక కోర్టు 17 ఏళ్ల చొప్పున కఠిన కారాగార శిక్ష విధించింది. అధికారంలో ఉన్నప్పుడు సౌదీ ప్రభుత్వం నుంచి అందిన ఖరీదైన బహుమతులను ప్రభుత్వ ఖజానాలో జమ చేయకుండా, తక్కువ ధరకు అక్రమంగా సొంతం చేసుకున్నారన్న ఆరోపణలు రుజువయ్యాయి. రావల్పిండిలోని అడియాలా జైలులో ఏర్పాటు చేసిన ప్రత్యేక కోర్టు న్యాయమూర్తి షారుఖ్ అర్జుమంద్ తీర్పును వెలువరించారు. నేరపూరిత విశ్వాసఘాతుకానికి పాల్పడినందుకు 10 ఏళ్లు, అవినీతి నిరోధక చట్టం కింద మరో 7 ఏళ్ల శిక్షను ఖరారు చేశారు. దీంతో పాటు ఇద్దరికీ చెరో రూ. 1.64 కోట్ల జరిమానా కూడా విధించారు.


## బెంగళూరులో కుప్పకూలిన శిక్షణ విమానం



**బెంగళూరు,ఫిబ్రవరి 8:** ప్రైవేట్ శిక్షణ విమానం ఇంజిన్‌లో సాంకేతిక లోపం తలెత్తి కూలిపోయింది. ఆ విమానంలోని కెప్టెన్, ట్రైనీ పైలట్ ఈ ప్రమాదంలో గాయపడ్డారు. వారిని ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. కర్ణాటకలోని విజయపుర జిల్లాలో ఈ సంఘటన జరిగింది. ఆదివారం రెడ్ బర్డ్ ఏవియేషన్‌కు చెందిన ఒక ప్రైవేట్ శిక్షణా విమానం కలబురగి నుండి బెళగావికి వెళ్తున్నది. ఆకాశంలో ఎగురుతుండగా ఆ ట్రైనీ విమానం ఇంజిన్‌లో సమస్య వచ్చింది. ఈ నేపథ్యంలో మంగళూరు గ్రామంలోని పొలంలో అది కూలిపోయింది. ఆ విమానంలో ఉన్న కెప్టెన్, ట్రైనీ పైలట్ ఈ ప్రమాదంలో గాయపడ్డారు. వారిని అంబులెన్స్‌లో ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.

# పారిశ్రామిక కేంద్రంగా కుప్పం

- సిఎం చంద్రబాబు చొరవతో భారీగా పరిశ్రమలు
- ఇరవై నెలల్లోనే 7683 కోట్ల పెట్టుబడులు
- కుప్పానికి క్యూ కడుతున్న పారిశ్రామికవేత్తలు
- 80వేలమందికి ఉపాధి అవకాశాలు




కుప్పం, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త: తన సొంత నియోజకవర్గం కుప్పాన్ని సిఎం చంద్రబాబు నాయుడు పరిశ్రమలకు అనువైన పెట్టుబడి కేంద్రంగా మార్చడంలో సక్సెస్ అవుతున్నారు. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానంను అమలు చేసి పారిశ్రామికవేత్తలకు ప్రభుత్వం తరపున పలు రాయితీలు అందించడంతో పాటు పరిశ్రమల ఏర్పాటుకు అవసరమైన భూములు, నీళ్ల, విద్యుత్ వసతి తదితరాలు కల్పిస్తున్నారు. దీంతో వివిధ ప్రాంతాలనుంచి కుప్పంలో పెట్టుబడులు పెట్టేందుకు పారిశ్రామికవేత్తలు ముందుకు వచ్చి ప్రభుత్వంతో మౌఖిక ఒప్పందాలను నేరుగా సిఎం చంద్రబాబు నాయుడు సమక్షంలోనే చేసుకుంటున్నారు. మరిన్ని పరిశ్రమలు కుప్పం రానున్నాయి.

**ఇప్పటికే 7683కోట్ల పెట్టుబడులు**

సిఎం చంద్రబాబు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత కుప్పానికి పారిశ్రామికవేత్తలు క్యూ కడుతున్నారు. ఇరవై నెలల కాలంలోనే కుప్పంలో ఏకంగా రూ7683 కోట్ల పెట్టుబడులు పెట్టేందుకు పారిశ్రామికవేత్తలు ముందుకువచ్చారు. మొత్తం 21 పరిశ్రమల ఏర్పాటుకు సిఎం చంద్రబాబు ఇప్పటికే గ్రీన్‌సిగ్నల్ ఇచ్చారు. వీటిలో 8 పరిశ్రమల నిర్మాణాలు ఇప్పటికే ప్రారంభం కాగా మరో 7 పరిశ్రమలు త్వరలో నిర్మాణాలు చేపట్ట నున్నాయి. తాజాగా సిఎం చంద్రబాబు కుప్పం పర్యటనలో 6 పరిశ్రమల స్థాపనకు ఎంఒయులు జరిగాయి. ఇప్పటికి మూడు విడతల్లో పారిశ్రామికవేత్తలు ప్రభుత్వంతో కుప్పం ఏరియా డెవలప్‌మెంట్ అథారిటీ (కడ)తో ఒప్పందాలు చేసుకున్నారు.

ఈ పరిశ్రమల ప్రారంభానికి సిఎం చంద్రబాబు నిర్దిష్ట గడువు కూడా విధించి అవి సాధ్యమైనంత త్వరగా ప్రారంభమయ్యేలా చర్యలు చేపడుతున్నారు. ఈ పరిశ్రమలన్నీ ప్రారంభమైతే ప్రత్యక్షంగా 35545మందికి, పరోక్షంగా 44584మందికి మొత్తం 80129 మందికి ఉపాధి అవకాశాలు లభించనున్నాయి.

కుప్పం నియోజకవర్గం కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాల సరిహద్దుల్లో ఉంది. కేవలం నిమిషాల వ్యవధిలో ఆయా రాష్ట్రాల సరిహద్దులకు చేరవచ్చు. వీటితో పాటు ఇక్కడనుంచి రవాణాకు చక్కటి రోడ్డు వసతి పొరుగు రాష్ట్రాలకు ఉంది. రైల్వే కనెక్టివిటీ సైతం ఉంది. త్వరలోనే గ్రీన్‌ఫీల్డ్ ఎయిర్‌పోర్టు నిర్మాణంకు సైతం ప్రభుత్వం సుముఖంగా ఉంది.

ఇదిలా ఉండగా పరిశ్రమల ఏర్పాటుకు అవసరమైన నీళ్ల కుప్పంలో పుష్కలంగా చేరాయి. సిఎం చంద్రబాబు చొరవ చూపి కుప్పానికి కృష్ణాజలాలు తెచ్చి చెరువులు నింపుతున్నారు. దీంతో పరిశ్రమలకు నీటి సమస్య తలెత్తదు. ఇక విద్యుత్ సౌకర్యం కల్పించేందుకు గాను కుప్పం రెస్కో ద్వారా 18 విద్యుత్ సబ్‌స్టేషన్ల నిర్మాణాలకు చర్యలు చేపట్టారు. నియోజకవర్గంలోని పొగురుపల్లి, త ంబిగానిపల్లి వద్ద పారిశ్రామికవాడలు రూపు దిద్దుకుంటున్నాయి. ఇక్కడ పలు పరిశ్రమలు ఏర్పాటవుతున్నాయి. అలాగే విజలాపురం వద్ద సైతం పలు పరిశ్రమలు ప్రారంభం కానున్నాయి. ఏది ఏమైనా సిఎం చంద్రబాబునాయుడు కుప్పంను దేశంలోనే ఆదర్శంగా మార్చుతానని పేర్కొనడంతో పాటు ఆచరణలో చేసి చూపుతున్నారనడంలో సందేహం లేదు.

# తిరుపతిలో 'రోప్ వే' సంగతేమైందో!?

తిరుపతి, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త ప్రతినిధి: అంతర్జాతీయంగా యాత్రాస్థలంగా గుర్తింపు పొంది అభివృద్ధిలో స్మార్ట్‌సిటీగా పరుగులు తీస్తున్న తిరుపతి నగరంలో యాత్రికుల సౌలభ్యం కోసం ఏర్పాటు కావాల్సిన 'రోప్‌వే' సంగతి ఏమైందనేది నగరంలోని మేధావుల్లో చర్చ మొదలైంది. దాదాపు రెండేళ్ళుగా ఈ ప్రాజెక్టు ప్రతిపాదనలకు ఇప్పటివరకు అతీగతీ లేకపోయిందనేది మేధావులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. పర్యాటకకేంద్రంగా కూడా తిరుపతి ఖ్యాతి చెందడంతో ఇక్కడ రోప్‌వే ఏర్పాటు అవసరం ఉందని ఇప్పటికే కేంద్రం గుర్తించింది. తదనుగుణంగా తిరుపతి ఎంపి డాక్టర్ గురుమూర్తి కూడా ప్రతిపాదనలు తయారుచేసి కేంద్రానికి నివేదించారు. అయితే ఇదిగో అదిగో అంటూ కాలయాపన జరుగుతుందే తప్ప ఇప్పటికీ ఆచరణకు నోచుకోలేదు. పైగా కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ఉండటం, రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం పాలన సాగిస్తుం డటంతో తిరుపతి ఎంపి వైసిపికి చెందిన నేత. మరీ ఆయన ప్రతిపాదనలు కార్యరూపం దాల్చుతాయనేది సందిగ్ధమే. తిరుపతి మీదుగా తిరుమలకు వస్తున్న యాత్రికుల సంఖ్య రోజురోజుకూ రెట్టింపవుతుండటం ఐదు లక్షల మంది నగర జనాభా దాటడం ఇవన్నీ దృష్టిలో ఉంచుకుని భవిష్యత్తు అవసరాల కోసం ఆధ్యాత్మిక నగరం తిరుపతిలో "రోప్ వే"ఏర్పాటు ఉందనేది అందరిలోనూ వ్యక్తమవుతున్న అభిప్రాయం. తిరుపతి నగరంలో నాలుగు కిలోమీటర్లు వరకు ఈ రోప్‌వే తీసుకురావాలనే ఆశయంతో తిరుపతి ఎంపి డాక్టర్ మద్దిల గురుమూర్తి రెండేళ్ళ క్రిందటే జాతీయ రహదారుల లాజిస్టిక్స్ మేనేజ్‌మెంట్ లిమిటెడ్ ముఖ్య నిర్వహణాధికారి ప్రకాష్ గౌర్‌తో చర్చించారు. ఈ ప్రాజెక్టు తీసుకువచ్చే దిశగా కీలకంగా ముందుకు కదిలారు. అయితే పర్వత మాల పరియోజన కార్యక్ర మం క్రింద తిరుపతి నగరం లో 'రోప్ వే' ఏర్పాటు చేసే విషయం ఎంతవరకు సాధ్య మనే అంశంపై కూడా కేంద్ర బృందం పరిశీలించింది. యాత్రాస్థలంగానే గాక పుణ్యక్షేత్రంగా తిరుపతి నగరం భాసిల్లు తుండటం, అంతర్జాతీయ స్థాయిలో ఖ్యాతిచెంద డంతో పలు ప్రైవేటు, కార్పొరేట్ సంస్థలు తమతమ కంపెనీలను ఏర్పాటుచేశాయి. ఐఐటి, ఐఐఎస్ఇఆర్, ఐదు ప్రధాన విశ్వవిద్యాలయాలు, ముఖ్యంగా తిరుమలకు వచ్చే భక్తుల సంఖ్య రెట్టింపవుతుండం వంటివి ఇక్కడ రోప్‌వే అవస రాన్ని తీసుకువస్తున్నాయి. రోజుకు సరాసరి లక్షమంది వరకు యాత్రికులు దేశ విదేశాల నుంచి తిరుపతికి వస్తున్నారు. తిరుపతికి సమీపంలోని రేణిగుంట విమానాశ్రయం అంతర్జాతీయంగా రూపుదిద్దుకోవడంతో విమానాల సంఖ్య, ప్రయాణీకుల రాకపోకలు పెరుగుతున్నాయి. ఈ నేపధ్యంలో తిరుపతి నగరం మీదుగా తిరుమలకు వెళ్ళే భక్తులు కూడా రెట్టింపవుతున్నారు. అటు యాత్రికులు ఇటు నగరవాసులు సాఫీగా ప్రయాణానికి నూతన మార్గాలను అన్వేషించాల్సిన అవసరం కూడా ఏర్పడుతోంది.



**ఇప్పటికే శ్రీనివాససేతు... తోడు 'రోప్‌వే'**

విస్తరిస్తున్న తిరుపతి నగరంతోబాటు పెరిగిపోతున్న నగరజనాభా, యాత్రికుల సంఖ్యకు తగ్గట్లు తిరుపతిలో ట్రాఫిక్ రద్దీని నియంత్రించేందుకు తిరుచానూరు మార్గం నుంచి కపిలతీర్థం కూడలి సమీపం వరకు శ్రీనివాససేతు వారధి అందుబాటులో ఉంది. దీనివల్ల రేణిగుంట విమానాశ్రయం వెళ్ళే యాత్రికులు, ప్రముఖులు, కడప హైదరాబాద్, చెన్నై, బెంగళూరు మహా నగరాలకు వెళ్ళే భక్తులు సులభంగా వారధిపై దూసుకెళుతున్నారు. ఇప్పుడు తిరుపతికి రోప్‌వే తీసుకువచ్చే దిశగా ఎంపి డాక్టర్ గురుమూర్తి కృషి ఎంతవరకు ఫలిస్తుందనేది ముందుముందు చూడాల్సిందే. ఈ రోప్‌వే 4కిలోమీటర్ల వరకు ఎక్కడ నుంచి ఎక్కడకు ఏర్పాటుచేస్తారనేది కార్యాచరణ రూపొందించాలి. తిరుపతిలో రోప్‌వేకు సాధ్యాసాధ్యాలను అధ్యయనం చేసినా బడ్జెట్‌లో కూడా నిధులు ఊసేలేకపోయింది.

# ఆగమశాస్త్ర విధానాల్లో అధికారులు జోక్యం చేసుకోవద్దు

**రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి**



నెల్లూరు, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త– విద్య: ఆలయాల పవిత్రత, ప్రసాదాల తయారీ, స్వామి వార్ల సేవలు తదితర అంశాలతో కూడిన ఆగమ శాస్త్ర విధివిధానాల్లో తమశాఖ అధికారులు జోక్యం చేసుకోవద్దని రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి పేర్కొన్నారు. ఆదివారం నెల్లూరు నగరంలోని మూలాపేటలో వెలిసియున్న శ్రీ మూలస్థానేశ్వర ఆలయ నూతన పాలక మండలి ప్రమాణ స్వీకార కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిధిగా పాల్గొని ప్రమాణస్వీకారం చేయించారు. మంత్రి ఆనం మాట్లాడుతు శివరాత్రి సందర్బంగా రాష్ట్రంలోని అన్నీ శైవక్షత్రల్లో నిర్వహించే ఉత్సవాల్లో భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఆలయాల్లో సామాన్యులకు పెద్దపేట వేయ్యాలన్న ముఖ్యమంత్రి చంద్రబాబు ఆలోచనల్లో భాగంగా త్వరితగతిన దర్శనం చేసేవిధంగా ఏర్పాట్లుచేస్తున్నా మన్నారు. ఆలయాల్లో భక్తుల మనోభావాలు, ఆలయ పవిత్రతను కాపాడేందుకు ఆగమ శాస్త్ర మండితులు, అర్చక స్వాములతో కలిసి అధికారులు పనిచేయ్యాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మున్సిపల్‌శాఖ మంత్రి పొంగూరు నారాయణ, నెల్లూరు కార్పోరేషన్ ఇన్‌చార్జ్ మేయర్ రూప్‌కుమార్‌యాదవ్, నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఎపి ఎన్‌జిఓస్ సంఘం అధ్యక్ష, కార్యదర్శులుగా ఆలపర్తి విద్యాసాగర్, డి.వి.రమణ



విజయవాడ, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త ప్రతినిధి: రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు చట్టబద్ధంగా లభించాల్సిన హక్కుల సాధనలో 75 ఏళ్ళగా ఏపీ ఎన్జీవో సంఘం అనుసరిస్తున్న విధానాల వల్లే సంఘం ఇప్పటికీ బలంగా పనిచేస్తోందని ఏపీ ఎన్జీవో సంఘం రాష్ట్ర అధ్యక్షులు అలపర్తి విద్యాసాగర్ అన్నారు. మూడు సంవత్సరాల కాల పరిమితితో నిర్వహించే రాష్ట్ర ఎన్నికలు ఆదివారం జరిగాయి. ఏకగ్రీవంగా జరిగిన ఈ ఎన్నికల్లో అధ్యక్షునిగా అలపర్తి విద్యాసాగర్ ప్రధాన కార్యదర్శిగా డివి రమణ విజయం సాధించారు. అధ్యక్ష కార్యదర్శులతో సహా నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార మహోత్సవ కార్యక్రమం గాంధీనగర్‌లోని జింఖానా గ్రౌండ్స్‌లో అత్యంత వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా హాజరైన ఉద్యోగులను ఉద్దేశించి విద్యాసాగర్ మాటాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు చట్టబద్ధంగా లభించాల్సిన ప్రతి హక్కును పరిరక్షించేందుకు ఏపీ ఎన్జీవో సంఘం కట్టుబడి ఉందన్నారు. గత ప్రభుత్వ పాలనా కాలంలో పేరుకుపోయిన ఆర్థిక భారాన్ని తగ్గించేందుకు ప్రభుత్వంతో దశల వారీగా చర్చలు జరిపిన ఫలితంగానే 50 శాతం బకాయిలు ఉద్యోగులు పొందగలిగారని గుర్తు చేశారు. ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఆరోగ్య సేవల అంశంలో ప్రభుత్వం నియమించిన కమిటీలో ఉద్యోగ సంఘాలకు కూడా కీలక పాత్ర పోషించే అవకాశం రావడం ఉద్యోగ సంఘాలకు లభించిన గౌరవ మన్నారు. అతి త్వరలో ఆరోగ్య సేవల సమస్య సంతృప్తికర స్థాయిలో పరిష్కారమవుతుందన్నారు. ఉద్యోగులు, ఉపాధ్యాయులు, కార్మికులు, పెన్షనర్లు, ఔట్సోర్సింగ్, కాంట్రాక్ట్ ఉద్యోగుల సమస్యల పరిష్కారంలో ఎప్పుడూ వెనకడుగు వేయకుండా అవసరమైతే పోరాటాలకు కూడా ఎప్పుడూ సిద్ధంగా ఉండే ఏకైక సంఘం మనదేనన్నారు. ఒక సంఘం బలంగా ఉండాలంటే సైన్యాధ్యక్షుడుతో పాటు అనుసరించే సైన్యం కూడా యువశక్తితో ఉండాలనే లక్ష్యంతో రాష్ట్ర కార్యవర్గంలో యువతరాన్ని ప్రోత్సహిస్తున్నామన్నారు. ఉద్యోగులకు ఎంతో కీలకమైన 12వ వేతన సవరణ సంఘం ఏర్పాటులో మన సంఘం కీలకపాత్ర పోషించనుందన్నారు. ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన డివి రమణ మాట్లాడుతూ ఎంతోమంది లబ్ద ప్రతిష్ఠులైన నాయకులు నిర్వహించిన పదవికి తనను ఏకగ్రీవంగా ఎన్నుకున్న జిల్లా కార్యవర్గాలకు ధన్యవాదాలు తెలుపుతున్నానన్నారు. వైద్య ఆరోగ్యశాఖలో ఎన్నో ఏళ్లుగా అపరిష్కృతంగా ఉన్న ప్రధాన సమస్యలను గత రెండేళ్లలో ఉద్యోగులు ఆశించిన సంతృప్తికర స్థాయిలో పరిష్కరించామన్నారు. మన రాష్ట్ర అధ్యక్షుని పనితీరును జిల్లా స్థాయి నాయకులు ఆదర్శంగా తీసుకోవాలన్నారు. నూతన కార్యవర్గం కూర్పులో కూడా రాష్ట్ర అధ్యక్షులు ఎంతో బాధ్యతతో, దార్శనికతతో ఏర్పాటు చేయటం సంఘం పట్ల ఆయనకు ఉన్న బాధ్యతను తెలియజేస్తుందన్నారు. రాష్ట్రంలోని 27 జిల్లాల నుంచి వేలమంది ఉద్యోగులు హాజరైన ఈ సభా వేదికపై సంఘానికి పూర్వ అధ్యక్షులుగా పనిచేసిన పలువురు నాయకులు నూతన కార్యవర్గాన్ని అభినందించారు

# తిరుమల లడ్డూ ప్రసాదం కల్తీ తీరని అపచారం

విజయవాడ ఫిబ్రవరి 8 ప్రభాతవార్త ప్రతినిధి: సమస్త సృష్టిని పాలిస్తూ మనల్ని రక్షించే వేంకటేశ్వరస్వామి కొలువైన తిరుమలలో ప్రసాదాల తయారీకి కల్తీ నెయ్యి వాడటం పరమ అపచారమని తమిళనాడులోని పెరంబుదూర్‌కు చెందిన ఎంబార్ జీయర్ స్వామి ఆందోళన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వంలో డబ్బు ఆశతో ఇలాంటి దారుణానికి ఒడిగట్టారన్నారు. తిరుమలలో లడ్డూ ప్రసాదం తయారీకి జంతు కొవ్వు, రసాయనాలతో తయారు చేసిన మిశ్రమాన్ని నెయ్యి పేరుతో వినియోగించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. కల్తీ నెయ్యి వ్యవహారంపై ఎంబార్ జీయర్ స్వామి శనివారం ఒక వీడియో విడుదల చేశారు. ప్రజలంతా తిరుపతి లడ్డూను సాక్షాత్తూ ఆ వేంకటేశ్వరస్వామి కరుణాకటాక్షంగా భావించి స్వీకరిస్తారు. ఎవరైనా తిరుమల వెళ్లి వచ్చి లడ్డూ ఇస్తే ఏడుకొండల వాడి అనుగ్రహం లభించిందన సంతోషిస్తారు. అంతటి పవిత్రమైన తిరుమల ప్రసాదంలో కల్తీ నెయ్యి వినియోగించడం హేయమైన చర్య. ఇలాంటి తప్పులు జరుగుతుంటే లోకక్షేమమే దెబ్బతింటుంది. ఈ కల్తీకి కారకులపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నాం అని ఎంబార్ జీయర్ స్వామి పేర్కొన్నారు. ఇకపై ఇలాంటి తప్పులు జరగకుండా ఏపీ ప్రభుత్వం, తిరుమల తిరుపతి దేవస్థానం ఒక కమిటీ ఏర్పాటు చేసి, నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు.

# కోర్టు భవనం ఎక్కి యువకుడు హల్‌చల్

- తనకు న్యాయం చేయాలంటూ నిమిషానికో మాట మాట్లాడిన వైనం
- నచ్చజెప్పడానికి ప్రయత్నించిన సివిల్ జడ్జి డి.దుర్గాకళ్యాణి
- జూనియర్ సివిల్ జడ్జి కోర్టువద్ద ఐదున్నర గంటలపాటు ఉత్కంఠ
- మానసిక స్థితి సరిగ్గా లేకనే ఇలా చేస్తున్నాడంటున్న కుటుంబ సభ్యులు





ఉరవకొండ, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త: ఉరవకొండ పట్టణంలోని జూనియర్ సివిల్ జడ్జీ కోర్టు భవనం పైకెక్కి ఉరవకొండ పట్టణానికి చెందిన బోయ రాజశేఖర్ అనే వ్యక్తి ఆత్మహత్య చేసుకుంటానంటూ హాల్‌చల్ చేయడం తీవ్ర కలకలం రేపింది. ఆదివారం 10 గంటల సమయంలో కోర్టు భవనం పైకెక్కిన అతను తనకు న్యాయం కావాలంటూ నిమిషానికో మాట మాట్లాడుతూ ఎవరైనా తనవద్దకు వస్తే పొడుచుకుంటానంటూ తన వెంట తెచ్చుకున్న ఇనుపు కడ్డీలను తలపించే పదునుగా ఉన్న దబ్బలను చూపుతూ హంగామా చేశాడు. అతని డిమాండ్ మేరకు సమాచారం అందుకున్న స్థానిక జూనియర్ సివిల్ జడ్జీ డి.దుర్గాకళా ్యణి కోర్టువద్దకు వచ్చి అతన్ని నచ్చజెప్పడానికి ప్రయత్నించినా ఫలితం లేకపోయింది. చివరికి అతన్ని పట్టుకొని కిందకు తీసుకురావడానికి పోలీసు, అగ్నిమాపక, అటవీ సిబ్బంది కోర్టు భవనంపైకి ఎక్కడంతో వారిని చూసి దబ్బలతో కడుపులోకి పొడుచుకోవడంతో అతన్ని స్థానిక ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

వివరాల్లోకి వెళితే... ఉరవకొండ పట్టణంలోని హమాలీ కాలనీలో నివాసముంటూ డ్రైవర్‌గా జీవనం సాగించే బోయ రాజశేఖర్ మానసిక స్థితి గత కొంతకాలంగా సరిగ్గా లేదని తెలుస్తోంది. ఈ క్రమంలో గత ఏడాది అక్టోబర్ 3వ తేదీన గొంతు కోసుకొని ఆత్మహత్యాయత్నం చేయడం, చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తీసుకెళితే అక్కడి నుండి తప్పించుకొని రోడ్డుపైకి పరుగులు తీయడం, పోలీసులు అతికష్టంమీద అతన్ని తీసుకొచ్చి చికిత్స చేయించడం అప్పుడు సంచలనం రేపింది. ఈక్రమంలో అతను కోలుకున్నా మానసిక స్థితి సరిగాలేకపోగా మూర్ఛవ్యాధి కూడా తోడుకావడంతో అనంతపురం ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శనివారమే డిశ్చార్జి అయి ఉరవకొండకు వచ్చినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

ఆదివారం ఉదయం 10 గంటల సమయంలో కోర్టు భవనంపైకి ఎక్కిన బోయ రాజశేఖర్ తన వెంట తెచ్చుకున్న ఇనుపు కడ్డీలను తలపించే పదునుగా ఉన్న దబ్బలను చూపుతూ తనకు న్యాయం చేయకుంటే వాటితో పొడుచుకుంటానని లేదా కిందకు దూకి చనిపోతానని వాళ్లను, వీళ్లను పిలిపించాలని నిమిషానికో మాట మాట్లాడుతూ పోలీసులతోపాటు అక్కడికి వచ్చిన అతని తల్లి నాగలక్ష్మి, భార్య లక్ష్మీదేవి, సోదరుడు, కొడుకు, ఇతర సన్నిహితులను ఇబ్బందులకు గురిచేశాడు. ఈ క్రమంలో కూడేరు సీఐ రాజు, ఉరవకొండ ఎస్ఐ జనార్ధన నాయుడు, అగ్నిమాపకశాఖ అధికారి భీమలింగయ్య పదే పదే నచ్చజెప్పే యత్నం చేసినా ఫలితం లేకపోయింది. పోలీసుల చొరవతో స్థానిక అడ్వకేట్ చిన్నరాయుడు నిచ్చెన ద్వారా కోర్టు భవనం పైకెక్కి అతనితో సమస్య ఏమిటో తెలుసుకునే ప్రయత్నం చేసినా ఫలితం లేకపోయింది.

తనకు మొబైల్ ఫోన్ కావాలని వీడియో తీసుకుంటానని అడగ్గా మొబైల్‌ను పైకి విసిరగా ఎవరికో ఫోన్ చేసేందుకు యత్నించి కాల్ కలవకపోవడంతో దాన్ని కిందకు విసిరాడు. జడ్జీను పిలిపిస్తే కిందకు వస్తానని చెప్పడంతో పోలీసులు, కోర్టు సిబ్బంది జడ్జీకు సమాచారం అందించారు. దీంతో మధ్యాహ్నం 2 గంటల సమయంలో జూనియర్ సివిల్ జడ్జీ డి.దుర్గాకళ్యాణి కోర్టువద్దకు చేరుకొని కిందకు వచ్చి సమస్య ఏమిటో చెబితే విచారించి న్యాయం చేస్తానని రాజశేఖర్‌ను నచ్చజెప్పే ప్రయత్నం చేసినా అతను ఒప్పుకోలేదు. దీంతో 3.30 గంటల సమయంలో పోలీసులు, అగ్నిమాపక, అటవీశాఖ సిబ్బంది రక్షణ కవచాలను ధరించి కోర్టు భవనంపైకి ఎక్కడంతో వారిని చూసి రాజశేఖర్ దబ్బలతో కడుపులోకి పొడుచుకోవడంతో చిన్నపాటి గాయం ఏర్పడింది. దీంతో అతన్ని అప్పటికే అక్కడికి రప్పించిన 108 అంబులెన్స్‌లో స్థానిక ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అక్కడ కూడా చికిత్సకు సహకరించకపోవడంతో పోలీసులు కాళ్ళు, చేతులు కట్టేసి చికిత్స చేయించారు. ఆపై అనంతపురం ఆసుపత్రికి రెఫర్ చేశారు.

# జొన్నవాడ కూడలి వద్ద పెన్నా నదిలో యువకుడి గల్లంతు

నెల్లూరు క్రైం, ఫిబ్రవరి 8, ప్రభాత వార్త: సరదాగా పెన్నానదిలో ఈతకు వెళ్లిన యువకుడు గల్లంతైన సంఘటన నెల్లూరు రూరల్ పరిధిలోని జొన్నవాడ కూడలి వద్ద ఆదివారం చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే నెల్లూరు నగరం సర్వేపల్లి కాలువకట్ట ప్రాంతానికి చెందిన గుణపాటి సంతోష్ కుమార్ స్థానికంగా ఓ ప్రైవేట్ కళాశాలలో డిగ్రీ మొదటి ఏడాది చదువుతున్నాడు.

ఆదివారం సెలవు కావడంతో పెన్నానదిలో సరదాగా ఈత కొట్టేందుకు స్నేహితులతో కలిసి జొన్నవాడ కూడలి వద్దకు చేరుకొని నదిలోకి దిగాడు. కొద్దిసేపటికి లోతు ఎక్కువ ఉన్న ప్రాంతంలోకి వెళ్లడంతో నదీ ప్రవాహంలో కొట్టుకు పోయినట్లు ప్రత్యక్ష సాక్షుల ద్వారా సమాచారం అందుకున్న రూరల్ పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని గాలింపు చర్యలు చేపట్టారు. సాయంత్రం 8 గంటల వరకు యువకుడి ఆచూకి లభించలేదు.

# చదరంగంలో ఉచిత శిక్షణ

విజయవాడ ఫిబ్రవరి 8 ప్రభాతవార్త ప్రతినిది: ఉచిత చదరంగం శిక్షణ. ప్రతి ఆదివారం ఉదయం 11 గంటల నుంచి 12 గంటల వరకు ఉంటుంది. మహాత్మాగాంధీ రోడ్డులోని ఠాగూర్ గ్రంథాలయం నందు ప్రతి ఆదివారం నిర్వహించే చదవటం మాకిష్టం కార్యక్రమంలో భాగంగా ఆరోజు ఉచితముగా చదరంగంపై శిక్షణా తరగతులు ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమం మందు రాజీవ్ సెక్రటరీ టిబిసిఎ వారి సౌజన్యంతో షేక్ ఖాసిం ఆర్బిటర్ విద్యార్థులకు ఉచితంగా చదరంగం నేర్పించనున్నారు. గ్రంథాలయాధికారి కే రమాదేవి మాట్లాడుతూ చదరంగం ఆట మాత్రమే కాదు మేధస్సును పెంచే విద్య అని చదరంగం నేర్చుకోవడం వలన పిల్లల్లో ఆలోచన శక్తి పెరుగుతుంది. పావులు కదలికలు, వ్యూహాలు గుర్తుంచుకోవడం వల్ల మెమరీ పెరుగుతుంది. సమస్యలను పరిష్కరించే నైపుణ్యం పెరుగుతుంది ఆటలో వచ్చే సమస్యలకు పరిష్కారం వెతకడం జీవితంలో కూడా ఉపయోగం పడుతుంది. ఓర్పు సహనం పెరుగుతుంది. క్రమశిక్షణ అలపడుతుంది. ఏకాగ్రత పెరుగుతుంది. ఒకే విషయంపై దృష్టి పెట్టడం అలవాటు అవుతుంది. ఇది పిల్లల వ్యక్తిత్వ వికాసానికి కూడా చాలా ముఖ్యం. కావున తల్లిదండ్రులు, స్కూల్ ఉపాధ్యాయులు మీ పిల్లలను పంపించి ఈ అవకాశాన్ని సద్వినియోగ పరుచుకోవలసినదిగా కోరుచున్నాను. ఈ కార్యక్రమంలో వివిధ స్కూల్స్ విద్యార్థులు తల్లిదండ్రులు గ్రంధాలయ సిబ్బంది వై ధనలక్ష్మి, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# విద్యార్థులకు ఉచితంగా కళ్ళజోళ్లు పంపిణి



విద్యార్థులకు కళ్ళజోళ్ళు పంపిణీ చేస్తున్న కలెక్టర్ లక్ష్మీశా, ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్

విజయవాడ, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త: ప్రభుత్వ, ఎయిడెడ్ పాఠశాలల్లో చదువుకుంటున్న విద్యార్థినీ విద్యార్థులకు ఉచితంగా కళ్ళజోళ్ళను పంపిణీ చేసారు. ఎన్‌టిఆర్ జిల్లా ఇ బ్రహీంపట్నం మండలం కొండపల్లి జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో కలెక్టర్ లక్ష్మీశా, మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్‌లు విద్యార్థులకు కళ్ళజోళ్ళు పంపిణీ చేసారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా కంటివైద్యపరీక్షలు నిర్వహిం చగా, మొత్తం 3,325 మంది విద్యా ర్దులు దృష్టిలోపం ఉన్నట్లు గుర్తించామన్నారు. వీరందరికీ ఉచితంగా కళ్ళజోళ్ళు ఇస్తున్నట్లు చెప్పారు. ఎమ్మెల్యే వసంత మాట్లాడుతూ భావిపౌరుల ఆరోగ్యాన్ని కాపాడేందుకు ప్రభుత్వం కృషిచేస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే విద్యార్దులకు మధ్యాహ్న భోజనం ద్వారా పౌష్టికాహారం అందించటంతోపాటు ఉచితంగా పుస్తకాలు ఇస్తున్న సంగతి గుర్తుచేసారు. విద్యార్దులు ప్రభుత్వం ఇస్తున్న ప్రోత్సాహన్ని సద్వినియోగం చేసుకుని ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. కొండపల్లి జిల్లాపరిషత్ బాలికల ఉన్నత పాఠశాల 36వ వార్షికోత్సవ వేడుకల్లో మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్‌తో కలిసి జిల్లాకలెక్టర్ లక్ష్మీశా పాల్గొన్నారు. ఈసందర్భంగా విద్యార్దుల పరేడ్‌ను, సాంస్కృతిక కార్యాక్రమాలను తిలకించారు.



# తాగునీటి పైపులైన్ పనులకు శంకుస్థాపన

కావలి (నెల్లూరు), ఫిబ్రవరి 8 ప్రభాతవార్త: నెల్లూరు జిల్లా కావలి వైకుంఠపురం పెదపవని రోడ్డులోని ఎన్‌టిఆర్ విగ్రహం వద్ద 15వ ఆర్థిక సంఘం నిదులు కింద రూ.23.50 లక్షల అచంనాతో చేపట్టనున్న తాగునీటి సరఫరా పైపులైన్ పనులకు కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటక్రిష్ణారెడ్డి ఆదివారం శంఖుస్థాపన చేశారు.

ఈ నూనత పైపులైన్ వల్ల 31, 35, 36, 38 వార్డుల ప్రజలకు నీటిసరఫరా మరింత మెరుగుపడుతుందని ఎమ్మెల్యే తెలిపారు. తాగునీటి ఇక్కట్లు తొలగిస్తున్నందుకు ఎమ్మెల్యేకు స్థానికులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షులు గుత్తికొండ కిషోర్‌బాబు, గుంటుపల్లి రాజ్‌కుమార్‌చౌదరి, మున్సిపల్ కమిషనర్ శ్రావన్‌కుమార్, డిప్యూటీ ఈఈ పి.సాయిరాం, ఏఈ టి.వినోద్‌కుమార్, మున్సిపల్ స్వర్ణ వార్డుల సిబ్బంది ఆయా వార్డుల ఇన్‌చార్జ్‌లు, నాయకులు పాల్గొన్నారు.

# నెల్లూరును పర్యావరణహిత నగరంగా మారుస్తాం

**- పురపాలక శాఖ మంత్రి నారాయణ స్పష్టీకరణ**



నెల్లూరు, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త– వైద్యం: నెల్లూరు నగర అభివృద్ధికి మంత్రి నారాయణ పక్కా ప్రణాళికతో ముందుకు దూసుకెళ్తున్నారు. 39వ డివిజన్ మూలపేట, 13వ డివిజన్ యాలమవారి దిన్నెలో ఎన్టీఆర్ సుజల వాటర్ ప్లాంట్‌ను మంత్రి ప్రారంభించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ గత ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల వాటర్ ప్లాంట్స్ కోసం వెచ్చించిన 2.60 కోట్ల ప్రజాధనం వృధా అయిందన్నారు. నిలిచిపోయిన 60 ప్లాంట్లను పునరుద్దరిస్తున్నామని ప్రకటించారు. ఇప్పటికే 26 ప్లాంట్లు అందుబాటులోకి వచ్చాయని, పేదలకు కేవలం 2 రూపాయలకే 20 లీటర్ల మినరల్ వాటర్ అందిస్తున్నామన్నారు.

నగరంలో 50 కోట్లతో డ్రైనేజీ పనులను జూన్ నాటికి పూర్తి చేసి దోమల నుండి విముక్తి కలిగిస్తానన్నారు. ఆ వెంటనే నాణ్యమైన రోడ్ల నిర్మాణం చేపడతామని మంత్రి నారాయణ హామీ ఇచ్చారు. విద్యారంగ అభివృద్దిలో భాగంగా 15 పాఠశాలలను అంతర్జాతీయ ప్రమాణాల తో సిద్దం చేస్తున్నామన్నారు.

నెల్లూరును పర్యావరణ హిత నగరంగా మారుస్తున్నా మని స్పష్టం చేశారు. నగర అభివృద్దిలో భాగంగా ప్రజలందరూ ఇంటింటికి డ్రైనేజీ కనెక్షన్లు తీసుకుని భాగస్వాములు కావాలని మంత్రి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి మేయర్ రూప్ కుమార్ యాదవ్, కమీషనర్ నందన్, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ తాళ్ళపాక అనురాధ, నగర పార్టీ అధ్యక్షుడు మామిడాల మధు, 39వ డివిజన్ క్లస్టర్ ఇన్‌చార్జి అన్నంగి ప్రసాద్, ప్రెసిడెంట్ మనోహర్, వైస్ ప్రెసిడెంట్ మురళి మోహన్, జనరల్ సెక్రటరీ గౌతమ్ మధురెడ్డి, స్థానిక టీడీపీ ముఖ్య నేతలు నాయకులు పాల్గొన్నారు.

# కొండవీడు చరిత్రను అందరూ తెలుసుకోవాలి




## పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్

యడ్లపాడు (పల్నాడుజిల్లా), ఫిబ్రవరి 8, ప్రభాతవార్త: రెండురోజులపాటు ఆహ్లాదకర వాతావరణంలో జరిగిన ఉత్సవాలలో భాగంగా ఆదివారం ఉత్సవాలను రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ తన సహచర నరసరావుపేట శాసనసభ్యులు చదలవాడ అరవింద్ బాబుతో కలిసి ప్రారంభించారు. తొలుత మొట్టమొదటిసారి కొండవీడు కోటకు విచ్చేసిన కందుల దుర్గేష్‌కు స్థానిక శాసనసభ్యులు, మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు, జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా, ఆర్డీవో మధులత లుపుషగుచ్ఛం ఇచ్చి ఘనస్వాగతం పలికారు. అనంతరం కేరళ సాంప్రదాయ నృత్యాలతో కొండవీడు కోటకు తోడ్కొని వెళ్ళారు. అనంతరం కొండపై గొలుసుకట్టు చెరువులలో ఏర్పాటు చేసిన బోటింగ్ వద్దకు వెళ్ళి స్వయంగా బోటు షికారు చేశారు. తదనంతరం ఏర్పాటు చేసిన విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు తిలకించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభా కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ కొండవీడు చరిత్ర అందరూ తెలుసుకోవలసిన అవశ్యకత ఎంతైనా ఉందని పేర్కొన్నారు. అనాటి పాలకులు ఎంతో ముందుచూపుతో ఏర్పాటు చేసిన గొలుసుకట్టు చెరువులు అద్భుతమని పేర్కొన్నారు. గత వైసీపీ ప్రభుత్వం టూరిజంను పూర్తిగా అశ్రద్ధ చేసిందని విమర్శించారు. ఇప్పుడున్న మన ప్రభుత్వం ఎంతో ముందుచూపుతో దాదాపు రూ.30 వేల కోట్లు పర్యాటకానికి కేటాయింపులు జరిగాయని తెలిపారు. కొండవీడు కోటకు రూ.110 కోట్ల వ్యయంతో అభివృద్ధికి నాంది పలుకుతామని మంత్రి కందుల దుర్గేష్ తెలిపారు. శ్రీ లక్ష్మీనరసింహా స్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజలు జరిపించిన అనంతరం బోటు షికారులో పాల్గొన్నారు. కార్యక్రమంలో కలెక్టర్లు కృత్తికా శుక్ల, హిమాన్షు శుక్ల పాల్గొన్నారు.

కొండవీటి కోట ఉత్సవాలకు కనివిని ఎరుగని ఏర్పాట్లు చేసిన స్థానిక శాసనసభ్యులు పుల్లారావు మరియు జిల్లా యంత్రాంగం కృషి అభినంద నీయమని పేర్కొన్నారు. ఇకపై ప్రతి సంవత్సరం కొండవీడు ఉత్సవాలు నిర్వహిస్తామని సభికుల హర్షధ్వానాల మధ్య ప్రకటించారు. అనంతరం నరసరావుపేట శాసనసభ్యులు చదలవాడ అరవింద్ బాబు మాట్లాడుతూ ప్రత్తిపాటి నేతృత్వంలో కొండవీడు ఉత్సవాలు విజయవంతం అయ్యాయని, అలాగే రాబోయే మహాశివరాత్రినాడు జరగనున్న కోటప్పకొండపై జరగనున్న తిరునాళ్ళ కూడా విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం ఉత్సవాలకు విచ్చేసిన మంత్రి దుర్గేష్‌కు, సహచర శాసనసభ్యులు అరవింద్ బాబుకు జిల్లా కలెక్టర్ కృత్తిక శుక్లా జ్ఞాపికలు అందజేశారు.

# రూ.1,116 టిక్కెట్‌కు అంతరాలయ దర్శనం




## వాడపల్లి దేవస్థాన ట్రస్టు కీలక నిర్ణయాలు

## విఐపి సిఫార్సులకూ టిక్కెట్ తప్పనిసరి

## ఉద్యోగుల సెల్ ఫోన్లు కట్

విజయవాడ, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త ప్రతినిధి: కోనసీమ తిరుమల గా ప్రసిద్ధి చెందిన వాడపల్లి వెంకటేశ్వర స్వామి దేవస్థానం ట్రస్ట్ పలు కీలకమైన నిర్ణయాలు తీసుకుంది. కొద్దిరోజుల క్రితం బాధ్యతలు చేపట్టిన ఈ ట్రస్ట్ చైర్మన్ ముదునూరి వెంకటరాజు అధ్యక్షతన జరిగిన సమావేశంలో తీసుకున్న నిర్ణయాలు భక్తుల ప్రశంసలు అందుకుంటున్నాయి. ముఖ్యంగా శనివారం రూ.1,116 వేదాశ్వీరచనం దర్శనం టిక్కెట్ విషయంలో భక్తుల మన్నలను అందుకుంటుంది. ఈ టిక్కెట్ పై ఇద్దరకు అవకాశం ఉంటుంది. అయితే భక్తుల రద్దీని దృష్టిలో పెట్టుకుని వీరికి స్వామి వారి అంతరాలయ దర్శనం దక్కడం లేదు. అందుకనే ఈ టికెట్ తీసుకున్న వారందరికీ ఈ శనివారం నుంచి అంతరాలయ దర్శనం కల్పించారు. ఈ ఒక్కరోజు సుమారు రూ.18లక్షల ఆదాయం ఈ టిక్కెట్టు ద్వారా వచ్చాయి.

ఇక విఐపిల పేరుతో అనేక మంది శనివారం ఈ అంతరాలయ దర్శనం చేసుకునేవారు. అయితే ఇప్పుడు వారికి కూడా అవకాశం ఉంటుంది. కాని 200 రూపాయలు టిక్కట్టు తీసుకోవాల్సి ఉంటుంది. ఎమ్మెల్యేలు, ధర్మకర్తల మండలి సభ్యులు వంటి వారి సిఫార్సు లేఖలు ఉన్నవారికి రూ.200 టిక్కెట్ తప్పనిసరి చేశారు. దేవస్థానం ఆదాయానికి గండి పడకుండా తీసుకున్న ఈ నిర్ణయాలు భక్తుల ప్రశంసలు అందుకుంటున్నాయి.

అదేవిధంగా శనివారం ఇందులో పనిచేసే సుమారు 250 మంది ఉద్యోగుల సెల్ ఫోన్ లు కూడా ఆఫీసులో అప్పజెప్పాల్సి ఉంటుంది. ఈ ఉద్యోగులకు రికమండేషన్ ఫోన్లు అధికంగా రావడం వల్ల కూడా సమస్యలు తలెత్తుతున్నాయని పాలకవర్గం గుర్తించి ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తుంది. ముఖ్యమైన ఐదుగురు అధికారులకు మినహా ఎవరికీ వచ్చే శనివారం నుంచి ఫోన్ సౌకర్యం ఉండకపోవచ్చు.

అలాగే దేవస్థానంకు రూ.10 వేలు విరాళంగా ఇచ్చే దాతలకు దేవస్థాన జ్ఞాపికతో పాటు ప్రత్యేక వేదాశ్వీరచనం అందించడానికి కూడా చర్యలు తీసుకుంటున్నారు. మొత్తానికి ఈ నూతన ధర్మకర్తల మండలి తీసుకుంటున్న నిర్ణయాలు సర్వత్రా చర్చనీయాంశంగా మారాయి. ఉచిత విఐపి దర్శనాలు దాదాపుగా నిలిచిపోయే పరిస్థితులు నెలకొన్నాయి. వీటి అమలుకు కట్టుదిట్టమైన చర్యలు చేపడుతున్నారు.

# కిడ్నీ రోగులకు సదుపాయాలు కల్పించండి

## - సిఎం చంద్రబాబుకు సిపిఎం బహిరంగ లేఖ



విజయవాడ, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త ప్రతినిధి: ఎన్‌టిఆర్ జిల్లా కిడ్నీ బాధిత మండలాల్లో రోగులకు అవసరమైన మౌలిక సదుపాయాలు, మందులు, తాగునీరు, ఆస్పత్రులు తదితర సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు కోరారు. ఈ మేరకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు ఆదివారం బహిరంగ లేఖ రాశారు. ఎన్‌టిఆర్ జిల్లా ఎ.కొండూరు, గంపలగూడెం, తిరువూరు, విస్సన్నపేట, రెడ్డిగూడెం, మైలవరం, జి కొండూరు, కొండపల్లి, ఇబ్రహీంపట్నం, వీరులపాడు, నందిగామ, జగ్గయ్యపేట, వత్సవాయి, పెనుగంచిప్రోలు, విజయవాడ రూరల్ మండలాల్లో 2,500 మంది కిడ్నీ వ్యాధితో బాధపడుతున్నారని వివరించారు. జిల్లాలో నాలుగు డయాలసిస్ సెంటర్లు ఉన్నప్పటికీ నాలుగేళ్లలో 300 మంది ఈ వ్యాధితో మరణించారని ఆందోళన వ్యక్తం చేశారు. 15 తండాలలో గిరిజన ప్రజలు అత్యధికంగా ఉన్న ఏ కొండూరు మండలంలో సుమారు వెయ్యి మందికి పైగా కిడ్నీ పేషెంట్లు ఉన్నారని పేర్కొన్నారు. వ్యాధి ప్రారంభం నుంచి వైద్య సహాయం అందిస్తే నియంత్రించొచ్చని, దీనికోసం కిడ్నీ ఆస్పత్రి నిర్మాణం చేపట్టాలని నిపుణులు సూచించారని వివరించారు. ఈ ప్రాంతంలో కిడ్నీ ఆస్పత్రి నిర్మాణానికి ప్రభుత్వం అవసరమైన నిధులు మంజూరు చేయాలని కోరారు. డయాలసిస్ చేస్తున్న సమయంలో రక్తం అత్యవసరంగా అవసరమవుతుందని పేర్కొన్నారు. బ్లడ్ యూనిట్ అందుబాటులో లేదని వివరించారు. రోగికి అవసరమైన సోడియం బైకార్బొనెట్ 500 ఎంజి సరఫరా లేదంటున్నారని తెలిపారు. కాబట్టి అవసరమైన మందులు అందుబాటులో ఉంచాలని కోరారు. ఎ కొండూరు పిహెచ్‌సిలో ఫార్మాసిస్ట్, ల్యాబ్ టెక్నీషియన్లు లేరని, సూపర్ వైజర్లు నలుగురిలో ఇద్దరు మాత్రమే ఉన్నారని వివరించారు. డయాలసిస్ బెడ్లు ప్రస్తుతం నాలుగు మాత్రమే ఉన్నాయని వివరించారు. కావున రోగులకు అవసరమైన మౌమోలిక సదుపాయాలు ఏర్పాటు చేయాలని కోరారు. పై ఇబ్బందుల వల్ల రోగులు విజయవాడ ప్రైవేట్ ఆస్పత్రిల్లో డయాలసిస్ చేయించుకుంటున్నారని, ఆ ఖర్చు తడిపి మోపెడవుతుందని పేర్కొన్నారు. రోగులకు పౌష్టికాహారం కొంతకాలం అందించి నిలిపివేశారని, దీనిని పునరుద్ధరించేందుకు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# బిసిలకు బడ్జెట్లో 20వేల కోట్లు కేటాయించాలి

- బిసి సబ్ ప్లాన్ కు నిధులు కేటాయించాలి
- బిసి గురుకులాలు బిసి హాస్టల్స్ సంఖ్యను పెంచాలి
- బ్యాంకులతో సంబంధం లేకుండా రుణాలు ఇవ్వాలి
- ఆంధ్రప్రదేశ్ బిసి సంఘం రాష్ట్ర అధ్యక్షులు మారేష్




విజయవాడ, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త: ఆంధ్ర ప్రదేశ్ బిసి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ ఎన్ మారేష్ ఆంధ్రప్రదేశ్ బిసి సంఘం ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు యార్లగడ్డ సందీప్ అధ్యక్షతన స్వరాజ్ మైదానంలోని అంబేద్కర్ విగ్రహం దగ్గర వచ్చే బడ్జెట్ సమావేశాల్లో రాష్ట్రంలోని బిసిలు జనాభా దామాషా ప్రకారం రూ.20 వేల కోట్ల కేటాయించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో బిసిల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని బ్యాంకు లతో సంబంధం లేకుండా బీసీలకు నేరుగా రుణాలు అందజే యాలన్నారు. రాష్ట్రవ్యాప్తంగా బిసి గురుకులాల సంఖ్య 200కు పెంచి సొంత భవనాలు నిర్మించాలన్నారు. బిసి సంక్షేమ హాస్టల్స్ సంఖ్యను బిసిల జనాభా కనుగుణంగా పెంచి మెరుగైన సౌకర్యాలు కల్పించాలని, బిసిలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దాలని పారిశ్రామిక రంగానికి సంబంధించి చిన్న తరహా మధ్యతరహా పరిశ్రమలు స్థాపనకు ప్రోత్సాహాలు అంద జేయాలని, బిసి సబ్ ప్లాన్‌లో కేటాయించిన బడ్జెట్ కేవలం బిసి వర్గాలకు మాత్రమే వినియోగించేలా చూడాలని, బిసి మహిళలకు స్వయం ఉపాధి కింద రుణాలు మంజూరు చేయాలని, బిసి విద్యార్థులకు స్కాలర్షిప్లు పెరిగిన ఖర్చులకు అనుగుణంగా పెంచాలని, విశ్వవిద్యాలయాలలో పరిశోధక విద్యార్థులకు రీసెర్చ్ ఫెలోషిప్పు అందజేయాలని, బిసి కులవృత్తులను ఆదుకోవడానికి టాస్క్ ఫోర్స్ కమిషన్ ఏర్పాటు చేయాలని, ఆదరణ పథకాన్ని పునరుద్ధరించి అర్హత ప్రామాణికంగా లబ్ధిదారుల ఎంపిక చేయాలని డిమాండ్ చేశారు. ఎన్టీఆర్ జిల్లా ప్రధాన కార్యదర్శి యల్ల బాబు మాట్లాడుతూ బిసి కార్పొరేషన్లకు వారి జనాభా ఆధారంగా బడ్జెట్ కేటాయించాలని వచ్చే అసెంబ్లీ సమావేశాల్లోనే బిసిల రక్షణచట్టం బిల్లుకు చట్టరూపం కల్పించాలని కోరారు. కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా బిసి సంఘం అధ్యక్షులు యార్లగడ్డ సందీప్, ఎన్టీఆర్ జిల్లా బిసి సంఘం ప్రధాన కార్యదర్శి రాధారపు ఎల్ల బాబు, బిసి సంఘం సెంట్రల్ నియోజకవర్గం అధ్యక్షులు వెంకటరమణ, తూర్పు నియోజకవర్గ బిసి సంఘం అధ్యక్షులు రొయ్యూరు వాసుకుమార్ భవ్య, పి.దుర్గాప్రసాద్, ఎన్.శంకర్, ఎమ్.సతీష్, ఎమ్.రవి, ఆనంద్, పలువురు బిసి సంఘాల నాయకులు పాల్గొన్నారు.



# వేదోక్తంగా సూర్యోపాసన

ఇంద్రకీలాద్రి, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త: ఇంద్రకీలాద్రిపై వెలసిన శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానంలో ఆదివారం నాడు సూర్యోపాసన పూజలు అత్యంత వైభవంగా నిర్వహించబడ్డాయి. లోక కళ్యాణం కోసం, భక్తుల ఆరోగ్య ప్రాప్తి కోసం వేద మంత్రోచ్ఛారణల మధ్య సూర్య భగవానుడికి ప్రత్యేక అర్చనలు, నమస్కారాలు నిర్వహించారు. భక్తులు విశేష సంఖ్యలో పాల్గొన్నారు. ఆదివారం కావడంతో పెద్దఎత్తున తరలి వచ్చిన భక్తులకు సులభంగా దర్శనమయ్యేలా ఇఒ చర్యలు తీసుకునానరు.




### దుర్గాఘాట్లో పూడికతీత :

దుర్గా ఘాట్ వద్ద భక్తుల సౌకర్యార్థం చేపట్టిన పనులను ఇంజనీరింగ్ విభాగం యుద్ధప్రతిపాదికన నిర్వహిస్తోంది. నదీ ప్రవాహం ఎక్కువగా ఉన్న చోట భక్తుల రక్షణ కోసం కొత్తగా సేఫ్టీ గ్రిల్స్ (భద్రతా కంచెలు) ఏర్పాటు చేశారు. శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానం ఇఒ వికె సీనా నాయక్ ఆదేశాల మేరకు పనులు నిర్వహిస్తున్నారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని, ఘాట్ పరిసరాల్లో పారిశుధ్య పనులను నిరంతరం పర్యవేక్షించాలని ఇంజనీరింగ్ మరియు శానిటేషన్ సిబ్బందిని ఇ.ఓ ఆదేశించారు. భక్తులు క్రమశిక్షణతో స్నానాలు ఆచరించేలా క్యూ లైన్ల క్రమబద్ధీకరణ మరియు సూచిక బోర్డులను ఏర్పాటు చేయాలన్నారు. దుర్గా మల్లేశ్వర స్వామి వారిని దర్శించుకునేందుకు వచ్చే భక్తులకు ఎక్కడా అసౌకర్యం కలగకూడదనే ఉద్దేశంతో ఈ పనులను అత్యంత వేగంగా పూర్తి చేయాలని ఆదేశాలిచ్చారు.

# సైబర్ నేరగాళ్లపై పోలీసుల ఉక్కుపాదం

**జనవరిలో దేశవ్యాప్తంగా 37 మంది అరెస్టు**

**రూ.67 కోట్ల అక్రమ లావాదేవీల గుర్తింపు**

**రూ.71.91 కోట్ల నగదు బాధితులకు అందచేత**

**హైదరాబాద్, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త:** జంట నగరాలలో సైబర్ నేరగాళ్లపై సైబర్ క్రైం పోలీసులు ఉక్కుపాదం మోపుతున్నారు. గత జనవరిలో దేశ వ్యాప్తంగా ఏడు రాష్ట్రాలలో దాడులు చేసి నగరంలో జరిగిన నేరాలతో సంబంధం వున్న 37 మంది నేరగాళ్లను అరెస్టు చేశారు. ఈ సంద ర్భంగా ఈ నేరగాళ్ల పలు రకాల మోసాల వల్ల 65 కోట్ల రూపాయలను కాజేసినట్లు పోలీసులు గుర్తించారు. అరెస్టయిన 37 మంది నేరగాళ్ల వల్ల నగరంలో వెలుగు చూసిన 26 కేసులకు సంబంధించిన మిస్టరీ వీడింది. జనవరి నెలలో మొత్తం సైబర్ నేరాలకు సంబంధించిన కేసులు 117 కాగా ఇందులో ఇన్వెస్ట్‌మెంట్ మోసాలు రెండు వుండగా సోషల్ మీడియా కేసులు నాలుగు వున్నాయి. బిజినెస్, గేమింగ్, జాబ్ ఫ్రాడ్స్ కేసులు ఐదు వున్నాయి. ఈ సందర్భంగా నేరగాళ్ల నుంచి ఆయా కేసులకు సంబంధించి 71 కోట్ల 91 లక్షల 371 రూపాయలను జప్తు చేసి దీనిని బాధితులకు అం దజేశారు. కాగా అరెస్టయిన 37 మంది నేరగాళ్ల దేశ వ్యాప్తంగా జరిగిన 86 కేసుల్లో నిందితులు కావడం గమనార్హం. వీరి బ్యాంకు ఖాతాలలో 65 కోట్ల లావాదేవీలు జరిగినట్లు పోలీసులు గుర్తించారు. నిందితుల నుంచి 26 సెల్‌ఫోన్లు, 79 సిం కార్డులు, 62 డెబిట్ కార్డులు, 57 చెక్కు బుక్కులు ఇంకొన్ని వస్తువులను జ ప్తు చేశారు. కాగా సైబర్ నేరాల పట్ల అన్ని వర్గాల వారు నిరంతరం అప్రమత్తంగా వుండాలని నగర అదనపు పోలీసు కమిషనర్ (క్రైం అండ్ సిట్) శ్రీనివాసులు కోరారు.

# రేణిగుంట వద్ద రోడ్డు ప్రమాదం

## అన్నమయ్య జిల్లావాసి మృతి



రేణిగుంట ఫిబ్రవరి 8 ప్రభాతవార్త: పూతలపట్టు- నాయుడుపేట జాతీయ రహదారిపై రేణిగుంట మండలం గుత్తి వారిపల్లె గ్రామం వద్ద ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో అన్నమయ్య జిల్లా కె.వి పల్లి మండలం గర్నిమిట్ట పంచాయతీ కొండారెడ్డిపల్లి గ్రామానికి చెందిన ఆర్.రామకృష్ణ మృతి చెందాడు. రేణిగుంట అర్బన్ పోలీసుల కథనం మేరకు ఆర్.రామకృష్ణ శనివారం రాత్రి శ్రీకాళహస్తి ఐఎస్ఎస్ఈఆర్ కాలేజీ నందు సెక్యూరిటీ గార్డ్‌గా విధులు నిర్వహించి ఆదివారం ఉదయం ద్విచక్ర వాహనంపై స్వగ్రామం వెళుతుండగా రేణిగుంట మండలం గుత్తి వారి పల్లె గ్రామం వద్ద జాతీయ రహదారిపై గుర్తుతెలియని వాహనం వేగంగా ఢీకొని వెళ్లిపోయింది. ఈ ప్రమాదంలో అతని తల గుర్తుపట్టడానికి వీలు లేకుండా మెదడు బయటకు వచ్చి అక్కడికక్కడే మృతిచెందాడు. విషయం తెలుసుకున్న అర్బన్ పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని మృతదేహాన్ని స్వాధీనం చేసుకున్నారు. మృతదేహాన్ని శవ పరీక్ష నిమిత్తం తిరుపతి రుయా ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# పార్కు చేసిన కారులో మూడు మృతదేహాలు!



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 8:** రాజధాని ఢిల్లీలో పీరాగఢి ఫ్లైఓవర్‌పై పార్క్ చేసి ఉన్న కారులో ఒక మహిళతో సహా ముగ్గురు వ్యక్తులు మృతిచెంది కనిపించారు. ప్రాథమికంగా వీరు విషం సేవించి ఆత్మహత్య చేసుకుని ఉండవచ్చని పోలీసులు అనుమానిస్తున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, మృతులను రన్‌హోలా ప్రాంతానికి చెందిన రణధీర్ సింగ్ (62), శివ్ నరేశ్ (42), జహంగీర్‌పురికి చెందిన లక్ష్మి సింగ్ (40)గా గుర్తించారు. వీరు ప్రయాణిస్తున్న కారు రణధీర్ సింగ్‌కు చెందినదిగా తేలింది. అందిన సమాచారం మేరకు ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు, ఫ్లైఓవర్‌పై నిలిపి ఉన్న కారును గమనించారు. లోపల ముగ్గురూ మరణించినట్లు నిర్ధారించారు. మృతదేహాలపై ఎలాంటి గాయాలు లేదా ప్రతిఘటనకు సంబంధించిన ఆనవాళ్లు లేకపోవడంతో ఇది ఆత్మహత్యేనని పోలీసులు ప్రాథమిక నిర్ధారణకు వచ్చారు. దోపిడీ లేదా దొంగతనం జరిగినట్లు కూడా ఎలాంటి ఆధారాలు లభించలేదు. దీంతో ఈ ఘటనపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ప్రస్తుతం మృతదేహాలను పోస్టు మార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. పోస్టుమార్టం నివేదిక వచ్చిన తర్వాత మరణానికి కచ్చితమైన కారణం తెలుస్తుందని అధికారులు తెలిపారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకుని, అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తున్నట్లు సీనియర్ పోలీస్ అధికారులు వెల్లడించారు. ఈ సంఘటనతో స్థానికంగా భయాందోళనలు నెలకొన్నాయి.

# అడవిపంది దాడిలో రైతుకు తీవ్రగాయాలు



పెంచికల్‌పేట, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త: కుమ్రంభీం జిల్లా పెంచికల్‌పేట మండలం కొండపల్లి గ్రామానికి చెందిన రైతు డబ్బుల పోచయ్య ఆదివారం ఉదయం వ్యవసాయ పనుల నిమిత్తం పత్తి చేనుకు వెళ్లగా. ఈ క్రమంలో చెట్ల పొదల్లో దాగి ఉన్న అడవిపంది ఒక్కసారిగా దాడి చేయడంతో పోచయ్య తీవ్రంగా గాయపడ్డాడు. ఆకస్మిక దాడిని గమనించిన చుట్టపక్కల చేన్లలో పని చేస్తున్న రైతులు పరుగున అక్కడికి చేరుకొని అడవిపందిని తరిమేశారు. అనంతరం గాయపడిన పోచయ్యను వెంటనే ఆసుపత్రికి తర లించారు. ప్రస్తుతం ఆయనకు చికిత్స కొనసాగుతుందని కుటుంబ సభ్యులు తెలిపారు. అడవి జంతువుల సంచారం పెరగడంతో రైతులు భయాందోళనకు గురవుతున్నారు. అటవీశాఖ అధికారులు స్పందించి తగినచర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# ఆన్‌లైన్ గేమింగ్ వ్యవహారంలో జిఎస్టీ ఇంటెలిజెన్స్ దాడులు

## హైదరాబాద్, ముంబయి, ఢిల్లీలో సోదాలు

## ఐదువేల కోట్ల అక్రమ లావాదేవీల గుట్టురట్టు

**హైదరాబాద్, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త:** దేశంలో అక్రమంగా కొనసాగుతున్న ఆన్‌లైన్ గేమింగ్ వ్యవహారంపై హైదరాబాద్ జీఎస్‌టీ ఇంటెలిజెన్స్ అధికారులు ఆదివారం హైదరాబాద్ సహా ముంబయి. ఢిల్లీ నగరాలలో ఏక కాలంలో దాడులు చేశారు. ఈ సందర్భంగా ఐదు వేల కోట్ల రూపా యల ఆన్‌లైన్ గేమింగ్‌కు సంబంధించిన సిండి కేట్‌ను రట్టు చేశారు. ఈ సిండికేట్‌కు ముంబయికి చెందిన ప్రభుకుమార్, హైదరాబాద్ వాసి రాజశేఖర్‌రెడ్డి ప్రధాన సూత్రధారులుగా గుర్తించారు. ఐదేళ్లుగా వీరు ఆన్‌లైన్ గేమింగ్ నిర్వహిస్తూ వేల కోట్ల రూపాయల లావాదేవీలు నిర్వహించినట్లు హైదరాబాద్ జీఎస్‌టీ ఇంటెలిజెన్స్ అధికారులు గుర్తించారు. జీఎస్‌టీ ఎగవేత, అక్రమ లావాదేవీలపై అధికారులు సోదాలు చేబట్టారు. ఈ సందర్భంగా భారీగా అక్రమ లావాదేవీలకు సంబంధించిన పత్రాలను అధికారులు గుర్తించి వాటిని జప్తు చేశారు. దాడుల సందర్భంగా మూడు నగరాలలో కొంద రు అనుమానితులను అధికారులు అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. సోమవారం వీరిని అరెస్టు చూపించే వీలుంది.



ప్రభుకుమార్



రాజశేఖర్‌రెడ్డి

# మీరట్ మిలటరీ శిక్షణ కేంద్రంలో డేగలకు తర్ఫీదు

# శత్రు డ్రోన్లను కూల్చి వేసే డేగలు!

**హైదరాబాద్, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త:** దేశ సరిహద్దుల్లో బిఎస్‌ఎఫ్‌తో పాటు మిలటరీ జవాన్లకు తోడుగా శత్రు దేశాల డ్రోన్లపై దండయాత్ర చేసేందుకు సరికొత్త అస్త్రాలను రక్షణ శాఖ తయారు చేసింది. ఇప్పటి వరకు డ్రోన్లను తుపాకులు లేదా చిన్నపాటి తోపుతో కూల్చి వేస్తుండగా దీనికి బదు లుగా ప్రత్యేకంగా శిక్షణ పొందిన డేగలను రంగంలో దించారు. ఇటీవల కాలంలో పాకిస్తాన్‌కు సరిహద్దులో గల రాజస్తాన్, పంజాబ్, జమ్మూ కాశ్మీ ర్ రాష్ట్రాలలో పాకిస్తాన్ నుంచి పెద్ద సంఖ్యలో డ్రోన్లు తరచూ వస్తున్నాయి. ఇందులో కొన్ని డ్రోన్లు మరీ చిన్నవిగా వుండడంతో ఇవి రాడర్లకు చిక్కడం లేదు. దీనివల్ల సరిహద్దుల్లో భద్రతా బలగాలకు, మిలటరీ జవాన్లకు ఇబ్బందిగా మారింది. ఈ నేపథ్యంలో మీరట్ మిలటరీ కేంద్రంలో పదుల సంఖ్యలో డేగలకు ప్రత్యేకంగా తర్ఫీదునిచ్చి బుల్లి డ్రోన్లను కూల్చివేసే బాధ్యతను అప్పగించారు.

ఇటీవల జరిగిన గణతంత్ర దినోత్సవంలో మిలటరీ జవాన్ల పరేడ్‌లో ఈ డ్రోన్లు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. పాక్ నుంచి వచ్చే డ్రోన్లలో కొన్ని ఆయుధాలను జారవిడుస్తుండగా మరికొన్ని డ్రగ్స్ స్మగ్లింగ్ చేయసాగాయి. వీటిని భారత్‌లోని పాక్ ఏజెంట్లు తమకు అనుకూలంగా వాడుకుంటున్నారు. రెండేళ్ల క్రితం కాశ్మీర్‌లోని పాక్ సరిహద్దు పోస్టుపై డ్రోన్ల ద్వారా ఉగ్రవాదులు దాడిచేసి భారీగా నష్టం కలిగించడం తెలిసిందే. దీని తరువాతే డ్రోన్ల భరతం పట్టేందుకు రక్షణ శాఖ ప్రత్యేకంగా డ్రోన్ల తయారీ విభాగాన్ని ఏర్పాటు చేయడంతో పాటు శత్రు దేశం నుంచి వచ్చే బుల్లి డ్రోన్లను కూల్చి వేసేందుకు డేగలను రంగంలో దించింది. డ్రోన్ల త యారీలో ప్రస్తుతం తుర్కియే (పూర్వపు టర్కీ) ప్రపంచంలోనే అగ్రగామిగా వుంది. తుర్కియే పాక్‌కు మిత్ర దేశం కాగా భారత్‌ను శత్రు దేశంగా చూస్తుండడం విదితమే.

పహల్గాం దాడి తరువాత భారత్ చేబట్టిన ఆపరేషన్ సింధూర్‌లో తుర్కియే తాను తయారు చేసిన అధునాతన డ్రోన్లను వేల సంఖ్యలో పాక్‌కు ఇవ్వగా వాటి ద్వారా పాక్ భారత్ సరిహద్దులోని గ్రామాలపై దాడులకు దిగింది. దీని తరువాత డ్రోన్ల తయారీపై భారత్ దృష్టి సా రించి ఈ విషయంలో కొంతమేర ఫలితాలను అందుకుంది. డ్రోన్లతో పాటు డేగలకు శిక్షణను ఇచ్చే విషయంలో మిలటరీ విభాగం మరింత దూకు డుగా ముందుకు వెళుతుంది. కాశ్మీర్, పంజాబ్ సరిహద్దుల్లో ఏడాదిగా చిన్నపాటి డ్రోన్లను శిక్షణ పొందిన డేగలు సమర్థ వంతంగా కూల్చి వేయడం గమనార్హం. ఇందులో శారీరకంగా దృడంగా వుండే నల్ల డేగలు బుల్లి డ్రోన్లు కనిపిస్తే చాలు నిమిషాల లోనే గాల్లో ఎగిరి అమాంతం వాటిపై దాడిచేసి కూల్చి వే స్తున్నాయి. ఇందులో అర్జున్ అనే డేగ ఈ విషయంలో మరిన్ని విజయాలను అందుకోవడం విశేషం. డేగల తలలపై బుల్లి కెమెరాలు వు ండడం విశేషం. ఈ కెమెరాల వల్ల సరిహద్దుల్లో ఏం జరుగుతుందనే విషయాన్ని భద్రతా బలగాలు నిరంతరం గమనించేందుకు వీలు కలుగుతురది.



మీరట్ మిలటరీ శిక్షణ కేంద్రంలో తర్ఫీదు పొందుతున్న డేగలు. వాటి తలలపై బుల్లి కెమెరాలు.

కాగా డేగలకు బలమైన ఆహారంతో పాటు వాటి కాళ్లు మరింత బలంగా వుండేందుకు ప్రత్యే కంగా శిక్షణ ఇస్తున్నారు. రాబోయే రోజుల్లో సరిహద్దుల్లో ప్రత్యేక డేగల విభాగాలు ఏర్పాటు చేసేందుకు రక్షణ శాఖ రెడీ అవుతోంది. ఇప్పటికే తెలంగాణ సహా పలు రాష్ట్రాలు నక్సలైట్ల అణచివేతలో డేగలను వాడుతుండడం తెలిసిందే. వీటికి ప్రత్యేకంగా శిక్షణను కూడా ఇస్తున్నాయి.

# ఉత్కంఠ పోరులో ఇంగ్లండ్ హ్యాట్రిక్

## పసికూన నేపాల్ విశ్వరూపం

**న్యూఢిల్లీ:** టీ20 ప్రపంచకప్ 2026లో భాగంగా జరిగిన మ్యాచ్‌లో ఇంగ్లాండ్ జట్టుకు నేపాల్ చుక్కలు చూపించింది. పసికూన నేపాల్ అద్భుత పోరాట పటిమను కనబరిచినప్పటికీ, చివరి బంతి వరకు సాగిన ఈ ఉత్కంఠ పోరులో ఇంగ్లాండ్ కేవలం 4 పరుగుల తేడాతో గట్టెక్కింది. ఆదివారం జరిగిన ఈ మ్యాచ్ 185 పరుగుల లక్ష్యంతో బ్యాటింగ్‌కు దిగిన నేపాల్ 20 ఓవర్లలో 180/6 పరుగులు చేసింది. సామ్ కరన్ ఆఖరి ఓవర్‌లో అద్భుతంగా



బౌలింగ్ చేసి ఇంగ్లాండ్‌ను పరాభవం నుంచి కాపాడాడు. టాస్ గెలిచి మొదట బ్యాటింగ్ చేసిన ఇంగ్లాండ్‌కు ఆరంభంలోనే నేపాల్ బౌలర్లు షాకిచ్చారు. ఓపెనర్ ఫిల్ సాల్ట్ (1) త్వరగానే ఔట్ కాగా, కెప్టెన్ జోస్ బట్లర్ (26) కాసేపు మెరిసి వెనుదిరిగాడు. 57 పరుగులకే 3 వికెట్లు కోల్పోయి కష్టాల్లో ఉన్న ఇంగ్లాండ్‌ను జాకబ్ బెథెల్(55), హ్యారీ బ్రూక్(53) అర్థ సెంచరీలతో ఆదుకున్నారు. చివర్లో విల్ జాక్స్ 39 పరుగులు చేయడంతో ఇంగ్లాండ్ నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 184 పరుగులు చేసింది. అనంతరం 185 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన నేపాల్ ఏమాత్రం బెదరలేదు. ఓపెనర్ కుశాల్ భుర్తెల్ (29) జోఫ్రా ఆర్చర్ ఓవర్‌లో వరుసగా 3 ఫోర్లు బాది ఇంగ్లాండ్‌కు హెచ్చరికలు పంపాడు. ఆ తర్వాత కెప్టెన్ రోహిత్ పౌడెల్ (39), దిపేంద్ర సింగ్ ఐరీ (44) ఇంగ్లాండ్ స్పిన్నర్లను ఉతికి ఆరేశారు. అదిల్ రషీద్ వేసిన ఒకే ఓవర్‌లో 19 పరుగులతో అద్భుత ప్రదర్శన చేశాడు. చివరి 3 ఓవర్లలో




నేపాల్ విజయానికి 38 పరుగులు అవసరమైన దశలో లోకేష్ బామ్ సిక్స ర్లతో విరుచుకుపడ్డాడు. దీంతో సమీ కరణం చివరి ఓవర్‌లో 10 పరుగులకు చేరుకుంది. సామ్ కరన్ వేసిన ఆఖరి ఓవర్‌లో మొదటి 5 బంతులు కట్టుదిట్టంగా పడ్డాయి. చివరి బంతికి 6 పరు గులు అవసరం కాగా, లోకేష్ కేవలం ఒక్క పరుగు మాత్రమే తీయగలిగాడు. ఫలితంగా నేపాల్ 180 పరుగుల వద్ద నిలిచిపోవడంతో ఇంగ్లాండ్ అతికష్టం మీద విజయాన్ని అందుకుంది.




# డేవిస్ కప్‌లో దక్షిణేశ్వర్ విజయం

**న్యూఢిల్లీ:** డేవిస్ కప్ 2026లో భారత్‌కు చెందిన దక్షిణేశ్వర్ సురేష్ ప్రపంచ ర్యాంకర్‌ను ఓడించాడు. 2026 డేవిస్ కప్ క్వాలిఫైయర్స్ టైను భారత్ సమం చేయడంలో సహాయపడటానికి దక్షిణేశ్వర్ ప్రపంచ 88వ ర్యాంకర్ జెస్పర్ డి జోంగ్‌పై 6-4, 7-5 తేడాతో చిరస్మరణీయ విజయం సాధించాడు. ప్రపంచ ర్యాంక్‌లో 465వ స్థానంలో ఉన్న సురేష్‌కు ఉన్నత ర్యాంక్‌లో ఉన్న ప్రత్యర్థిని ఓడించడానికి కేవలం ఒక గంటా 28 నిమిషాలు మాత్రమే పట్టింది. అలాగే తొలి సింగిల్స్ మ్యాచ్‌లో ప్రపంచ 162వ ర్యాంకర్ గై డెన్ ఔడెన్ చేతిలో అనుభవజ్ఞుడైన సుమిత్ నాగల్ 0-6, 6-4, 3-6 తేడాతో ఓడిపోయిన తర్వాత, దక్షిణేశ్వర్ విజయాన్ని తన భుజంపై వేసుకున్నాడు. రెండవ సెట్ మరోసారి ఇద్దరు ఆటగాళ్ల మధ్య గట్టిపోటీ ఎదురైంది. తర్వాత దక్షిణ 12వ మరియు చివరి గేమ్‌లో విజయం సాధించి మ్యాచ్‌ను ముగించాడు. అతని విజయం భారతదేశం 11తో టైను సమం చేయడంలో సహాయపడింది.







# న్యూజిలాండ్ అద్భుత విజయం

## టి20 ప్రపంచ కప్‌లో 5 వికెట్లు తేడాతో అఫ్ఘానిస్థాన్ ఓటమి

**న్యూఢిల్లీ:** టీ20 ప్రపంచకప్ 2026లో భాగంగా ఆఫ్ఘనిస్తాన్‌తో జరిగిన మ్యాచ్‌లో న్యూజిలాండ్ 5 వికెట్లు తేడాతో అద్భుత విజయాన్ని సాధించింది. ఆఫ్ఘన్ నిర్దేశించిన భారీ లక్ష్యాన్ని కివీస్ వేటగాళ్లు రికార్డు స్థాయిలో ఛేదించారు. చెన్నైలోని చెపాక్ స్టేడియం వేదికగా జరిగిన ఉత్కంఠ భరిత పోరులో టాస్ గెలిచి మొదట బ్యాటింగ్‌కు దిగిన ఆఫ్ఘనిస్తాన్‌కు కివీస్ బౌలర్లు ఆరంభంలోనే షాకిచ్చారు. ఇన్నింగ్స్ నిలకడగా సాగుతున్న సమయంలో ఓపెనర్లు రహ్మానుల్లా గుర్బాజ్ (27), ఇబ్రహీం జద్రాన్ (10) స్వల్ప వ్యవధిలో పెవిలియన్ చేరారు. పవర్‌ప్లే ముగిసే సమయానికి ఆఫ్ఘన్ 44 పరుగులకే 2 వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడింది. అయితే మూడో స్థానంలో వచ్చిన గుల్బదిన్ నైబ్ కివీస్ బౌలర్లపై ఎదురుదాడికి దిగాడు. కేవలం 35 బంతుల్లో 3 ఫోర్లు, 4 భారీ సిక్సర్లతో 63 పరుగులు చేసి స్కోరు బోర్డును పరుగులు పెట్టించాడు. అతనికి తోడుగా సెదికుల్లా అటల్ (29) బాధ్యతాయుతంగా ఆడటంతో ఆఫ్ఘన్ నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 182 పరుగుల భారీ స్కోరు సాధించింది. ఇక 183 పరుగుల కఠినమైన లక్ష్యంతో బరిలోకి దిగిన న్యూజిలాండ్‌కు రెండో ఓవర్లోనే ఆఫ్ఘన్ స్పిన్నర్ ముజీబ్ ఉర్ రహ్మాన్ చుక్కలు చూపించాడు. వరుస బంతుల్లో ఫిన్ అలెన్ (1), రచిన్ రవీంద్ర (0)లను అవుట్ చేసి కివీస్‌ను 14 పరుగులకే 2 వికెట్ల నష్టంతో ఆత్మరక్షణలో నెట్టాడు. ఈ క్లిష్ట సమయంలో టిమ్ సిఫెర్ట్, గ్లెన్ ఫిలిప్స్ జోడి ఇన్నింగ్స్‌ను అద్భుతంగా నిర్మించింది. సీఫెర్ట్ 42 బంతుల్లో 65 పరుగులు చేసి జట్టును విజయం వైపు నడిపించాడు. ఫిలిప్స్ కూడా (42) మెరుపులు మెరిపించడంతో కివీస్ ఇన్నింగ్స్ ఊపందుకుంది. వీరిద్దరూ మూడో వికెట్‌కు 74 పరుగుల కీలక భాగస్వామ్యాన్ని నెలకొల్పారు. మిడిల్ ఓవర్లలో రషీద్ ఖాన్, ముజీబ్‌లు వికెట్లు తీస్తూ ఒత్తిడి పెంచినప్పటికీ, కివీస్ బ్యాటర్లు ఏమాత్రం తగ్గలేదు. మార్క్ చాప్‌మన్ (28) విలువైన పరుగులు జోడించగా, చివర్లో డారిల్ మిచెల్ (25 నాటౌట్), కెప్టెన్ మిచెల్ సాంట్నర్ (17 నాటౌట్) జట్టును ముందుకు నడిపించారు. కివీస్ మరో 13 బంతులు మిగిలి ఉండగానే 17.5 ఓవర్లలో లక్ష్యాన్ని చేరుకుంది.

# అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్స్‌లో పూజ జాతీయ రికార్డ్

**న్యూఢిల్లీ:** ఆసియా ఇండోర్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్స్-2026లో భారత్ అద్భుతమైన వరుస ప్రదర్శనలు ఇచ్చింది. రికార్డు స్థాయిలో జంప్ చేయడంతో పాటు, వివిధ విభాగాలలో బహుళ వ్యక్తి గత ఉత్తమ ప్రదర్శనల ద్వారా ఆదివారం భారత్ అథ్లెట్లు రాణించారు. ప్రధానంగా హైజంపర్ పూజా సింగ్ 1.87 మీటర్లు దూకి 22 ఏళ్ల ఇండోర్ జాతీయ రికార్డును బద్దలు కొట్టింది. దీంతో పూజ హైజంప్ ఈవెంట్‌లో రజత పతకాన్ని కైవసం చేసుకుంది. అంతకుముందు, మహిళల లాంగ్ జంప్ ఫైనల్‌లో ఆంసీ సోజన్ కూడా కాంస్యం గెలుచుకుంది. సోజన్ 6.21 మీటర్లు దూకి మూడవ స్థానంలో నిలిచి, ఈ ఛాంపియన్‌షిప్‌లో తన మొదటి పతకాన్ని సాధించింది. పోటీ సమయంలో కంబైన్డ్ ఈవెంట్స్ అథ్లెట్ తేజస్విన్ శంకర్ మరో వ్యక్తిగత మైలురాయిని సృష్టించాడు. పోల్ వాల్ట్‌లో జీవితకాలపు అత్యుత్తమ 4.20 మీటర్లను నమోదు చేశాడు. ఈ ఈవెంట్ అతని బలహీనమైన విభాగాలలో ఒకటి అయినప్పటికీ, శంకర్ 673 పాయింట్లు సాధించి సంయుక్తంగా నాల్గవ స్థానంలో నిలిచాడు. దీంతో అతని మొత్తం స్కోరు 5163 పాయింట్లకు పెరిగింది, ఫలితంగా ఒక ఈవెంట్ మిగిలి ఉండగానే అతన్ని మొత్తం స్టాండింగ్స్‌లో అగ్రస్థానంలో నిలిపింది. భారతదేశం తరపున కొత్త జాతీయ రికార్డును లక్ష్యంగా చేసుకుని, పురుషుల ఇండోర్ హెప్టాథ్లాన్ యొక్క చివరి ఈవెంట్‌గా అతను ఆ రోజు తర్వాత 1000 మీటర్లలో పోటీ పడనున్నాడు. ట్రాక్‌లో, మోమిత మోండల్ మహిళల 60 మీటర్ల హార్డిల్స్ ఫైనల్‌కు అర్హత సాధించింది, హీట్స్‌లో ఆమె వ్యక్తిగత ఉత్తమ సమయం 8.34 సెకన్లు. అలాగే ప్రజ్ఞాన్ సాహు తన హీట్స్‌లో 8.46 సెకన్ల సమయంతో ఐదవ స్థానంలో నిలిచి అర్హత సాధించలేకపోయింది.

## షూటింగ్ ఛాంపియన్‌షిప్..

# అర్జున్, ఎలావెనిల్ జోడీకి స్వర్ణం

**న్యూఢిల్లీ:** ఆసియా షూటింగ్ ఛాంపియన్‌షిప్-2026లో 10 మీటర్ల ఎయిర్ రైఫిల్ మిక్స్‌డ్ టీమ్ ఫైనల్‌లో స్వర్ణం గెలుచుకున్న భారత జోడీ అర్జున్ బాబుటా-ఎలావెనిల్ వలరివన్ ప్రపంచ రికార్డుతో పాటు, ఆసియా ఛాంపియన్‌షిప్ రికార్డును కూడా నెలకొల్పారు. న్యూఢిల్లీలో ఆదివారం జరిగిన ఈ టోర్నీలో అర్జున్-ఎలావెనిల్ కలిసి ఫైనల్‌లో 505 పాయింట్లు సాధించి ఆసియా టైటిల్‌ను విజయవంతంగా నిలబెట్టుకున్నారు. వారు కొరియా రిపబ్లిక్‌కు చెందిన కిమ్ వూరిమ్-క్వాన్ యుంజి (501 పాయింట్లు) మరియు జపాన్‌కు చెందిన నవోయా ఒకాడా-మిసాకి నోబాటా (437.9 పాయింట్లు) కంటే ముందున్నారు. ప్రారంభం నుంచే భారత జంట ఆధిక్యంలో కొనసాగుతూ, రెండో సిరీస్ ముగిసే సమయానికి 211 పాయింట్లతో జపాన్ జంట కంటే 2.4 పాయింట్ల ఆధిక్యంలో నిలిచింది. వరుసగా మూడో స్థానంలో నిలిచిన భారత జంట 315.8 పాయింట్లు (రౌండ్ 3 తర్వాత), 358.4 పాయింట్లు (రౌండ్ 4 తర్వాత) మరియు 400.2 పాయింట్లు (రౌండ్ 5 తర్వాత) సాధించి అగ్రస్థానంలో నిలిచింది. జూనియర్ ఈవెంట్‌లో, శాంభవి శ్రవణ్ క్షీర్‌సాగర్, హిమాన్షు 502.4 ఆసియా జూనియర్ రికార్డుతో బంగారు పతకాన్ని గెలుచుకున్నారు. ఇక కజకిస్తాన్, మాల్దీవులు వరుసగా రజత, కాంస్య పతకాలను గెలుచుకున్నాయి.

# ఛాంపియన్‌గా భారత్ మహిళలు

## 4-0తో బంగ్లాదేశ్ ఓటమి

**న్యూఢిల్లీ:** శాప్ మహిళల ఛాంపియన్-2026గా భారత్ నిలిచింది. నేపాల్‌లో జరిగిన శాప్ అండర్ 19 మహిళల టైటిల్‌ను 4-0 తేడాతో గెలుచుకున్న భారత్ బంగ్లాదేశ్‌పై ఆధిపత్య ప్రదర్శనను ప్రదర్శించింది. భారత్ జట్టులోని జులాన్ నోంగ్‌మైతెమ్ 42 వ నిముషం, ఎలిజబెత్ లక్రా (63), పెర్ల్ ఫెర్నాండెజ్ (68), అన్విత రఘురామన్ (83) గోల్ చేసి విజతీరాలను చేర్చారు. భారత కెప్టెన్ జులాన్ నోంగ్మైథెన్, ప్రీతికా బర్మాన్ నుండి పాస్ అందుకొని నెట్‌లోకి గోల్ చేయడం ద్వారా స్కోరింగ్‌ను ప్రారంభించింది. బిల్డ్‌అప్‌లో బార్మాన్ తరపున క్రాస్ అందించిన అల్వా దేవి సెంజామ్, చివరి మూడవ బంతిలో పెనాల్టీ లభించింది. ఎలిజబెద్ లక్రా 2-0తో ఆధిక్యాన్ని సాధించింది. దీంతో డిఫెండింగ్ ఛాంపియన్ బంగ్లాదేశ్ భారత్‌పై ఒత్తిడి తెచ్చినా దాన్ని అధిగమించి 3వ గోల్‌ను కనుగొంది. టోర్నమెంట్‌లో రెండవ అత్యధిక గోల్ స్కోరర్ అయిన పెర్ల్ ఫెర్నాండెజ్, నాలుగు స్ట్రైక్‌లతో, గోల్ కీపర్ ఎన్స్ట ఇయర్జాన్ బేగం నుండి బంతిని నెట్‌లోకి టక్ చేసింది. దీంతో బంగ్లాదేశ్ గోల్ కోసం ప్రయత్నించినా కానీ భారత్ దాన్ని నిలువరించి ఆలస్యంగా మరో గోల్ వైపు దృష్టిసారించింది. తద్వారా సమయం ముగిసే ఏడు నిమిషాలకు స్కోరు 4-0కి చేరుకుని విజయం సాధించింది.



# ఫండ్స్ ఇన్వెస్టర్ల కోసం ఈవారం ఎనిమిది కొత్త ఎంఎఫ్‌లు




**ముంబయి, ఫిబ్రవరి 8:** మ్యూచువల్‌ఫండ్స్ ఇన్వెస్టర్లకోసం ఈ వారం ఏకంగా 8 కొత్త ఈక్విటీ మ్యూచువల్ ఫండ్స్ ప్రారంభమతున్నాయి. నాలుగు ప్రముఖ అసెంట్ మేనేజ్మెంట్ కంపెనీలు ఈ 8 న్యూ ఫండ్ ఆఫర్స్‌తో వస్తున్నాయి. ఈ వారమే సబ్‌స్క్రిప్షన్ మొదలవుతోంది. కొత్తగా వస్తున్న 8 ఫండ్స్‌లో మూడు ఫండ్ ఆఫ్ ఫండ్స్ (డొమెస్టిక్), రెండు థిమాటిక్ ఫండ్స్, ఒక ఈటీఎఫ్, ఒక లో డురేషన్ ఫండ్ ఉన్నాయి. ఫండ్ ఆఫ్ ఫండ్ కేటగిరీలో మీరే అసెట్ నిఫ్టీ మెటల్ ఈటీఎఫ్ ఫండ్ ఆఫ్ ఫండ్ సబ్‌స్క్రిప్షన్ ఫిబ్రవరి 10వ తేదీన మొదలవుతోంది. ఈనెల 23వ తేదీ వరకు అందుబాటులో ఉంటుంది. గ్రో బీఎస్ఈ హాస్పిటల్ ఈటీఎఫ్ ఫండ్ ఆఫ్ ఫండ్ సబ్‌స్క్రిప్షన్ సైతం ఫిబ్రవరి 10న మొదలై ఫిబ్రవరి 25వ తేదీ వరకు కొనసాగుతుంది. ఇక ఏంజెల్ వన్ సిల్వర్ ఈటీఎఫ్ ఫండ్ ఆఫ్ ఫండ్ సబ్‌స్క్రిప్షన్ ఈనెల 9వ తేదీన మొదలై 23వ తేదీ వరకు కొనసాగుతుంది. థిమాటిక్ ఫండ్ కేటగిరీలో బరోడా బీఎన్‌పీ పరిబాస్ ఈఎస్‌జీ బెస్ట్ ఇన్ క్లాస్ స్ట్రాటజీ ఫండ్ సబ్‌స్క్రిప్షన్ ఈనెల 12వ తేదీనుంచి 26వ తేదీ వరకు కొనుగోలు చేసుకోవచ్చు. ఐటీఐ బిజినెస్ సైకిల్ ఫండ్ సబ్‌స్క్రిప్షన్ 13న ప్రారంభమై ఈనెల 27వ తేదీ వరకు కొనసాగుతుంది. ఇండెక్స్ ఫండ్ కేటగిరీలో గ్రో బీఎస్ఈ హాస్పిటలఖ ఈటీఎఫ్ ఫండ్ సబ్‌స్క్రిప్షన్ ఈనెల 11న మొదలై 25వ తేదీ వరకు కొనసాగనుంది. ఏంజెల్ వన్ సిల్వర్ ఈటీఎఫ్ సబ్‌స్క్రిప్షన్ 9వ తేదీన మొదలై 19వ తేదీ వరకు అందుబాటులో ఉంటుంది. ఇక బజాజ్ ఫిన్‌సర్వ్ లో డ్యూరేషన్ ఫండ్ కొనుగోళ్లు సైతం సోమవారమే మొదలయి 16వ తేదీ వరకు మాత్రమే అందుబాటులో ఉంటుంది.




# వారంలో విదేశీ పెట్టుబడులు రూ.8100 కోట్లు

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 8:** వరుసగా మూడునెలలపాటు విత్‌డ్రాలకే మొగ్గుచూపించిన ఎఫ్‌పిఐలు ఫిబ్రవరి మొదటి వారంలో రూ.8100 కోట్లు భారత్ ఈక్విటీ మార్కెట్లలో పెట్టుబడులుపెట్టారు. రిస్క్ సెంటిమెంట్ మెరుగుపడటం, ఇండో యుఎస్ ట్రేడ్‌డీల్ వంటివి కీలకంగా మారాయి. జనవరిలో కూడా విదేశీ పోర్టుఫోలియో ఇన్వెస్టర్లు రూ. 35,962కోట్లు విత్‌డ్రాచేసారు. డిసెంబరులో రూ.22,611 కోట్లు, నవంబరులో రూ.3765 కోట్లు విత్‌డ్రాచేసినట్లు నేషనల్ డిపాజిటరీస్ గణాంకాలు చెపుతున్నాయి.

2025లో ఎఫ్‌పిఐలు సుమారు రూ.1.66లక్షలకోట్లు విత్‌డ్రా చేసేసారు. విదేశీ పెట్టుబడుల విత్‌డ్రాలో అత్యం త అధ్వాన్న కాలంగా 2025 నమోదయింది. గ్లోబల్ ట్రేడ్ ఉద్రిక్తతలు, అమెరికా సుంకాలు వంటివి విత్‌డ్రాకు దోహదంచేసాయి. ఎఫ్‌పిఐలు ఈనెలలో ఇప్పటివరకూ రూ.8129 కోట్లు పెట్టుబడులు పెట్టినట్లు మార్నింగ్‌స్టార్ ఇన్వెస్ట్‌మెంట్ రీసెర్చి ఇండియా ప్రిన్సిపల్‌మేనేజర్ హిమాంశు శ్రీవాస్తవ చెప్పారు. భారత్ ఆర్థికవృద్ధి ముఖచిత్రం క్రమేపీ వృద్ధిబాటలోకి వెళుతుండటమే కీలకమని చెపుతున్నారు. భారత్ అమెరికా వాణిజ్యచర్చలు ఒప్పందం ఖరారు వంటివికూడా కొంత కీలకంగా మారాయి. బడ్జెట్‌లో ఆర్థికరంగ వృద్ధికి దోహదకారి అయిన అంశాలు కూడా చోటుచేసుకోవడం కీలకంగా మారుతోంది. డాలరుతో రూపాయి మారకం విలువలు రూ.90.30 రికార్డు కనిష్టానికి చేరాయి. క్రమేపీ రూపాయి బలపడి 90కి దిగువకు రావచ్చన్న అంచనాలున్నాయి. మొత్తంగాచూస్తే ఆర్థికవృద్ధి తీరు శరవేగంగా వృద్ధిబాటలోకి వెళుతున్నందున ఈయూట్రేడ్‌డీల్, ఇండోయుఎస్‌ట్రేడ్‌డీల్‌లు వంటివి ఎఫ్‌పిఐలు మరింత పెట్టుబడులు పెట్టేవిధంగా మొగ్గుచూపేందుకు దోహదం చేస్తాయని అంచనా.

# కొత్త ఆదాయపన్ను చట్టం ఫారాలు విడుదల

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 8:** కొత్త ఐటీ చట్టం కింద ముసాయిదా నిబంధనలు, ఫారాలను ఆదాయపు పన్ను విభాగం విడుదల చేసింది. ఆరు దశాబ్దాల కాలం నాటి పాత ఇన్‌కమ్ ట్యాక్స్ యాక్ట్ 1961 స్థానంలో ఏప్రిల్ 1వ తేదీ నుంచి కొత్త ఇన్‌కమ్ ట్యాక్స్ చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం అమలులోకి తీసుకొస్తున్నవిషయం తెలిసిందే. నిబంధనల భారాన్ని తగ్గించడం, ట్యాక్స్ పేయర్లకు సులవుగా అర్థం చేసుకునేలా నియమాలను సరళించడమే ఈ కొత్త చట్టం తీసుకురావడం వెనక ఉన్న ప్రభుత్వ ఉద్దేశం. కొత్త ఆదాయపు పన్ను చట్టం ముసాయిదా నిబంధనలు, ఫారాలపై ఫిబ్రవరి 22, 2026 వరకు సంబంధిత వాటాదారులు, ట్యాక్స్ పేయర్లు తమ అభిప్రాయాలను తెలియజేయవచ్చు. ఆ తర్వాత నిబంధనలను, ఫారాలను ప్రభుత్వం నోటిఫై చేయనుంది. పాత ఆదాయపు పన్ను చట్టం 1961లో 511 నిబంధనలు, 399 ఫారాలు ఉన్నాయి. వీటిని కొత్త పన్ను చట్టంలో భారీగా తగ్గించారు. కొత్త ఆదాయపు పన్ను చట్టం ముసాయిదా నిబంధనల్లో 333 రూల్స్, 190 ఫారాలు మాత్రమే ఉన్నాయి. ఆటోమేటెడ్ రీకాన్సిలేషన్, ప్రీఫిల్ వెసులుబాటుతో కొత్త ఫారాలను మరింత సులభతరం చేసినట్లు ఐటీ విభాగం తెలిపింది. ట్యాక్స్ పేయర్లు సులభంగా అర్థమయ్యే భాషనే ఈ ఫారాలలో వాడినట్లు




తెలిపింది. ఏప్రిల్ 1, నుంచి అమలులోకి వచ్చే కొత్త ఆదాయపు పన్ను చట్టం 2025కి సంబంధించి ఫిబ్రవరి నెలాఖరులోగా తరచుగా అడిగే ప్రశ్నలు, సమాధానాలతో పాటు ట్యాక్స్ ఫారాలు, నిబంధనలు వెల్లడిస్తామని ఇటీవలే కేంద్ర ప్రత్యక్ష పన్నుల బోర్డు ఛైర్మన్ రవి అగర్వాల్ పేర్కొన్నారు. కొన్ని రోజుల వ్యవధిలోనే ఐటీ శాఖ ముసాయిదా నిబంధనలు, ఫారాలను విడుదల చేయడం గమనార్హం. ఫిబ్రవరి 1వ తేదీన ప్రవేశపెట్టిన వార్షిక బడ్జెట్లో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ట్యాక్సులకు సంబంధించి చేసిన ప్రతిపాదనలు, ఐటీ చట్టాన్ని సరళీకరించడం, ట్యాక్స్ పేయర్లకు సులభమైన భాషను అందించడంలోని భాగమేనని రవి అగర్వాల్ తెలిపారు. ఎఫ్ఏక్యూలతో పాటు కొత్త చట్టంపై ఒక ప్రజెంటేషన్‌ను సిద్ధం చేస్తున్నట్లు ఆయన చెప్పారు. ఏప్రిల్ జూన్ 2026 మధ్య ఎదురయ్యే ప్రశ్నలు, సమస్యల భారీ రద్దీని అంచనా వేస్తున్నట్లు చెప్పారు. అందుకు తగినట్లుగా సిద్ధమవుతున్నామని పేర్కొన్నారు.

# ప్రభుత్వరంగ బ్యాంకుల నికరలాభాలు రూ.2లక్షల కోట్లు

## ఆర్థికసేవల కార్యదర్శి నాగరాజు


**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 8:** ప్రభుత్వరంగ బ్యాంకుల పనితీరు త్రైమాసికం వారీగా మెరుగుపడుతోందని, ఈ ఆర్థికసంవత్సరంలో ప్రభుత్వ రంగ బ్యాంకుల లాభాలు రూ.2 లక్షలకోట్లు దాటవచ్చని కేంద్ర ఆర్థికసేవల విభాగం కార్యదర్శి ఎం నాగరాజు పేర్కొన్నారు. బ్యాంకింగ్ రంగం మంచి రుణవృద్ధినమోదుచేస్తోందని, పిఎస్‌బీలు ఈ ఏడాది 12శాతం వృద్ధితో ఉన్నట్లు ఆయన వెల్లడించారు. ఆర్థికవ్యవస్థకు బలమైన మద్దతిచ్చే రంగం ప్రభుత్వరంగ బ్యాంకులని రిజర్వుబ్యాంకు పర్యవేక్షణలో కొనసాగుతున్న ప్రభుత్వరంగ బ్యాంకులు ఇప్పటికే లక్షకోట్ల మార్కు నికర లాభాల్లో నమోదు చేసాయని అన్నారు. ఏడాది చివరికి రెండులక్షలకోట్లు నికరలాభాలు ఖాయమని నాగరాజు వెల్లడించారు. 2023లో పిఎస్‌బీల నికరలాభం లక్షల కోట్ల నుంచి రూ.1.05 లక్షలకోట్లకు పెరిగింది. ఆ తర్వాత 2023-24లో రూ.1.41లక్షలకోట్లకు పెరిగిందని అన్నారు. ఆ తర్వాత 2025లో



1.78 లక్షల కోట్లమార్కును నమోదు చేసినట్లు ఆర్థికసేవల కార్యదర్శి తెలిపారు. స్థూల ఎన్పీయేలు కూడా 2.30శాతంగా ఉన్నాయి. నికర ఎన్పీయేల పరంగా మూడుశాతంగా ఉన్నాయి. కేటాయింపుల కవరేజి నిష్పతి అంటే పిసిఆర్‌కూడా 94.63శాతానికి మెరుగుపడిందని చెప్పారు. కేపిటల్ అడక్వసీ రేషియో కూడా పిఎస్బీల్లో 15.96శాతంగా ఉంది. అంతేకాకుండా ప్రభుత్వ రంగ బ్యాంకులు రూ.34,990 కోట్లు డివిడెండ్ కూడా ప్రకటించాయని గుర్తుచేసారు. అలాగే వాటాదారులకు రూ.27,830కోట్లు వరకూ పంపిణీ చేయగలిగినట్లు వెల్లడించారు. ప్రభుత్వరంగ బ్యాంకుల్లో ఎఫ్‌డిఐలు 20శాతం పరిమితికే ఉన్నాయని, ప్రైవేటు బ్యాంకుల్లో 74శాతంవరకూ ఉన్నట్లు తెలిపారు. 49శాతం వరకూ ఆటోమేటిక్‌రూటులోనే రావచ్చని నాగరాజు వెల్లడించారు. దాటితే 74శాంవరకూ ప్రభుత్వ అనుమతులు తప్పనిసరి అన్నారు.

# భారత్ బడ్జెట్‌కంటే ఎఐ పెట్టుబడులే ఎక్కువ

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 8:** ప్రపంచవ్యాప్తంగా దిగ్గజ టెక్ కంపెనీలు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ బాట పడుతున్నాయి. తమ ఉద్యోగుల్ని తీసేసి, ఏఐపై పెద్ద ఎత్తున పెట్టుబడులు పెడుతున్నాయి. ఏకంగా భారత బడ్జెట్‌కు దాదాపుగా సమానమైన పెట్టుబడుల్ని కేవలం నాలుగు కంపెనీలే పెడుతున్నాయి. అమెజాన్, గూగుల్, మెటా, మైక్రోసాఫ్ట్ ఏకంగా 650 బిలియన్ డాలర్ల పెట్టుబడుల్ని పెడుతున్నాయి. మన కేంద్ర బడ్జెట్ సుమారుగా 670 బిలియన్ డాలర్లు. టెక్ కంపెనీలు చెబుతున్న ఈ లెక్క కేవలం అంచనా మాత్రమే. దీని కన్నా ఎక్కువగా ఖర్చు చేసే అవకాశం కూడా ఉంది. భారత్ బడ్జెట్ కేటాయింపుల కన్నా ఏఐపై దిగ్గజ కంపెనీలు పెడుతున్న పెట్టుబడులు అధికం. అమెజాన్ 200 బిలియన్, గూగుల్ 175-185 బిలియన్లు, మెటా 115-135 బిలియన్లు, మైక్రోసాఫ్ట్ 115-135 బిలియన్ల డాలర్లు ఖర్చు చేస్తామని ప్రకటించాయి. ఈ మొత్తం ఖర్చు ప్రధానంగా డేటా సెంటర్లు, సూపర్‌కంప్యూటింగ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, ఎఐ చిప్‌లు, సర్వర్లు, క్లౌడ్ టెక్నాలజీల కోసం వినియోగించుతామని చెబుతున్నాయి. ఇదిలా ఉంటే, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ టెక్ ఉద్యోగాలను తినేస్తోంది. ఏఐ వల్ల చాలా ఉద్యోగాలు పోయే అవకాశం ఉంది. కొత్తగా వచ్చిన ఆంత్రోపిక్ సీఈఓ చేసిన వ్యాఖ్యలు సాఫ్ట్‌వేర్ ఇంజనీర్లలో గుబులు పెంచుతున్నాయి. వచ్చే కొన్ని రోజుల్లో టెక్కీలను రీప్లేస్ చేసే ఏఐ మోడల్స్ వస్తాయని చెప్పారు. అనేక కంపెనీలు తమ ఉద్యోగులకు లేఆఫ్స్



ప్రకటిస్తున్నాయి. ఇప్పటి వరకు అమెజాన్ 30వేల మంది ఉద్యోగుల్ని తొలగించింది. మైక్రోసాఫ్ట్ తొమ్మిది వేల మందిని, మెటా తన రియాలిటీ ల్యాబ్స్ విభాగంలో 10 శాతం సిబ్బందిని తగ్గించింది. ఏఐ వల్ల రాబోయే కాలంలో చాలా కంపెనీలు తమ ఉద్యోగుల్ని తీసేసే అవకాశం ఉంది.

# సిపిఐ కొత్తసిరీస్, క్యూ3,ఐపిఒల సీజన్

## ఈ వారంలో కొత్త మార్పులివే

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 8:** ఆర్థికవ్యవస్థకు, ఆర్థిక మార్కెట్లకు కూడా వచ్చేవారం కీలకంగా మారుతోంది. కీలకమైన డేటా విడుదల కావడంతోపాటు కార్పొరేట్‌త్రైమాసిక ఫలితాలు, ఐపిఒలు, పార్లమెంట్ సమావేశాల తీరుతెన్నులు కూడా కీలకం అవుతున్నాయి. కొత్త వినియోగ రంగధరలసూచీని 2024 బేస్ ఇయర్‌గా తీసుకుని కేంద్రం గురువారం విడుదల చేయనున్నది. ప్రస్తుతం 2012 బేస్ ఇయర్‌గా చూస్తున్న సిపిఐ సిరీస్‌స్థానంలో కొత్తసిరీస్ వస్తుంది. అలాగే మూడోత్రైమాసిక ఫలితాల సీజన్ ముగుస్తోంది. కీలకమైన కంపెనీలు బిఎస్ఇ, టైటాన్, ఎంఅండ్ఎం, హుయుఎల్, ఓఎన్‌జిసి,కోల్ ఇండియా, ఐఆర్‌సిటిసి, లూపిన్, ఫోర్టిస్ హెల్త్‌కేర్, హెచ్ఎఎల్, హిందాల్కో, కోల్ ఇండియా, లెన్స్‌కార్ట్, దివీలేబ్స్,ఎల్జీ ఎలక్ట్రానిక్స్ ఇండియా వంటికంపెనీలు డిసెంబరు త్రైమాసికాలు ప్రకటించనున్నాయి. ఐపిఒ కార్యకలాపాలు కూడా జోరందుకుంటున్నాయి. ఆయే ఫైనాన్స్ రూ.1010 కోట్లు ఐపిఒ నేడు ప్రారంభం అవుతుంటే ఫ్రాక్టాల్ ఎనలిటిక్స్ 2833.9 కోట్ల ఇష్యూకు ప్లాన్‌చేస్తోంది. ఇక సిపిఐ 2024 సిరీస్‌లో 299 ఉత్పత్తులను 358 అంశాలకు పెంచింది. మొత్తం 12 3న్‌లైన్ మార్కెట్లు ఈకామర్స్ ప్లాట్‌ఫారానుంచి ధరలను సాధిస్తాయి.



ఈకామర్స్, ఇతర డిజిటల్‌సేవలు, ఒటిటి చందాలు కూడా ఈ కొత్తసిరీస్‌లోకి వస్తాయి. ఆధునిక వినియోగదారుని దోరణులకు అనుగుణంగా ఈకొత్తసిరీస్ ఉంటుంది. ఇక మూడో త్రైమాసిక ఫలితాలసీజన్ ముగింపు దశకు వస్తోంది. కొన్ని కంపెనీలు తమతమ ఫలితాలను ప్రకటించనున్నాయి.

Print and Published by Gireesh Sangh, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd, at 11-37, Moramputi, Rajamahendravaram-533 103. Phone: 24 2460408. RNI No.64863/96, Editor: Damerla Sai Baba, Responsible for selection of News-under the PRB Act. Regd: No.H/SD/337/09-11 . Reproduction in whole or in part without written permission of the publisher is prohibited.

తూర్పుగోదావరి, కాకినాడ
డా.బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
రాజమహేంద్రవరం సోమవారం 09 ఫిబ్రవరి 2026 I






# లక్ష్యాన్ని సాధించాలంటే నిరంతరం కృషి పట్టుదల కావాలి

## తిరుమల విద్యాసంస్థల చైర్మన్ నున్న తిరుమలరావు

**ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా బ్యూరో ఫిబ్రవరి 8(ప్రభాతవార్త):** విద్యార్థులు తమ లక్ష్యాలను సాధించాలంటే నిరంతర కృషి పట్టుదల కావాలని తిరుమల విద్యాసంస్థల చైర్మన్ నున్న తిరుమలరావు అన్నారు. విద్యార్థులకు చిన్ననాటి నుండే పోటీ తత్వాన్ని అలవాటు చేయాలని తెలియజేశారు. ఆదివారం తణుకు తిరుమల విద్యాసంస్థల ప్రాంగణంలో ఐదు నుండి పదవ తరగతి వరకు పూర్తి చేస్తున్న విద్యార్థిని విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు జరిగిన అవగాహన సదస్సులో తిరుమలరావు మాట్లాడుతూ ఈ సదస్సుకు సుమారు 4000 మంది హాజరైనట్లు తెలిపారు. పిల్లలకు ప్రణాళిక బద్ధంగా చిన్ననాటి నుండి మంచి నడవడిక పెద్దలు యందు గౌరవం పోటీ తత్వాన్ని అలవాటు చేస్తే ఆ పిల్లలు భవిష్యత్తులో ఎంతో ఎత్తుకు ఎదుగుతారని ఆయన అన్నారు. మధ్యతరగతి దిగువ మధ్య తరగతి తల్లిదండ్రులందరూ తమ పిల్లలకు ఇచ్చే ఆస్తి కేవలం విద్య మాత్రమేనని దానిని సరైన విధానంలో తమ పిల్లలకు అందించాలని కోరారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో దేశవ్యాప్తంగా జరిగే ఇంజనీరింగ్ జేఈఈ మెయిన్స్, అడ్వాన్స్ పరీక్షలలో 28 మంది పరీక్ష రాస్తే కేవలం ఒక్కరికి మాత్రమే సీటు దొరుకుతుందని అదే తిరుమలలో ప్రతి ఐదుగురిలో ఒకరికి సీటు లభిస్తుందని మెడికల్ లో దేశవ్యాప్తంగా జరిగే నీట్ పరీక్షల ప్రకారం 20 మంది పరీక్ష రాస్తే కేవలం ఒక్కరికి సీటు లభిస్తుందని అదే తిరుమలలో ప్రతి ముగ్గురిలో ఒకరికి మెడికల్ సీటు లభిస్తుందని అన్నారు. జాతీయ స్థాయి పరీక్షలైన జేఈఈ మెయిన్ జేఈఈ అడ్వాన్స్ నీట్ లో తరచూ విద్యార్థులు ఎదుర్కొనే సమస్యలపై తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. ప్రస్తుతం పిల్లలందరూ ఎలక్ట్రానిక్ గాడ్జెట్స్ బాగా అలవాటు పడి చదువు మీద శ్రద్ధ తగ్గిపోతుందన్నారు. తల్లిదండ్రులు కూడా తమ పిల్లలను ఎలక్ట్రానిక్ గాడ్జెట్స్ కు దూరంగా ఉంచి వారి భవిష్యత్తు గురించి వారికి సవివరంగా తెలపాలని ప్రతి తల్లిదండ్రులు సంపాదన ధ్యేయంగా కాకుండా తన పిల్లల భవిష్యత్తును గురించి ఆలోచించి నిర్ణయాలు తీసుకోవాలన్నారు. తిరుమల విద్యాసంస్థల వైస్ చైర్పర్సన్ శ్రీ రష్మీ మాట్లాడుతూ ఒక కుటుంబంలో తల్లి తన పాత్రను సమర్థంగా నిర్వహిస్తే ఆ కుటుంబమంతా ఎంతో ఉన్నతంగా ఉంటుందని అన్నారు. పిల్లల ఎదుగుదలలో తల్లిదండ్రులు యొక్క పాత్ర కీలకమని పిల్లలు తమ తల్లిదండ్రులను అనుకరిస్తారని తల్లిదండ్రులే వారికి రోల్ మోడల్ గా ఉండాలని ప్రతి తల్లి తమ పిల్లలను సరైన మార్గంలో పెంచినట్లయితే సమాజమంతా ఒక కుటుంబంలా కలిసిమెలిసి ఉంటుందని అన్నారు. ప్రతి విద్యార్థి కష్టపడి కాకుండా ఇష్టపడే చదివితే ఎంతో ఉన్నతమైన శిఖరాలను అందుకుంటారని అన్నారు. ప్రస్తుత సమాజంలో తిరుమల పూర్వ విద్యార్థుల తల్లిదండ్రులు ఎస్ మురళి కృష్ణారెడ్డి సంతోషి పాల్గొని తిరుమల విద్యాసంస్థలు వారికున్న అనుభవాలను సదస్సుకు విచ్చేసిన తల్లిదండ్రులతో పంచుకున్నారు. ఈ సదస్సులో విద్యాసంస్థల అకాడమిక్ డైరెక్టర్ సతీష్ బాబు, తణుకు కాలేజీ ప్రిన్సిపాల్ కే దుర్గాప్రసాద్, తణుకు స్కూల్ ఇంచార్జ్ విజయలక్ష్మి విద్యార్థులు వారి తల్లిదండ్రులు తిరుమల అధ్యాపక అధ్యాపక ఇతర సిబ్బంది పాల్గొన్నారు.




# తునిలో ఎస్బిఐ ఏటిఎం చోరీకి విఫలయత్నం

## చోరీకి యత్నించిన వ్యక్తిని పట్టుకున్న పోలీసులు



**తుని, ఫిబ్రవరి 8,( ప్రభాతవార్త )** తుని పట్టణంలోని రామా థియేటర్ వద్ద గల స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఏటీఎం సెంటర్లో చోరీకి పాల్పడేందుకు ఒక దుండగుడు విఫలయత్నం చేశాడు. పోలీసులు, బ్యాంక్ అధికారులు తెలిపిన వివరాలు ప్రకారం శనివారం అర్ధరాత్రి 12 గంటలు దాటిన తర్వాత దుండగుడు ఏటీఎంలోకి ప్రవేశించాడు. ఏటీఎం మిషన్ ఓపెన్ చేసేందుకు సర్వ ప్రయత్నాలు చేశాడు. రాళ్లతో పగలగొట్టేందుకు యత్నించాడు. ఎలాగైనా ఏటీఎం మిషన్ లో డబ్బు కాజేసేందుకు దొంగ పలు విధాలుగా ప్రయత్నాలు చేశాడు. అయితే ఎస్ బీ ఐ టెక్నాలజీ సిస్టం ఇదంతా సీసీటీవీ ద్వారా తుని ఏటీఎంలో చోరీ జరుగుతుందనే విషయాన్ని అక్కడ ఉన్న సిబ్బంది గమనించి తక్షణమే తుని శాఖ చీఫ్ మేనేజర్ జి.సౌజన్య కుమారికి సమాచారం అందించారు. ఆమె వెంటనే క్యాష్ మేనేజర్ తమ్మారావుకి ఈ విషయాన్ని తెలియజేశారు.. అలాగే సౌజన్యకుమారి సిఐ గీతా రామకృష్ణకు ఫోన్ చేసి సమాచారం తెలియజేయడంతో ఆయన అప్రమత్తమై వెంటనే ఎస్సై పాపారావుతో సహా సిబ్బందిని సంఘటన స్థలానికి హుటాహుటిన పంపించారు. ఏటీఎం చోరీకి విఫలయత్నం చేసిన దొంగ అది ఓపెన్ కాకపోవడంతో అక్కడ నుంచి వెళ్లిపోయాడు . సీసీటీవీ ఫుటేజ్ కారణంగా పోలీస్ సిబ్బంది చుట్టుపక్కల పరిసరాల్లో వెతికి చాకచక్యంగా దొంగను పట్టుకున్నారు. ఇతను వేరే రాష్ట్రం నుంచి వచ్చి ఇక్కడ చిన్న చిన్న పనులు చేసుకుంటూ బతుకుతూ దొంగతనాలకు పాల్పడుతున్నట్లు పోలీసులు అనుమనిస్తున్నారు. అతనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# ఘనంగా కొండ రాజుల బాబు పండుగ



**గండేపల్లి ఫిబ్రవరి 8 (ప్రభాతవార్త):** గండేపల్లి మండలం కే గోపాలపురం గ్రామంలో కొండ దొరలు ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా కొండ రాజులబాబు పండుగ నిర్వహించారు. ఈ సందర్భంగా దొరల కమిటీ సభ్యులు అడ్డాల అప్పారావు, నాగులపల్లి లక్ష్మణరావు మాట్లాడుతూ తరతరాలుగా తమ వంశస్తులైన ఎస్టి కులస్తులు అందరూ కలిసి కే గోపాలపురం గ్రామంలోని తమ పొలాల్లో ఈ పండగను ఘనంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. మామిడి జీడి మామిడి పూత సమయం ప్రారంభం కాగానే ప్రతి ఏటా ఈ పండుగను నిర్వహిస్తామన్నారు. ఇటీవల కాలంలో తమ పంచాయతీ మల్లేపల్లి నుంచి ఎన్ టి రాజా పురం గ్రామానికి మార్చడం జరిగిందన్నారు. అప్పటినుంచి ఎస్టి కుల ధ్రువపత్రాలు ఇవ్వకుండా జాప్యం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై ఆర్డీవోకు వినతి పత్రం అందజేసినప్పటికీ నేటికి చర్యలు తీసుకోలేదని వాపోయారు.గతంలో తమ గ్రామాన్ని మల్లేపల్లి గ్రామ శివారు కే గోపాలపురం గ్రామంగా ఉండేదన్నారు. ప్రస్తుతం ఎన్టీ రాజాపురం పంచాయతీ అని రావడంతో తమ కుల ధ్రువీకరణ సర్టిఫికెట్లు కోసం గానీ, ఇతర విషయాల్లో గాని తాము నష్టపోతున్నామని ఇప్పటికైనా అధికారులు తమను గుర్తించి కుల ధ్రువీకరణ పత్రాలను అందించడంతోపాటు ఎన్ టి రాజపురం గ్రామ శివారు కే గోపాలపురం గా అయిన తమ పంచాయతీని గుర్తించాలన్నారు.ఈ కార్యక్రమంలో అడ్డాల గాంధీ, గుమ్మడి పొట్టియ దొర, గ్రామ పెద్దలు అరిగే వెంకటరమణ, అప్పారావు పాల్గొన్నారు.

# ఏలేశ్వరంలో ఘనంగా రజకుల బల్లల పండుగ



**ఏలేశ్వరం, ఫిబ్రవరి 8, (ప్రభాతవార్త)** ఏలేశ్వరం పట్టణం లో రజకులు నిర్వహించిన బల్లల పండుగలో ప్రత్తిపాడు నియోజవర్గం మాజీ శాసనసభ్యులు వరుపుల సుబ్బారావు, వైసిపి ఇన్చార్జి ముద్రగడ గిరిబాబు, పాల్గొన్నారు. ఈ సందర్భంగా రజక సంఘ పెద్దలు ఆయనకు ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ. రజకుల సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని, సమస్యలు అన్ని తమ దృష్టికి తీసుకొచ్చారని సూచించారు. అనంతరం నాయకులు ఎప్పుడూ రజక సంఘ పెద్దలకు అన్ని విధాలాగా మా మద్దతు ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏలేశ్వరం పట్టణ మున్సిపాలిటీ కౌన్సిలర్ అలమండ చలమయ్య, వైసిపి సీనియర్ నాయకులు శిడగం వెంకటేశ్వరరావు , కౌన్సిలర్లు బదిరెడ్డి గోవింద్, సుంకర రాంబాబు, సామంతుల సూర్య కుమార్ , అలమండ దుర్గ ప్రసాద్, వాగు బలరాం, అంజూరి రాజారావు, దాకుమూడి లోవరాజు, దొమ్మేటి సత్తిబాబు ,రజక సంఘ పెద్దలు, కుటుంబ సభ్యులు, నాయకులు, పాల్గొన్నారు.

# బాక్సింగ్ పోటీలలో ప్రతిభ చూపిన రౌతులపూడి విద్యార్థిని



**రౌతుల పూడి, ఫిబ్రవరి 9, (ప్రభాత వార్త)** రౌతు ల పూడి కి చెందిన విద్యార్థిని గొ ళ్ళు తిరుమల దుర్గాదేవి రాష్ట్ర స్థాయి బాక్సింగ్ పోటీలలో ప్రతిభ కనపరచి గోల్డ్ మెడల్ సాధించినట్లు ప్రిన్సిపల్ సుకుమార్ తెలిపారు. స్థానిక సెయింట్ థామస్ కాన్వెంట్ లో ఆమె తొమ్మిదవ తరగతి చదువు చున్నట్లు ఆయన చెప్పారు. తిరుమల దుర్గా దేవి తండ్రీ ఆటో డ్రైవర్ గా పనిచేస్తున్నారు. తను ఈ స్థాయికి వెళ్ళడానికి తన తండ్రి, గురువులు ప్రోత్సాహం ఎంతో ఉందని ఆమె కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమెను అనేక మంది అభినందించారు. ఇంకా అనేకమైన బహుమతులు తెచ్చి తమ గ్రామానికి మంచి పేరు తెచ్చుకోవాలని పలువురు ప్రశంసించారు.

# విద్యార్థుల పాలిట శాపంగా మారిన పల్లె వెలుగు బస్సు..

## మహిళలు ఫుల్... విద్యార్థులు ఇబ్బందులు.



**ఆత్రేయపురం, ఫిబ్రవరి, 08,(ప్రభాత వార్త)** రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ పథకం విద్యార్థుల పాలిట శాపంగా మారింది. వచ్చే నెలలో 1వ తేదీ ఇంటర్ ఎగ్జామ్స్ దగ్గరపడుతున్న తరుణంలో ఉదయం, సాయంత్రం సమయంలో పాఠశాలలకు వెళ్లే సమయాల్లో తిరిగి ఇంటికి వెళ్లే సమయంలో విద్యార్థులకు ఆర్టీసీ బస్సులతో నానా అవస్తులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వేరే గత్యంతరం లేక ఫుట్ పాత్ ల పైన నిలబడి, వేలాడుతూ ప్రయాణం సాగిస్తున్నారు.దీంతో ఏ క్షణానైనా ఏ ప్రమాదం సంభవిస్తుందో అని విద్యార్థుల తల్లి తండ్రులు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు శనివారం వచ్చిందంటే వాడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయానికి వచ్చే భక్తులతో రద్దీ ఏర్పడి, విద్యార్థులు ఎక్కడానికి కూడా చోటులేని పరిస్థితి, కాబట్టి ఆర్ టి సి అధికారులు విద్యార్థులకు వేరే బస్సులు వేసి విద్యార్థులకు సురక్షత ప్రయాణాన్ని అందించాలని పలువురు విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

# ఘనంగా బషీర్ బీబీ గంధోత్సవం



**యు.కొత్తపల్లి, ఫిబ్రవరి 8 (ప్రభాతవార్త) :** మండలంలోని పొన్నాడలో ఉన్న బషీర్ బీబీ ( బంగారు పాప) 71 ఉర్సు ఉత్సవాలలో భాగంగా 3వరోజైన ఆదివారం నిర్వహించిన గంధోత్సవం అత్యంత వైభవంగా జరిగింది. బషీర్ బీబీని దర్శించుకోవడానికి భక్తులు భారీ సంఖ్యలో హాజరవడంతో దర్గా ప్రాంగణం కిటకిటలాడింది. హిందూ, ముస్లిం భక్తులు అధిక సంఖ్యలో హాజరై బషీర్ బీబీని దర్శించుకున్నారు. . భక్తుల రద్దీకి తగ్గట్టుగా పిఠాపురం సీఐ శ్రీనివాస్ పర్యవేక్షణలో ఎస్సై వెంకటేష్ ఆధ్వర్యంలో పోలీసులు భారీ బందోబస్తు నిర్వహించారు. ఆదివారం నిర్వహించిన గందోత్సవం కన్నుల పండుగగా సాగింది. మూలపేటలోని షేక్ మౌలానా సాహెబ్ ఇంటి నుంచి పెద్ద బొడ్డేపల్లికి చెందిన ఎండి తాజుద్దీన్ బాబా సమర్పించిన గంధాన్ని (సంధల్) ప్రత్యేకంగా అలంకరించిన గుర్రంపై ఫకీర్ మేళతో పొన్నాడ బషీర్ బీబీ దర్గా వరకూ ఊరేగించారు. దర్గా వద్దకు చేరుకున్న గంధాన్ని ప్రత్యేక ప్రార్థన నిర్వహించి అమ్మవారికి పూశారు. అనంతరం గంధాన్ని భక్తులకు పంపిణీ చేశారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే యనమల దివ్య



**తుని,ఫిబ్రవరి 8,( ప్రభాతవార్త )** తుని నియోజకవర్గంలోని లబ్ధిదారులకు ఎమ్మెల్యే యనమల దివ్య ఆదివారం సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేశారు. తుని మండలం తేటగుంట ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద చెక్కుల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దివ్య మాట్లాడుతూ తుని నియోజకవర్గంలోని తుని రూరల్, తొండంగి, కోటనందూరు మండలాలకు చెందిన 8మంది బాధితులకు ఆరు లక్షల,10వేల రూపాయలు చెక్కులను అందించడం జరిగిందన్నారు. అభివృద్ధి,సంక్షేమ పథకాలను ఎటువంటి వివక్షతకు చోటు లేకుండా నియోజకవర్గంలోని అర్హులైన పేదలందరికీ అందించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో టిడిపి సీనియర్ నేతలు యనమల రాజేష్, చింతమనీడి అబ్బాయి, ఇనుగంటి సత్యనారాయణ, చిరంజీవి రాజు, వెలగా వెంకట కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు..

# సర్పపురివాసుని జన్మ నక్షత్ర పూజలు



**కాకినాడ రూరల్, ఫిబ్రవరి 8 (ప్రభాతవార్త):** కాకినాడ జిల్లాలో వేల సంవత్సరాల నాటి అతి ప్రాచీన పురాతన విశిష్టత కలిగిన శ్రీ సర్పపురి క్షేత్ర నివాసుడు శ్రీ భావనారాయణ స్వామి జన్మ నక్షత్రాన్ని పురస్కరించుకుని శ్రీ రాజ్యలక్ష్మి సమేత శ్రీ భావనారాయణ స్వామి ఆలయంలో స్వామివారి జన్మనక్షత్ర పూజలు ఘనంగా నిర్వహించారు. ఉదయం 5 గంటల నుండి అధిక సంఖ్యలో భక్తులు ఆలయానికి విచ్చేసి స్వామివారి కోనేరులో పవిత్ర స్థానమాచరించి ఆలయ ప్రాంగణంలో గోమయం తో చేసిన పిడకల పొయ్యి పైన ఆవు పాలు తో తయారుచేసిన పొంగలిని స్వామి వారికి నైవేద్యంగా సమర్పించారు. స్వామివారిని దర్శించుకుంటే 108 నారాయణ క్షేత్రాలను దర్శించుకున్నంత ఫలం దక్కుతుందని భక్తుల నమ్మకం. మాఘమాసం తిరునాళ్ళ లో మూడవ ఆదివారం ఆలయం ప్రాంగణమంతా సుగంధ పరిమళ పుష్పాలతో విశేషాలంకరణ చేశారు. మూడవ ఆదివారం 20 వేల మంది భక్తులు స్వామివారిని దర్శించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ముత్యాల సతీష్ దంపతులు ఆధ్వర్యంలో నిర్వహించిన అన్న సమారాధన లో వేలాదిగా పాల్గొని అన్న ప్రసాదాన్ని స్వీకరించారు. ఆలయ కార్య నిర్వహణ అధికారి రాపాక శ్రీనివాసరావు పర్యవేక్షణలో భక్తులకు క్యూలైన్లు, తాగునీరు ఉచిత ప్రసాదాలను అందజేశారు. దేశంలోనే ఎక్కడలేని విధంగా గరుడ వాహనంపై శ్రీ పాతాళ భావనారాయణ స్వామి ఆసీనులై ఉండి,ఆగ్నేయంలో మూల భావనారాయణ స్వామి, ఈశాన్యంలో గోదాదేవి ఉండడం ఈక్కడ క్షేత్ర యొక్క ప్రసిద్ధి. ఐదువేల సంవత్సరాల క్రితం చోళులు, చాణుక్యులు, రెడ్డి రాజులు పాలనలో ఆలయం నిర్మితమై ఆలయ అభివృద్ధి కోసం వందల ఎకరాలు దానం ఇచ్చినట్టు చరిత్ర చెబుతుంది. జై శ్రీ భావనారాయణ అంటూ ఆలయ ప్రాంగణమంతా గోవింద నామంతో మారుమ్రోగింది. కార్యక్రమంలో ఆలయ ఉత్సవ కమిటీ చైర్మన్ పుల్ల శ్రీరాములు, మామిడాల శ్రీనివాసరావు, రెడ్డి సత్యానందం, బస్స సూరిబాబు, పుల్ల రామకృష్ణ, సతీష్, మణికంఠ, పుల్ల వీరబాబు ఆలయ సిబ్బంది కుమార్, చందు, లక్ష్మణ్, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.
అధిష్టానం నిర్ణయాన్ని అందరూ గౌరవించాల్సిందే..

# దుర్గమ్మకు సారె,చీరలు సమర్పణ



**అమలాపురం,పిబ్రవరి8,ప్రభాతవార్త** గాంధీ నగర్ వేంచేసియున్న కనకదుర్గమ్మ అమ్మవారి 30 వ వార్షికోత్సవం సందర్భంగా మాఘమాసం ఆదివారం సందర్భంగా భక్తులు అమ్మవారికి సారే,చీరను సమర్పించారు. వేలాదిమంది మహిళలు అత్యంత భక్తి శ్రద్ధలతో అమ్మవారికి పలు రకాల స్వీట్లు, ప్రసాదాలు పిండి వంటలు, పువ్వులు, పసుపు, కుంకాలు, చీరలను పళ్లెల్లో నెత్తి పైన మోస్తూ ఊరేగింపుగా తరలి వెళ్లారు. ఈ ఉరేగింపు వెంకటేశ్వర స్వామి ఆలయ వద్ద ప్రారంభించారు.గారపాటివారి వీధి, మహిపాలవీధి, గాంధీనగర్ మీదుగా కనకదర్గ అమ్మవారి ఆలయానికి చేరుకున్నారు. మహిళాలు ఎంతో భక్తుతో అమ్మవారికి సారే సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ అర్చకులు రామేశ్వరవరపు రామప్రసాద్ అధ్వర్యంలో అమ్మవారికి పూజలు చేశారు. అనంతరం అమ్మవారికి సమర్పించిన సారేను ప్రసాదాలు భక్తులకు పంపిణి చేశారు.ఆలయకమిటీ చైర్మన్ తిక్కిరెడ్డి ఆదినారాయణ అధ్వర్యంలో ఆలయకమిటీ సభ్యులు భక్తులు ప్రసాదాలు, గాజులు పంపిణి చేశారు. అనంతరం జరిగిన అన్నసమాధారాధనలో వేలాది మంది భక్తులు పాల్గొన్నారు.

# 700 జంటలతో సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు



**జగ్గంపేట ఫిబ్రవరి 8 (ప్రభాత వార్త )** జగ్గంపేట మండలం ఇర్రిపాక ఏలేరు నది తీరాన వేంచేసి ఉన్న శివ కేశవుల క్షేత్రంలో ఫిబ్రవరి 7, 8, 9 తేదీలలో నిర్వహించే దైవ కార్యక్రమాల్లో భాగంగా రెండో రోజు అన్నవరం దేవస్థానం ఆధ్వర్యంలో ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ మణి దంపతుల పర్యవేక్షణలో శ్రీ రమా సత్యనారాయణ స్వామి వారి సామూహిక వ్రత మహోత్సవం నిర్వహించారు. కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతు నవీన్ లక్ష్మీదేవి దంపతులు, నెహ్రూ కుమార్తె తోట సునీత సర్వారాయుడు దంపతులు పిటలపై కూర్చుని వ్రత మహోత్సవాన్ని నిర్వహించారు. 700 మంది దంపతులు సామూహిక వ్రతాలు నిర్వహించారు. వచ్చిన భక్తులందరికీ అన్నవరం సత్యనారాయణ స్వామి వారి ప్రసాదం ప్యాకెట్స్ పంపిణీ చేశారు. సాయంత్రం రమ సత్యనారాయణ స్వామివారి దివ్య కళ్యాణం నిర్వహిస్తున్నామని ఈ ప్రాంతం అంతా సుభిక్షంగా ఉండేందుకు లోక కళ్యాణార్థం ఈ దైవ కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖులు, కూటమి నాయకులు, అన్నవరం దేవస్థానం వేద పండితులు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# సనాతన ధర్మ విలువల బోధన



**అమలాపురం,పిబ్రవరి8,ప్రభాతవార్త.** పిల్లలకు సనాతన ధర్మం యొక్క విశిష్టతను,ఆధ్యాత్మిక విలువల ను సరైనవిధంగా తెలియజేయా ల్సిన అవసరాన్ని వివరిస్తూ సనాతనం స్పిరిట్యువల్ స్కూల్.ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వక్తలు సనాతన ధర్మం భారతీయ సంస్కృతికి పునాది అని, చిన్న వయస్సు నుంచే ధార్మిక విలువలు అలవడితే ఉత్తమమైన సమాజ నిర్మాణం సాధ్యమవు తుందని వివిధ ఉదాహరణలు, కథనాల రూపంలో వివరించారు. ఈ కార్యక్రమంలో శ్రీ కామాక్షి దేవి చారిటబుల్ ట్రస్ట్ తరపున అమ్మ వక్కలంక వాణి,ట్రస్ట్ సభ్యులు వీర నాగేశ్వరరావు,ట్రస్ట్ సలహాదారులు మూర్తి,నూకల సత్యనారాయణ పాల్గొన్నారు. అలాగే సనాతనం స్పిరిట్యువల్ స్కూల్ జిల్లా కన్వీనర్ కంకటాల వెంకటేశ్వరరావు,సనాతన ఫెస్టివల్ స్కూల్ కామాక్షి పీఠం విభాగం అధ్యాపకురాలు దేవపూజ్యుల నాగమణి, ఆకొండి సింహాచలం సర్వీస్ ట్రస్ట్ చైర్మన్ పవన్ ఆకొండి ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రసంగించారు.ఈ సందర్భంగా సనాతనం స్పిరిట్యువల్ స్కూల్‌కు ప్రస్తుతం నాలుగు శాఖలు పనిచేస్తున్నాయని, అందులో భాగంగా కామాక్షి పీఠం శాఖ నాలుగో శాఖగా ప్రారంభించబడిందని నిర్వాహకులు తెలిపారు. నాలుగు శాఖలలో కలిపి ప్రస్తుతం 9 బ్యాచ్లు నిరంతరంగా కొనసాగుతున్నాయని వెల్లడించారు.కార్యక్రమం చివరలో పాల్గొన్న వక్తలు, నిర్వాహకులను నిర్వాహక కమిటీ ఘనంగా సత్కరించింది. ఈ కార్యక్రమం ద్వారా పిల్లల్లో ఆధ్యాత్మికత, నైతిక విలువలపై అవగాహన పెరిగుతుందని తల్లిదండ్రులు అభిప్రాయం వ్యక్తం చేశారు.

# డిప్యూటీ కమిషనర్ ప్రశంస




**రామచంద్రపురం,ఫిబ్రవరి 08,(ప్రభాతవార్త):** జిల్లా పంచాయతీరాజ్ సమీక్ష సమావేశం గురువారం అమలాపురంలో నిర్వహించారు.మండల ఏరుపల్లి గ్రామంలో పంచాయితీ ఇంటి పన్నులు నూటికి నూరు శాతం పూర్తిచేయడం పట్ల ప్రశంస అందుకున్నారు.ఈ సందర్భంగా డిప్యూటీ కమిషనర్ నాగార్జున సాగర్ చేతులమీదుగా,ఎంపీడీఓ ఎమ్.శివప్రసాద్ ఆధ్వర్యంలో గ్రామ కార్యదర్శి పి.శివశంకర్ కు ప్రశంస పత్రాన్ని అందజేశారు.గ్రామంలో ఇంటి పన్నులు పూర్తి చేయడానికి సహకరించిన బిల్ కలెక్టర్ తోట వెంకన్నబాబు,పంచాయితీ,సచివాలయ సిబ్బందికి కార్యదర్శి ధన్యవాదాలు తెలిపారు...

# పల్లెల అభివృద్ధే దేశాభివృద్ధి

- ఎమ్మెల్యే బండారు సత్యానందరావు
- రావులపాలెం మండలంలో రూ.3.60 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు



**రావులపాలెం, ఫిబ్రవరి 08 (ప్రభాతవార్త) :** పల్లెలే దేశానికి పట్టుకొమ్మలు, గ్రామాల అభివృద్ధే దేశాభివృద్ధికి పునాది అన్న మహాత్మా గాంధీజీ మాటలను నిజం చేస్తూ కూటమి ప్రభుత్వం పని చేస్తోందని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. రావులపాలెం మండలంలోని వివిధ గ్రామాల్లో ఆదివారం రూ.3.60 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపనలు, భూమిపూజలు నిర్వహించారు.ఎంజి ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో చేపట్టిన పలు రహదారి, డ్రెయిన్ల నిర్మాణ పనులను ప్రారంభించారు. దేవరపల్లిలో రూ.40 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణానికి, వెదిరేశ్వరంలో రూ.40 లక్షలతో సీసీ రోడ్లు, డ్రెయిన్ల నిర్మాణానికి భూమిపూజ చేశారు. అలాగే రావులపాడులో జాతీయ రహదారి నుంచి ఆర్ అండ్ బి రోడ్డు వరకు (అరటి మార్కెట్ రోడ్డు) రూ.50 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు.కొమరాజులంక బ్రిడ్జి నుంచి కొత్తపేట--మందపల్లి ఏటిగట్టు వరకు రూ.90 లక్షలతో మెటల్ రోడ్డు నిర్మాణానికి, రావులపాలెంలో రూ.40 లక్షలతో సీసీ రోడ్లు, డ్రెయిన్ల నిర్మాణానికి, ఈతకోటలో రూ.30 లక్షలతో కొత్తగా చేపట్టిన పనులకు శంకుస్థాపన చేసారు. అనంతరం రూ.90 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్లు, డ్రెయిన్లను ప్రారంభించారు. అలాగే పొడగట్లపల్లి, గోపాలపురం గ్రామాల్లో కూడా సీసీ రోడ్లు, డ్రెయిన్ల నిర్మాణ పనులకు భూమిపూజలు నిర్వహించారు. మండలంలోని ఈతకోట, గోపాలపురం (2), కొమరాజులంక, ముమ్మిడివరప్పాడు, రావులపాలెం గ్రామాల్లో ఒక్కోటి రూ.36 లక్షల చొప్పున మొత్తం రూ.2.16 కోట్లతో నిర్మించనున్న 6 వెల్నెస్ సెంటర్లకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పన, అభివృద్ధి కార్యక్రమాల విషయంలో కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నేతృత్వంలో వచ్చే మూడేళ్లలో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని తెలిపారు.

# బాధితునికి వైసిపి నేత కుంచే ఆర్థిక సాయం...

**అమలాపురం,ఫిబ్రవరి8, ప్రభాతవార్త.** గోపవరం తిరుమల చెరువుకు చెందిన కొంకి ప్రకాశరావు అనారోగ్యంతో బాధపడుతున్నాడు. విషయం తెలుసుకున్న అమలాపురం అసెంబ్లీ నియోజకవర్గ వైసిపి సీనియర్ నాయకుడు,గుడ్ సీడ్ ఫౌండేషన్ ఫౌండర్ కుంచే రమణారావు ఆదివారం ప్రకాశరావు ను పరామర్శించారు.వైద్యం నిమిత్తం ప్రకాశరావుకు రమణారావు ఆర్థిక సాయం అందజేసి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఎంపిటిసి సభ్యులు కొంకి ఏడుకొండలు,వైసిపి మండల ప్రధాన కార్యదర్శి పినిపే జయరాజ్, నాయకులు కుంచే బాబులు,మధుర వెంకటేష్,పందిరి సుబ్బరాజు,పరమట రాజశేఖర్,నేరేడుమిల్లి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదకర గుంత పూడ్చివేత



**రామచంద్రపురం,ఫిబ్రవరి 08,(ప్రభాతవార్త):** రామచంద్రపురం-ద్రాక్షారామం రోడ్డు జల్లివారి పేట వద్ద ఏర్పడిన ప్రమాదకరమైన గుంతను ఎంబీసీ సంఘం అధ్యక్షులు యాట్ల నాగేశ్వరరావు పూడ్చారు.సంవత్సర కాలం పాటు ఉన్న గుంతను ఎవరు పట్టించుకోకపోవడంతో సిమెంటు, కంకర వేసి పూడ్చారు.రాత్రుళ్ళు ఈ గుంత వలన దారి గుండా ప్రయాణించే వాహనదారులకు ప్రమాదకర పరిస్థితులు ఎదురవుతాయనే సదుద్దేశంతో చర్యలు తీసుకున్నట్లు నాగేశ్వరరావు స్పష్టం చేశారు...

# క్షత్రియ కళ్యాణ పరిచయ వేదిక ద్వారా పరిణయాలు..

## హాజరైన తెలుగు రాష్ట్రాల క్షత్రియ వధూవరులు..



**అమలాపురం,ఫిబ్రవరి8,ప్రభాతవార్త** తెలంగాణా ,ఆంధ్రప్రదేశ్ క్షత్రియ సేవాసమితి,అమలాపురం కోనసీమ క్షత్రియ సేవా సమితి సంయుక్త ఆధ్వర్యంలో ఉభయ తెలుగు రాష్ట్రాల్లో క్షత్రియ సామాజికవర్గంలో ఉన్న వధువు, వరుల వివాహ పరిచయ వేదికను క్షత్రియ కళ్యాణ మండపంలో ఆదివారం ఏర్పాటు చేశారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిధులుగా మాజీ ఉప శాసన సభాపతి ఏవీ సూర్య సూర్యనారాయణరాజు, క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ సయ్యపరాజు వెంకటసత్యనారాయణరాజు, రాష్ట్ర కార్పోరేషన్ డైరెక్టర్ దెందుకూరి సత్యనారాయణ రాజు(సత్తిబాబు రాజు) హాజరయ్యారు. ముఖ్యఅతిధులు సూర్యనారాయణరాజు మాట్లాడుతూ వివాహ బంధం శాస్వత మైనదని, జీవితాంతం కోనసాగాలని ఒకరిని ఒకరు అర్థం చేసుకుంటూ ముందుకు సాగాలని సూచించారు. పంతాలు పట్టింపులు లేకుండా కలిసుండి ఆదర్శవంతమైన దంపతులుగా వెలుగొందాలని వధూవరులను కోరారు. ఉభయ రాష్ట్రాల నుంచి క్షత్రియులు ఈ సమావేశంలో పాల్గొని ఈ సమావేశం వల్ల వేలాది మందికి వివాహాలు జరుగుతున్నాయని వధూవరుల పదో మహావేదిక మంచి ఫలితాల్ని ఇచ్చిందని నిర్వాహకులను అభినందించారు. అనంతరం ముఖ్యఅతిధులు దంపతులతోపాటు పీఎస్ఎన్ రాజును ఘనంగా సత్కరించారు. తెలుగు రాష్ట్రాల క్షత్రియ సేవా సమితి ఉపాధ్యక్షుడు నల్లపరాజు బంగార్రాజు, కార్యదర్శి డాక్టర్ కె.రఘురామ రాజు, కోనసీమ క్షత్రియ సేవా సమితి అధ్యక్షుడు డీఎస్ఎన్ రాజు, కార్యదర్శి పి.వెంకటపతిరాజు పాల్గొన్నారు.

## ప్రమాణ స్వీకారానికి ర్యాలీగా టీడీపీ శ్రేణులు



**మామిడికుదురు.ఫిబ్రవరి 08(ప్రభాతవార్త)** తెలుగుదేశం పార్టీ మామిడికుదురు మండలశాఖ అధ్యక్షునిగా బోనం బాబుతో పాటు కమిటీ సభ్యులు ఆదివారం నియోజకవర్గ కేంద్రమైన పి.గన్నవరంలో ప్రమాణ స్వీకారం చేశారు.ఈ కార్యక్రమానికి మండల పరిధిలోని టీడీపీ నాయకులు కార్యకర్తలు లూటుకుర్రు నుంచి భారీ ర్యాలీగా బయలుదేరారు.ఈసందర్భంగా మామిడికుదురు బస్ స్టాండ్ సెంటర్లో తెలుగుదేశం పార్టీ పతాకాన్ని మండలశాఖ అధ్యక్షులు బోనం బాబు ఆవిష్కరించారు.అనంతరం రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్, మాజీ ఉప ప్రధాని స్వర్గీయ బాబూ జగజ్జీవన్రామ్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించి పార్టీ శ్రేణులతో కలిసి ర్యాలీగా పి.గన్నవరం బయలుదేరారు.

## ఎమ్మెల్సీ త్రిమూర్తులకు సోదర వియోగం



రామచంద్రపురం,ఫిబ్రవరి 08,(ప్రభాతవార్త): వైయస్ఆర్సీపీ ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు ఇంట విషాదం నెలకొంది.ఆయన సోదరుడు తోట సత్యనారాయణ (సత్తికొండ)(79)శుక్రవారం తెల్లవారుజామున కన్నుమూశారు. వెంకటాయపాలెం గ్రామంలో అంత్యక్రియలు పూర్తి చేశారు.సోదర వినియోగంతో బాధపడుతున్న తోట త్రిమూర్తులను గడిచిన మూడు రోజుల నుంచి రాష్ట్రస్థాయి నాయకులు, ప్రజాప్రతినిధులు పరామర్శించారు. ప్రముఖ వ్యాపారవేత్తలు, అధికార ప్రతిపక్ష పార్టీల నాయకులు తోట త్రిమూర్తులు అభిమానులు సత్తికొండ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు...

## ఆదుర్రులో సత్తెమ్మ తల్లి సంబరం



**మామిడికుదురు.ఫిబ్రవరి 08(ప్రభాతవార్త)** మండల పరిధిలోని ఆదుర్రు గ్రామంలో ఆదివారం సత్తెమ్మ తల్లి సంబరం ఘనంగా జరిగింది.మేళతాళాలు,గరగ నృత్యాలు, బాణాసంచా కాల్పుల నడుమ సంబరాన్ని వైభవంగా జరిపించారు. రజకులు బల్ల పూజ చేసి అమ్మవారికి నైవేద్యాలు చెల్లించారు.సంక్రాతి పండుగ అనంతరం అమావాస్య నుంచి 20రోజులు కులవృత్తికి విరామం ఇస్తామని రజకులు తెలిపారు. సత్తెమ్మతల్లి సంబరం అనంతరం అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి తిరిగి పనులు ప్రారంభిస్తామన్నారు.పూర్వం నుంచి వస్తున్న ఆచారానికి అనుగుణంగా ఈ పూజలు చేశామన్నారు. ఈ సంబరంలో భారీ సంఖ్యలో భక్తులు పాల్గొని సత్తెమ్మతల్లి కి మొక్కుబడులు చెల్లించారు.

## రమణయ్య పేట నుండి జే అన్నవరం వరకు రహదారి పనులుకు మోక్షం



ఏలేశ్వరం, ఫిబ్రవరి 8,(ప్రభాతవార్త) ఏలేశ్వరం మండలం రమణయ్య పేట నుండి జే అన్నవరం వరకు రహదారి పనులుకు మోక్షం. ఏలేశ్వరం మండలం రమణయ్య పేట నుండి రోడ్ నిర్మాణ పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే వరుపుల సత్య ప్రభ రాజా. రమణయ్య పేట నుండి జే అన్నవరం వరకు 10 కిలోమీటర్ల,835 మీటర్ల రహదారి పనులు ప్రారంభ మయ్యింది. ఎన్ డి బి నిధులు సుమారు రూ 22 కోట్ల అంచనా విలువ. ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బి ఏఇ సాయి కిరణ్,సిబ్బంది హాజరయ్యారు. ఈ రహదారి పునః నిర్మాణ ప్రారంభ కార్యక్రమంలో ఎమ్మెల్యే సత్య ప్రభ తో పాటు ఎంపీపీ గొల్లపల్లి బుజ్జి, అలమండ చలమయ్య, బొదిరెడ్డి గోపి, మూది నారాయణ స్వామీ, సూతి బూరయ్య, పర్వత సురేష్, కూటమి శ్రేణులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా తనిఖీలు



**మామిడికుదురు.ఫిబ్రవరి 08(ప్రభాతవార్త)** రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా వాహనాల తనిఖీలు నిర్వహిస్తున్నామని నగరం ఎస్ఐ ఎ.చైతన్యకుమార్ పేర్కొన్నారు.మామిడికుదురు పోలీస్ స్టేషన్ ఎదురుగా ప్రధాన రహదారిపై ఆదివారం వాహనాలను తనిఖీ చేశారు.జిల్లా ఎస్.పి.రాహుల్ మీనా ఆదేశాల మేరకు ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తున్నామన్నారు.డ్రైవింగ్ లైసెన్స్ లు, ఇన్సూరెన్స్,వాహనాల ఫిట్నెస్ తోపాటు డ్రంక్ అండ్ డ్రైవ్,బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం వంటి విషయాలపై కూడా ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశామన్నారు.రికార్డు లేని వారిని, మద్యం సేవించి వాహనాలు నడిపే వారిని గుర్తించి వారికి జరిమానాలు విధించారు.

## ఘనంగా వీరభద్ర స్వామి 88వ ఉత్సవం



**అయినవిల్లి ఫిబ్రవరి 8 ప్రభాతవార్త** కే జగన్నాధపురం గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ వీరభద్ర స్వామి 88వ వార్షిక ఉత్సవం ఆదివారం ఘనంగా నిర్వహించారు పెద్ద సంఖ్యలో భక్తులు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం భారీ అన్న సమారాధన నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ జెడ్పిటిసి సభ్యురాలు గంగుమళ్ళ కాశి అన్నపూర్ణ శ్రీనివాస్ మరియు బొప్పే రామకృష్ణ వరద సత్యనారాయణ గ్రామస్తులు భక్తులకు ఏర్పాటు చేశారు

## మాజీ జెడ్పీటీసీని పరామర్శించిన మాజీ ఎంపీ గీత




**యు.కొత్తపల్లి, ఫిబ్రవరి 8 (ప్రభాతవార్త) :** మండలంలోని కొండెవరానికి చెందిన మాజీ జెడ్పీటీసీ, వైఎస్ఆర్ సీపీ మాజీ రాష్ట్ర బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి వెంగళి సుబ్బారావు ఇటీవల కంటికి శస్త్రచికిత్స చేయించు కున్నారు. వైఎస్సార్ సీపీ పిఠాపురం నియోజకవర్గం ఇన్చార్జి, మాజీ ఎంపీ వంగా గీత ఆదివారం కలిసి పరామర్శించారు. ఆరోగ్య వివరాలను అడిగి తెలుసుకున్నారు. పరామర్శించిన వారిలో మండల వైయస్సార్ సీపీ అధ్యక్షుడు ఆనాల సుదర్శన్, గాది గంగబాబు, ఇంటి బాబ్జి, బోడపాటి రాజేష్ వాసంశెట్టి సూర్య ప్రకాష్, కొప్పిశెట్టి శ్రీను, మేడిశెట్టి శ్రీరాములు, గాది బాబ్జి, రాయుడు రమణ తదితరులు ఉన్నారు.

## ఏకీకృత సర్వే త్వరితగతిన పూర్తి చేయాలి



**గండేపల్లి ఫిబ్రవరి 8(ప్రభాతవార్త):** ఏకీకృత కుటుంబ సర్వేను త్వరితగతిన పూర్తి చేయాలని ఎంపీడీవో కే హరికృష్ణ సత్య రెడ్డి సూచించారు.ఆదివారం గండేపల్లి మండలం నీలాద్రిరావు పేట,ఎర్రంపాలెం గ్రామాలలో నిర్వహిస్తున్న సర్వేను ఆయన ఆకస్మికతనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతీ గ్రామంలోనూ కుటుంబ సభ్యులు అందుబాటులో ఉండి సచివాలయ ఉద్యోగులు నిర్వహిస్తున్న సర్వేకు సహకరించాలని సూచించారు. ప్రతీ కుటుంబ సభ్యులు తప్పనిసరిగా ఈ సర్వేను పూర్తి చేయించుకోవాలని ఆయన కోరారు.

## విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వల్ల ఆస్తినష్టం



**కడియం ,ఫిబ్రవరి 8 (ప్రభాతవార్త)** కడియపులంకలో ఆదివారం సాయంత్రం విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వలన జరిగిన అగ్ని ప్రమాదంలో ఆస్తి నష్టం. కొబ్బరి తోట వీధికి చెందిన కొత్తపల్లి సత్తిరాజు గృహంలో ఏర్పడిన విద్యుత్ షార్ట్ సర్క్యూట్తో చెలరేగిన మంటలు. మంటలు ఒకేసారి చెలరేగడంతో ఇంట్లో ఉన్న గృహోపకరణాలు అన్ని దగ్ధమయ్యాయి. రాజమండ్రి అగ్నిమాపకదళ అధికారి ఉమామహేశ్వరరావు ఆధ్వర్యంలో మంటలను సమీప గృహాలకు చెలరేగ కుండా మంటలను అదుపు చేశారు. విషయం తెలుసుకున్న కడియం ఎస్సై దుర్గాప్రసాద్, గ్రామ ఉపసర్పంచ్ రాంజీ హుటాహుటిన ఘటన స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు.

## టిడిపికి కార్యకర్తలే వెన్నుముక..



**పి.గన్నవరం ఫిబ్రవరి 8 (ప్రభాతవార్త)** తెలుగుదేశం పార్టీకి క్రమశిక్షణ గల కార్యకర్తలు ఉన్నారని ఎన్ని ఒడిదుడుకులు ఎదురైనా పార్టీని విడిచి పెట్టకుండా పార్టీతోనే ప్రయాణం చేస్తున్నారని పొలిట్ బ్యూరో సభ్యులు రెడ్డి సుబ్రహ్మణ్యం పేర్కొన్నారు. పి.గన్నవరం నియోజకవర్గ పార్టీ కార్యాలయంలో కో కన్వీనర్ లు మోకా ఆనంద్ సాగర్, డి.వి.వి. సత్యనారాయణ ల ఆధ్వర్యంలోమామిడికుదురు, పి.గన్నవరం, అంబాజీపేట, అయినవిల్లి మండలాల మండల టిడిపి అధ్యక్ష కార్యదర్శులు మరియు కార్యవర్గ సభ్యులతో ప్రమాణ స్వీకార కార్యక్రమం జరిగింది. నూతనంగా నియమితులైన వారిచే రెడ్డి సుబ్రహ్మణ్యం వారిచే ప్రమాణ స్వీకారం చేయించారు. ఆయన మాట్లాడుతూ ప్రతి కార్యక్రమం ప్రజలకు చేరవేసి ప్రజలకు ఉన్న సమస్యలను టిడిపి యాప్ ల ద్వారా అప్లోడ్ చేయవలసిందిగా కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు.అదిష్టానం నిర్ణయమే శిరోధార్యమని పార్టీ నిర్ణయాన్ని ఎవరు అతిక్రమించిన పార్టీ తీసుకునే క్రమశిక్షణా చర్యలకు గురవుతారని సుబ్రమణ్యం గుర్తుచేశారు.జిల్లా టిడిపి అధ్యక్షులు గుత్తుల సాయి మాట్లాడుతూ రాష్ట్రంలో సుపరిపాలన మొదలై సంవత్సరకాలం పూర్తైయిందని రాక్షసపాలన ముగిసిన తర్వాత అభివృద్ధికి సంక్షేమానికి ఇది తొలి అడుగు అన్నారు.నియోజకవర్గ అబ్జర్వర్ షేక్ సుభాన్ మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజలు సుభిక్షంగా ఉన్నారని అందరికీ సంక్షేమ ఫలాలు అందుతున్నాయని రాష్ట్ర వ్యాప్తంగా రోడ్లు నిర్మాణం పూర్తి చేసుకున్నామన్నారు. ఈ సందర్భంగా నూతనంగా నియమితులైన నాలుగు మండలాల అధ్యక్ష కార్యవర్గ కమిటీలు ముందుగా అందరికీ కృతజ్ఞతలు తెలిపారు. పి.గన్నవరం మండల టిడిపి అధ్యక్షురాలు ప్రత్తిపాటి ఉమామహేశ్వరి మాట్లాడుతూ ప్రతినెలా గ్రామస్థాయి,మండల స్థాయి లో సమావేశాలు నిర్వహించి గ్రామాలలో సమస్యలపై తమ స్థాయిలో పరిష్కారం కాకపోతే ఎమ్మెల్యే,సీఎం ల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించే దిశగా కృషి చేస్తామని స్పష్టం చేశారు.అంబాజీపేట మండల పార్టీ అధ్యక్షులు గూడాల ఫణి మాట్లాడుతూ కూటమి నాయకులను సమన్వయంతో కలుపుకొని ముందుకు సాగుతామని క్షేత్రస్థాయి ప్రతి కార్యకర్తా కష్టపడి పనిచేసేలా కృషి చేస్తామన్నారు. మామిడికుదురు మండల అద్యక్షులు బోణం సత్య నాగేశ్వారరావు(బాబు) మాట్లాడుతూ మండల శాఖ అధ్యక్షులు ముందుగా ప్రజల దగ్గరకు వెళ్లి వారు ఎదుర్కొంటున్న సమస్యలు అడిగి తెలుసుకుని వారి అభిప్రాయాలు, అనుభవాలు తీసుకుని క్షేత్రస్థాయిలో పార్టీని మరింత ముందుకు తీసుకు వెళ్లేందుకు కృషి చేస్తామన్నారు.అయినవిల్లి మండల పార్టీ అధ్యక్షులు వస్కా శ్యామ్ సుందర్ మాట్లాడుతూ ప్రభుత్వం సంక్షేమ,అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలలోకి తీసుకువెళ్లాలని రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి అభ్యర్థులు నూరు శాతం విజయం సాధించేందుకు ప్రతి కార్యకర్త కృషి చేయాలన్నారు.ఈ సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి మద్దాల సుబ్బారావు,బోళ్ళ ప్రసాద్,ఎఎమ్ సి చైర్మన్ చిట్టూరి శ్రీనివాస్,రాష్ట్ర డైరెక్టర్ లు బొంతు పెదబాబు, మట్టపర్తి బాల భారతి,అంబటి బూలక్ష్మి,చెల్లుబోయిన చెల్లుబోయిన గంగాదేవి,మొల్లేటి శ్రీనివాస్,రాష్ట్ర, జిల్లా,నియోజకవర్గ నాయకులు,కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## నాణెములతో శివలింగం తయారు



**గోపాలపురం ,ఫిబ్రవరి 8 (ప్రభాతవార్త ):** భగవంతునిపై భక్తి విశ్వాసం ఉంచి కార్యదీక్షతో ఏదైనాసాధించ వచ్చని నిరూపించాడు ఓ భక్తుడు గోపాలపురం మండలంలోని కొవ్వూరు పాడు గ్రామానికి చెందిన చిలక సాయి తేజ అనే భక్తుడు శివునిపై తనకున్న భక్తి ప్రపత్తులతో రూపాయి రెండు ఐదు పది రూపాయల నాణెములతో శివలింగాన్ని తయారుచేసి తన భక్తిని చాటుకున్నారు. రూ 1.25లక్షల విలువైన నాణాలతో శివలింగాన్ని తయారు చేసినట్లు సాయి తేజ తెలిపారు . ఎంతో సహనంతో సాయి తేజ తయారు చేసిన ఈ శివలింగాన్ని గ్రామస్తులు వచ్చి భక్తిశ్రద్ధలతో వీక్షిస్తున్నారు .అయ్యప్ప దీక్షలో ఉన్నప్పుడు సాయి తేజ వేల కిలోమీటర్లు కాలినడకన వెళ్లి అయ్యప్పను దర్శించుకుని అయ్యప్పఆశీస్సులు పొందారు



## ఘనంగా భాను సప్తమి వేడుకలు

**సీతానగరం, ఫిబ్రవరి 08, (ప్రభాత వార్త) :** మండలంలోని ముగళ్ళ గ్రామంలో భాను సప్తమి వేడుకలను ఆదివారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. మాఘమాసం సూర్య భగవానుడికి ప్రీతికరమైనందున, అందులోనూ సప్తమి తిథి కలిసి రావడంతో గ్రామంలోని శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయంలో అర్చకులు ఆరాధ్యుల సాయికుమార్ ఆధ్వర్యంలో సూర్య ఆరాధన, సూర్య హోమం శాస్త్రోక్తంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## రేపు పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు,,

### సీనియర్ టిడిపి నాయకులు కంఠం శెట్టి



**కొత్తపేట, ఫిబ్రవరి8,(ప్రభాతవార్త)** ఈనెల 10వ తేదీ స్థానిక శాసనసభ్యులు బండారు సత్యానందరావు పలు అభివృద్ధి పనులకు కొత్తపేట మండలంలో శంకుస్థాపనలు చేయనున్నట్లు సీనియర్ టిడిపి నాయకులు కంఠం శెట్టి శ్రీనివాసరావు తెలిపారు మెరుగైన వైద్య సదుపాయాలు మౌలిక వసతులు కల్పించడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్నారు కార్యక్రమాల్లో భాగంగా ఎమ్మెల్యే బండారు మండలంలోని వివిధ గ్రామాలలో గ్రామ ఆరోగ్య క్లినిక్ల నిర్మాణ పనులకు శంకుస్థాపనలు చేస్తానన్నారు గంటి వానపల్లి 2 వానపల్లి 3 కొత్తపేట 2 మందపల్లి అదేవిధంగా ప్రజల రాకపోకలకు సౌకర్యవంతమైన రహదారుల కల్పన లక్ష్యంగా సీసీ రోడ్ల నిర్మాణ పనులకు కూడా శంకుస్థాపనలు చేయనున్నారన్నారు కొత్తపేట గ్రామంలో 3 రోడ్లు మందపల్లి గ్రామంలో 1 రోడ్డు బిల్లకుర్రు గ్రామంలో 2 రోడ్లు గంటి గ్రామంలో 1 రోడ్డు పలివెల గ్రామంలో 2 రోడ్లు అవిడి గ్రామంలో 2 రోడ్లు వాడపాలెం గ్రామంలో 1 రోడ్డు

ఈ విధంగా మొత్తం 12 సీసీ రోడ్ల నిర్మాణ పనులు ప్రారంభించబడనున్నాయన్నారు ఈ అభివృద్ధి కార్యక్రమాల శంకుస్థాపన కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించేందుకు సంబంధిత అధికారులు ప్రజాప్రతినిధులు సమన్వయంతో ఏర్పాట్లు చేయాలని కోరారు గౌరవ శాసనసభ్యుల పి ఎస్ ద్వారా ఇప్పటికే ఇచ్చిన సూచనల మేరకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేయనున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు అధికారులు గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు

## వాడపల్లి వెంకన్న ను దర్శించుకున్న నన్నపనేని సదాశివరావు కుటుంబ సభ్యులు.



**ఆత్రేయపురం, ఫిబ్రవరి, 08,(ప్రభాత వార్త)** ఏడువారాల వెంకన్నగా ప్రసిద్ధి చెందిన కోనసీమ తిరుమల వాడపల్లి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని తిరుమల తిరుపతి దేవస్థాన పాలకమండలి సభ్యులు నన్నపనేని సదాశివరావు సతీ సమేతంగా కుటుంబ సభ్యులతో కలిసి దర్శించుకున్నారు. వారికి ఆలయ అర్చకులు వేద పండితులు, ఆలయం మర్యాదలతో స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.స్వామివారి దర్శనం అనంతరం వేద పండితులు వేద ఆశీర్వచనం అందించారు. ఆలయ డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధరరావు శ్రీ స్వామివారి చిత్రపటం ప్రసాదాలను అందజేశారు.

## టిడిపి మండల కమిటీ ప్రమాణస్వీకారంలో పాల్గొన్న రెడ్డి సుబ్రమణ్యం..



**అంబాజీపేట, ఫిబ్రవరి 8, (ప్రభాతవార్త):** పార్టీ అధిష్టానం నిర్ణయాన్ని ప్రతి ఒక్కరూ గౌరవించాల్సిందేనని, పార్టీలో వ్యక్తిగత,సొంత నిర్ణయాలు తీసుకునే అధికారం ఎవరికి లేదని టిడిపి పాలిటి బ్యూరో సభ్యులు రెడ్డి సుబ్రహ్మణ్యం అన్నారు. పి గన్నవరం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆదివారం జరిగిన అంబాజీపేట మండల కమిటీ ప్రమాణ స్వీకారంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. నియోజవర్గ టిడిపి కో-కన్వీనర్ మోకా ఆనంద సాగర్ పర్యవేక్షణలో మరో కో-కన్వీనర్ దాసరి వీర వెంకట సత్యనారాయణ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ మండల కమిటీని ఎంతో పారదర్శకంగా ఎంపిక చేసామని, పార్టీ క్రియాశీలక సభ్యుల ఓటింగ్ ద్వారా మెజార్టీ సాధించిన అధ్యక్ష, కార్యదర్శులు పేర్లను పార్టీ అధిష్టానానికి పంపించామన్నారు. పార్టీ అధిష్టానం మరోసారి ఐవిఆర్ఎస్ ద్వారా పార్టీ శ్రేణుల నిర్ణయాన్ని తీసుకుని మండల కమిటీని జిల్లా కమిటీ ద్వారా అధికారికంగా ప్రకటించిందన్నారు.పార్టీ ఆదేశాలతో నూతనంగా నియమించిన మండల కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగిన రెండు రోజుల శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్నారన్నారు.ఆశించిన ప్రతి ఒక్కరికి పదవులు రావని, అధిష్టానం నిర్ణయాన్ని గౌరవించి పార్టీ అభివృద్ధికి కృషి చేసిన వారికి పదవులు వాటి అంతట అవే వరిస్తాయన్నారు.డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గుత్తుల సాయి మాట్లాడుతూ ఇటీవల నిర్మించిన జిల్లా కమిటీ ఇంకా బాధ్యతలు చేపట్టలేదని, త్వరలోనే 47 మందితో జిల్లా కమిటీ ప్రమాణ స్వీకారం చేస్తామన్నారు.పూర్తిస్థాయి బాధ్యతలు చేపట్టిన తర్వాత మండలాల వారీగా పర్యటించి,పార్టీ శ్రేణులను ఒక తాటి పైకి తీసుకువచ్చేలా కృషి చేస్తామన్నారు. అనంతరం మండల కమిటీ సభ్యులచే ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో రాజోలు నియోజకవర్గం టిడిపి ఇన్చార్జి గొల్లపల్లి అమూల్య,ఏఎంసి చైర్మన్ చిట్టూరి శ్రీనివాస్, కార్పొరేషన్ డైరెక్టర్లు మట్టపర్తి బాలభారతి,అంబటి భూలక్ష్మి, సయ్యపరాజు సత్తిబాబు రాజు, టిడిపి రాష్ట్ర కార్యదర్శి మద్దాల సుబ్బారావు, నియోజవర్గ పరిశీలకులు షేక్ సుబాన్, పబ్బినీడి రాంబాబు, పెదపూడి శ్రీనివాసరావు, దొమ్మేటి సురేష్, సుంకర గణపతిరావు, దంతులూరి శ్రీనురాజు, గుమ్మడి నాగమణి, పులపర్తి సుజాత, కొప్పినీడి ఈశ్వరరావు, పితాని కేశవ, పెచ్చెట్టి హరి తదితరులు పాల్గొన్నారు.

**మండల కమిటీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా ఫణి, రాము..**

తెలుగుదేశం పార్టీ తెలుగుదేశం పార్టీ మండల శాఖ అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులుగా గూడాల ఫణి వీర వెంకట బ్రమరేశ్వర్లు ( ఫణి),రవణం శ్రీరాములు (రాము),నియమితులయ్యారు. వీ ఉపాధ్యక్షులుగా కత్తుల బాబులు, కార్యనిర్వాహక కార్యదర్శులు-కాగితాపల్లి సాయిరామ్, వడ్లమాని పద్మావతి, దైవపు నందయ్య, కార్యదర్శులు-గుంటూరు వెంకట చంద్రమురళి కృష్ణంరాజు, రాయి వెంకటేశ్వరరావు,కొత్తపెల్లి సత్యనారాయణ, కోశాధికారి-అప్పన సుబ్రహ్మణ్యంలు నియమితులయ్యారు.

Print and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at 11-37, Morampudi, Rajamahendravaram-533 103. Phone : 2469407, 2469408. RNI No.64863/96, Editor : Damerla Sai Baba, Responsible for s election of News-under the PRB Act. Regd.: No.H/SD/337/09-11 Air Surcharge: Delhi : 40Ps